ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

**సోమవారము, మార్చి 4, 2002**

**11శా. స. VII స. వాల్యూం -- II నంబరు -- 4**

**శకసంవత్సరము - 1923, ఫాల్గుణం - 13**

*MONDAY, THE 4th MARCH, 2002*

11 L.A. VII S. VOL-- II No. - 4
13- PHALGUN , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**( ఏడవ సమావేశము : పదవరోజు )**

**సోమవారము, మార్చి 4, 2002**

**సభ ఉ. 8 .30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

విషయసూచిక


1. సంతాప ప్రతిపాదన
   గౌరవ లోక్‌సభ స్పీకర్ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గంటి మోహనచంద్ర బాలయోగిగారి మృతి పట్ల


-----

## సంతాప ప్రతిపాదన
## గౌరవ లోక్‌సభ స్పీకర్ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు
## శ్రీ గంటి మోహనచంద్ర బాలయోగిగారి మృతి పట్ల

SRI N.CHANDRABABU NAIDU: Madam Speaker, with your permission, I beg to move:

> "that this House places on record its deep sense of sorrow at the demise of Sri Ganti Mohana Chandra Balayogi, Hon'ble Speaker, Lok Sabha, and Former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

ఆధ్యక్షా, నిన్న చాలా దుర్దినం. విధి వక్రీకరించి ఎంతో ఆప్తుడుగా అందరితో సన్నిహితంగా , అజాత శత్రువుగా మెలిగే బాలయోగి ఈరోజు మన మధ్యన లేరు. ఆయన చివరి క్షణాల్లో కూడా పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు, ద్వారకా తిరుమల భీమవరం, తణుకు ప్రాంతాలలోని ప్రజల మధ్యన ఉండడం పబ్లిక్ కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజల కోరిక మేరకు అక్కడే నైట్ హాల్ట్ చేయడం జరిగింది. మామూలుగా నిర్ణయించిన కార్యక్రమం మేరకు ఆయన నిడదవోలు నుండి రాత్రి రైలులో

బయలుదేరి హైదరాబాదు రావలసివుంది. కాని అక్కడ ఉండే ఆర్గనైజర్స్ ఆ రాత్రికి అక్కడే వుండమని మరుసటి రోజు ఉదయం హెలికాప్టర్‌లో వెళ్లమని వేడుకుంటే ఎవ్వరినీ కాదనలేని ఆయన తన కార్యక్రమాన్ని వాయిదా వేసుకొని అక్కడే వుండిపోవడం జరిగింది. ఈసంఘటన జరిగిన సమయంలో నేను పార్టీ ఆఫీసులో ఉన్నాను. నాకు ఉదయం 8.45 తొమ్మిది గంటల మధ్య విద్యాధర రావు గారు ముందుగా సెక్యూరిటీ ఆఫీసుకు ఫోన్ చేసి మూడు హెలికాప్టర్లు అక్కడ నుండి బయలుదేరి వెళ్లాయని అందులో ఒకటి క్రాష్ అయ్యిందని అది బాలయోగి గారిది అవునో కాదో తెలియదని ఆ విషయం కన్ఫర్మ్ చేసుకోవడానికి డి.ఐ.జి. వెళ్లారని ఆయన నుండి సమాచారం అందిన వెంటనే మళ్లీ ఫోన్ చేస్తానని ఆయన తెల్పడం జరిగింది. నేను మీటింగ్‌లో ఉండగా ఈ సమాచారం తెలిసిన వెంటనే మీటింగ్‌ను అర్థాంతరంగా ముగించి ఇంటికి వెళ్లి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది. ఈ లోపున డి.ఐ.జి. అక్కడికి వెళ్లి పరిస్థితిని స్వయంగా గమనించి బాలయోగి గారు, వారి అడిషనల్ పి.ఎస్. మరియు పైలట్ చనిపోవడం జరిగిందని నిర్ధారించడం జరిగింది. ఉదయం ఏడు గంటల నలభై అయిదు నిముషాల ప్రాంతంలో ఆయన హెలికాప్టర్‌లో బయలుదేరడం జరిగింది. అక్కడున్న వారు చెప్పిన సమాచారం మేరకు పదిహేను నిమిషాల వ్యవధిలోనే ఆ హెలికాప్టర్ కొల్లేరు లేక్ ప్రాంతంలో ఉన్నప్పుడు ఇంజిన్ ట్రబుల్ ఇవ్వడం వల్ల హెలికాప్టర్ షేక్ కావడం దానిని కంట్రోల్ చేయలేని పరిస్థితుల్లో పైలట్ హెలికాప్టర్‌ను అక్కడ ల్యాండ్‌చేయాలని చూస్తే అక్కడ వాటర్ ఉండడం మూలంగా చేపల చెరువు గట్టు మీద ల్యాండ్ చేయడానికి ప్రయత్నించడం ఆ ప్రయత్నంలో అది అక్కడున్న ఒక చెట్టుకు గుద్దుకోవడం ఆవిధంగా యాక్సిడెంటుకు గురికావడం జరిగిందని అక్కడ ఆ సంఘటన చూసిన వారు చెప్పడం జరిగింది. ఇదంతా కేవలం పది పదిహేను నిమిషాల వ్యవధిలోనే జరిగిపోయాయి. ఈవిధంగా జరిగిన తరువాత ఆయన లోక్‌సభ స్పీకర్ కాబట్టి ప్రధాన మంత్రికి, వైస్–ప్రెసిడెంటుకు ఈ సమాచారాన్ని తెలుపడం జరిగింది. యాక్సిడెంటుకు గురైన తరువాత వారిని ఒకసారి చూసినట్లయితే మల్టిపుల్ ఫ్రాక్చర్స్ రావడం జరిగింది. ముఖం మీద స్క్రాచెస్ వచ్చాయి. ఇవన్నీ చూస్తుంటే విధి వశాత్తు ఎప్పుడు ఎవరికి ఏమవుతుందో తెలియని పరిస్థితి. ఆయన లోక్‌సభ స్పీకర్‌గా పార్లమెంటు సమావేశాలు పూర్తి కాగానే హైదరాబాదుకు వచ్చి ఎవరు ఏ కార్యక్రమాలకు ఆహ్వానించినా కాదనకుండా పాల్గొనడం మళ్లీ తన నియోజకవర్గంలో పర్యటించడం అక్కడ కార్యక్రమాల్లో పాల్గొనడం ...ఈవిధంగా ఎప్పుడూ విశ్రాంతి లేకుండా కార్యక్రమాల్లో పాల్గొనేవారు. ఎవరు, ఏ పార్టీకి చెందిన వారినైనా ఆయన ఆప్యాయంగా పలకరించేవారు. అటువంటి వ్యక్తి ఈనాడు మన మధ్య లేకపోవడం చాల బాధాకరమైన విషయం. ఆయన ఎదుర్లంకలో 1951వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన గంటి గన్నయ్య, సత్యమ్మ దంపతులకు జన్మించారు. 1982 ఏప్రిల్ 16న వారికి విజయకుమారితో వివాహమయ్యింది. వారికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలున్నారు. మొదటి కుమార్తె ఇంటర్మీడియట్ ఫైనలియర్ చదువుతున్నది. రెండవ కుమార్తె ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నది. ఇంకొక కుమార్తె తొమ్మిదవ తరగతి కొడుకు ఏడవ తరగతి చదువుతున్నారు. ఈ విషాద వార్తను వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడానికి ఎంతో బాధపడవలసివచ్చింది. వారి తండ్రి గారు ఈమధ్యనే చనిపోయారు. వారి మేనమామ మరియు భార్య యొక్క తండ్రి గారు కూడా చనిపోవడం జరిగింది. ఇంతలోనే వీరి మరణ వార్త తెలిసింది. ఇటువంటి పరిస్థితుల్లో వారి కుటుంబసభ్యులను ఏవిధంగా ఓదార్చాలో తెలియక అగమ్యగోచరంగా ఉంది. వారి కుటుంబసభ్యులను ఓదార్చడానికి గాను నేను ఒక గంటసేపు వారింట్లోఉన్నాను. వారి భార్య తన ఇల్లు,పిల్లలు తప్ప ఎక్కువగా బయటి ప్రపంచంలోకి రావడం చాల తక్కువ. ఇటువంటి పరిస్థితులో ఆ కుటుంబసబసభ్యుల పరిస్థితి చూస్తుంటే హృదయం ద్రవించుకుపోతుంది.

బాలయోగి గారు పేద దళిత కుటుంబంలో పుట్టి పట్టుదలతో చదువుకుని ఎమ్.ఎ., బి.యల్. వరకు చదువుకున్నారు. మేజిస్ట్రేట్‌గా కొద్దికాలం ఉద్యోగం చేసి దానిని వదలివేసి లాయర్‌గా ప్రాక్టీసు చేయడం జరిగింది. వారు మంచి క్రీడాకారులు కూడా. ఎంతో యాక్టివ్‌గా ఉండేవారు. 1987 వ సంవత్సరంలో ఆయన రాజకీయ జీవితం ప్రారంభమయ్యింది. 1987లో జరిగిన జిల్లాప్రజాపరిషత్ ఎన్నికల సమయంలో తూర్పు గోదావరి జిల్లాప్రజాపరిషత్ చైర్మన్ పదవిని రిజర్వ్‌డ్ సీటుగా ప్రకటించిన సమయంలో ఆ పదవికి పోటీ చేయించడానికి గాను వారిని రామకృష్ణుడు గారు పరిచయం చేయడం జరిగింది. ఆవిధంగా వారిని తూర్పు గోదావరి జిల్లాప్రజాపరిషత్ చైర్మన్ పదవికి సెలెక్ట్ చేయడం జరిగింది.

ఉ. 8.40

ఈయన మంచి వ్యక్తి అనే ఉద్దేశంతో జిల్లాపరిషత్‌కు సెలెక్ట్ చేసుకోవడం జరిగింది. 1987 నుంచి 1991 వరకూ జిల్లాపరిషత్ అధ్యక్షుడిగా పని చేశారు. జిల్లాలో చాలా మంచి కార్యక్రమాలు చేసి, మొదటిసారిగా వచ్చినా, ఒక మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ పదవికే హుందాతనం వచ్చింది. ఆ విధంగా జిల్లాలో కూడా చాలా ముందుకు పోవడం జరిగింది. రాజకీయంగా ఆయన భవిష్యత్తు అక్కడి నుంచే ప్రారంభం అయిందని తెలియచేస్తున్నాను. ఆ అనుభవంతో 1991లో మళ్లీ ఆయన 10వ లోక్‌సభకు సభ్యుడిగా ఎంపిక కావడం జరిగింది. మంచి మెజారిటీతో గెలిచారు. 10వ లోక్ సభ తరువాత మళ్లీ శాసన సభకు వస్తామంటే 1996-98లో రాష్ట్ర శాసన సభ్యుడిగా వచ్చి, ఒకసారి ఆయన విద్యాశాఖ మంత్రిగా ఉండడం జరిగింది. ఆయన ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా ఉండగా చాలా రిఫార్మ్స్ తెచ్చారు. జంబ్లింగ్ విధానం ఆయన టైంలోనే ప్రవేశపెట్టారు. ఒకసారి ఇంటర్ పరీక్షలలో పేపర్స్ లీక్ అయినట్లు తెలిస్తే ఆయన బాధ్యత తీసుకుని రాజీనామా చేస్తే, నేను అన్నాను, “ మీరు ఒక్కరే కాదు, చాలా మంది ఉన్నారు” అని నేను వారించాను. ఇమీడియెట్‌గా రాజీనామా చేసిన వ్యక్తిగా తెలియచేసుకుంటున్నాను. 1991లో మొదటిసారిగా లోక్‌సభకు ఎన్నిక అయినారు. 1998 నుంచీ రెండవ సారి ఉన్నారు. అప్పుడే మార్చి 24న లోక్‌సభకు స్పీకర్‌గా ఆయన ఆ స్థానాన్ని అధిష్టించారు. 1999లో మూడవ సారి ఆయన లోక్‌సభకు వచ్చారు. అక్టోబర్ 22న మళ్లీ లోకసభకు ఎంపిక అయి, స్పీకర్‌గా అయ్యారు.20 రోజులకు తక్కువగా 4 సంవత్సరాలు లోక్ సభ స్పీకర్‌గా ఉన్నారు. ఆయన లోక్‌సభ స్పీకర్‌గా ఎంపిక అయినప్పుడు చూస్తే చాలా మందికి చాలా అనుమానాలు వచ్చాయి. ఆ రోజున తెలుగుదేశం పార్టీ నుండి స్పీకర్‌ను పెట్టాలన్నప్పుడు, ఎవరయితే బాగుంటుంది అనుకుంటూ ఉంటే ఈయన పేరు వచ్చింది. అంతకు ముందు రోజు కలిశారు. ఢిల్లీకి వెళ్లిపోయారు. అప్పటికి కూడా నిర్ణయించలేదు. ఆయన ఫ్లైట్‌లో ఉండగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. మహాజన్‌గారు, రెసిడెంట్ కమీషనర్‌గారు చెబితే ఆయన పేరు నిర్ణయించాము. అంత చిన్న వయసులో స్పీకర్‌గా పెట్టారు, చాలా మంది హేమాహేమీలయిన వారున్నారు. 5 సార్లు, 10 సార్లు ఎం.పిలయిన వారున్నారు. చాలా అనుభవం, నాలెడ్జి ఉన్నవారున్నారు. అటువంటి సమయంలో ఈయన హౌస్‌ను ఎట్లా కండక్ట్ చెయ్యగలుగుతారు అనే అనుమానాలు వెల్లడి అయినాయి. హిందీ తెలియదని, ఎట్లా కంట్రోల్ చేస్తారనే అనుమానాలు వచ్చాయి. అయితే నాకు ప్రగాఢ విశ్వాసం ఉంది. ఈయనకు ఏ బాధ్యత ఇచ్చినా, రాత్రి పగలు కష్టపడి, ఆ పదవిలో రాణిస్తారు అనే నమ్మకంతో ఉన్నాను. మొదటిసారిగా చరిత్రలోనే స్పీకర్ అయిన దళిత వ్యక్తి. చక్కగా కార్యక్రమాలు చేస్తూ, అనుమానాలు పోగొట్టి, బ్రహ్మాండంగా పని చేశారు. పార్లమెంట్‌లో ఉండి అజాత శత్రువులాగా చాలా చక్కటి పేరు తెచ్చుకుని చక్కగా పని చేశారు. లోక్‌సభను చక్కగా రన్ చేశారు. ఆ విధంగా మంచి పెరు మన రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా తెచ్చారు అని తెలియచేసుకుంటున్నాను. స్పీకర్‌గా ఉంటూ చిబిజినెస్ అడ్వయిజరీ కమిటీకి ఛైర్మన్‌గా, రూల్స్ కమిటీకి ఛైర్మన్‌గా, జనరల్ పర్పస్ కమిటీకి ఛైర్మన్‌గా ఉన్నారు. వివిధ చట్టసభలలో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ స్థాయికి ఛైర్మన్‌గా ఉన్నారు. ఇండియన్ పార్లమెంటరీ గ్రూప్‌కు, నేషనల్ పార్లమెంటరీ గ్రూప్‌కు, నేషనల్ గ్రూప్ ఆఫ్ ఇండియన్ పార్లమెంట్ – ఈ అసోసియేషన్స్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నారు. కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్స్ ప్రెసిడెంట్‌గా, 1999 ఇంటర్ పార్లమెంటరీ అసోసియేషన్‌కు నాయకుడిగా ఉండి చాలా దేశాలు తిరిగారు. ఆ విధంగా చిన్న వయసులోనే చాలా పదవులు నిర్వహించారు. 1998 ఏప్రిల్‌లో నమీబియా మహాసభకు, 1995 సెప్టెంబరులో 100వ ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ మహాసభకు, అదే సంవత్సరంలో న్యూజిలాండ్‌లో కామన్‌వెల్త్ పార్లమెంటరీ పార్టీ మహాసభలలో, 1999 మార్చిలో బంగ్లాదేశ్‌లోని మూడవ స్పీకర్స్ అండ్ పార్లమెంటరీ మహాసభలో పాల్గొన్నారు. ఇటీవల 2001 సెప్టెంబరులో గుర్కెన్ ఆఫ్ ఒసాలోలో జరిగిన ఇంటర్ పార్లమెంటరీ మహా సభలో పాల్గొన్నారు. మన దేశ పార్లమెంటరీ వ్యవస్థను వివిధ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ మహాసభలలో ఆయన ప్రమోట్ చెయ్యగలిగారు. ఆయనకున్న అడ్వాంటేజ్, చిన్న వయసు. కనుక రెస్ట్ లేకుండా, ఉంటే పార్లమెంట్‌లో లేకపోతే నియోజక వర్గంలో తిరిగేవారు. రాష్ట్రంలో ఎవరయినా పిలిస్తే వెళ్లేవారు. మొదటిసారిగా దేశంలో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ పెడితే, చట్ట సభలు ఎట్లా నిర్వహించాలి అనే దానికి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. అదే విధంగా పార్లమెంటులో చూశాము. ఎథిక్స్ కమటీ పెట్టి ఏ విధంగా వ్యాల్యూస్ పెంచాలి, రాబోయే రోజులలో ఏ విధంగా పార్లమెంటులో క్రమశిక్షణతో నిర్వహించాలి అనే దానిపై అనేక సందర్భాలలో

చెప్పడమే కాకుండా కన్‌సెన్సెస్ తీసుకురావడానికి ప్రయత్నం చేశారు. ఇటీవల చాలా వరకూ లోక్‌సభలో క్రమశిక్షణను కాపాడిన వ్యక్తి ఆయన. ఆ విధంగా ఆయన కొన్ని విలువలతో ముందుకు పోయే వారు. అంబేద్కర్ అనుకున్న ఆశయాల సాధనకు, ఆ ఉన్నత విలువలను సాధించాలని అనునిత్యం కృషి చేసిన వ్యక్తి ఆయన. లోక్‌సభ సెక్రెటేరియెట్‌కు చెందిన సీనియర్ అధికారిని బాలయోగిగారు మొదటిసారిగా సెక్రెటరీ జనరల్‌గా నియమించి, ఒక చరిత్ర
సృష్టించారు. అదే విధంగా రాష్ట్రానికి వచ్చినప్పుడు కూడా పని చేసుకుని ముందుకు పోయే వారు. వారు స్పీకర్‌గా ఉండడం వల్ల అక్కడి మినిస్టర్స్‌ను పిలిచే అవకాశం వారికి ఉండేది. నేను రాష్ట్ర సమస్యలను గురించి చెప్పడం, వినగానే వారు రెసిడెంట్ కమీషనర్‌కు, పార్లమెంటరీ పార్టీ నాయకుడికి  చెబితే “ ఇది మా రాష్ట్రానికి సంబంధించిన అవసరం, దీనిని చెయ్యవలసిన అవసరం ఉంది, చెయ్యాలి” అనిఒప్పించి, ఆ సమస్యలను పరిష్కరించేవారు. ఒక విధంగా వారు ఈ రాష్ట్రానికి పెద్ద ఎసెట్. ఆ విధంగా వారు ఢిల్లీలో ఉండి ఆ పనులను చేయించేవారు. అక్కడ స్పీకర్‌గా ఉండి, అందరితో బాగా ఉండేవారు కనుక వారు ఏది అడిగినా ఎవరూ కాదనకుండా పనులు చేసే వారు. ఈ రోజున యానాం–కోటిపల్లి వద్ద బ్రిడ్జి వచ్చేందుకు వారే కారణం. రు. 137 కోట్లతో బ్రిడ్జి శాంక్షన్ అయింది. యానాం నుంచి ఎదుర్లంకకు కనెక్టివిటీ గురించి ఆలోచించి, అమలాపురం నుంచి బిజినెస్ బాగా జరుగుతుంది, మార్కెటింగ్ ప్లేస్ అని రు. 137 కోట్లతో ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వేశారు. అందరినీ సింక్రనైజ్ చేశారు. ఒ.ఎన్.జి.సి వారిని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను, యానాం గవర్నమెంట్‌ను సింక్రనైజ్ చేసి ఈ కార్యక్రమం తెచ్చారు. ఎప్పుడు వారు మాట్లాడినా వారి వ్యక్తిగత విషయాలు ఉండేవి కాదు. నియోజక వర్గం అభివృద్ధి పనులను గురించి, జిల్లా, రాష్ట్ర అభివృద్ధి గురించి, నైతిక విలువల గురించి మాట్లాడేవారు. ఆ నాడు వరదలు వస్తే, రాత్రి పగలు పని చేసి, ఏ విధంగా ప్రజలను ఆదుకోవాలో అ రకంగా ఆదుకున్నారు. కోటిపల్లి రైల్వేలైన్‌కు కేంద్రాన్ని ఒప్పించారు. అది ఒక మంచి రైల్వేలైన్. దానికి కృషి చేశారు. కత్తిపూడి, కాకినాడ, ఎదుర్లంక, అమలాపురం, రాజోలు, పాలకొల్లు, గుడివాడ, మచిలీపట్నం నేషనల్ హైవేస్‌కు సంబంధించి కొంత మార్పు తెచ్చి, అందరికీ ఉపయోగపడే విధంగా చెయ్యాలని ప్రయత్నం చేశారు. ఆ జిల్లాలో కాయర్ ఇండస్ట్రీ పెట్టడానికి డబ్బు తెచ్చారు. కోకోనట్ అక్కడ బాగా వస్తుందని, దానిని ఉపయోగించి, కాయర్ ఇండస్ట్రీ డెవలప్ చేయాలని, కాటేజ్ ఇండస్ట్రీగా డెవలప్ చెయ్యాలని చెప్పి, కేంద్రం నుండి రు. 40 కోట్లు తెచ్చారు.  ఫ్యాషన్ టెక్నాలజీ క్రింద ఆ జిల్లాలో గార్మెంట్స్ తయారుచెయ్యడానికి కార్యక్రమాలను, దళిత కుటుంబాలకు, బడుగు, బలహీన వర్గాల వారి అభివృద్ధికి కార్యక్రమాలను తీసుకువచ్చారు.  నేను కూడా వారికి చెప్పాను. “ మీరు స్పీకర్‌గా ఉన్నారు, ప్రపంచంలో చాలా మంది స్పీకర్స్ ఉంటారు, మీ కౌంటర్ పార్ట్స్ ఉంటారు కనుక స్మాల్ టెక్నాలజీ, కాటేజ్ ఇండస్ట్రీస్‌ను డెవలప్ చెయ్యాలంటే ఆ టెక్నాలజీని తెస్తే, మన రాష్ట్రం బాగు పడుతుంది, టి.టి.డి.ఎస్ పెట్టాము, జిల్లాలలో ఎంప్లాయిమెంట్‌ను జనరేట్ చెయ్యాలని అనుకుంటున్నాము, డబ్బులు సమస్య కాదు, టెక్నాలజీ తేవడానికి కోఆపరేట్ చెయ్యండి, మీరు టూర్స్‌కు వెళ్లినప్పుడు మంత్రులను, అధికారులను పంపుతాను, అక్కడి వారందరితో మాట్లాడి, కోఆర్డినేట్ చెయ్యండి” అని చెబితే వారు చాలా సంతోషంగా చెప్పారు “ తప్పకుండా చేస్తాను” అని ఆ కార్యక్రమాలు చేసే సందర్భంలోఈ దుర్ఘటన జరిగింది. రాజమండ్రి–సికింద్రాబాద్‌కు శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌ను, విజయవాడ–కాకినాడ–విశాఖపట్నంల మధ్యన మినీ సర్వీసెస్‌ను తెచ్చారు. అంతే కాక రాష్ట్రంలో జరిగే కార్యక్రమాలు, జిల్లాలలో జరిగే కార్యక్రమాలలో పాల్గొన్నారు. వ్యవసాయంలో అభివృద్ధి తెచ్చి, పేదరికాన్ని అరికట్టేందుకు అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టిన వ్యక్తి. ఒక్క మాటలో చెప్పాలంటే 1987 నుంచీ ఇంత వరకూ నిరంతరం, అనునిత్యం ప్రజల కోసం ఆలోచించి, ఏ విధంగా పనులు చెయ్యాలనేదే కాకుండా, విలువలను ఏ విధంగా రాజకీయాలలో కాపాడాలని ఆలోచించే వారు. అందరితో బాగా ఉంటూ, రాజకీయాలలో విలువలను ఏ విధంగా క్యారీ చెయ్యాలో చేసి చూపించిన వ్యక్తి ఆయన. చిన్న వయసులోనే ఉన్నత స్థానానికి చేరుకుని, ఎంతో భవిష్యత్తు ముందున్న వ్యక్తి. అటువంటి వ్యక్తిని మనం పోగొట్టుకున్నాము. ఒకసారి ఆలోచిస్తే, విధిని ఎవరం తప్పించుకోలేము. ఆ విధంగా కూడా బాధ పడుతున్నాము. బాధపడడం తప్ప మరొకటి చెయ్యలేమని తెలియచేస్తున్నాను. అటువంటి గొప్ప వ్యక్తి చనిపోవడం పట్ల నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు, వారి అనుయాయులకు మనస్థైర్యం కలిగించాలని ముఖ్యంగా వారి కుటుంబ సభ్యులకు మనస్థైర్యం కలిగించాలని మరొకసారి కోరుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ. 8.50

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, మరొక అత్యంత విషాద భరితమైన సంఘటన. బాలయోగిగారు అన్ని విధాలుగా, అందరిలో యోగ్యుడిగా బాగా పైకి వస్తున్న తరుణంలో విధి వక్రించింది. ఆయనను అకాల మరణం తీసుకుపోయింది. గడచిన రెండు సంవత్సరాలలో భారత రాజకీయ చిత్ర పటంలో నిన్నటి ఆదివారం మూడవ విషాదభరిత ఆదివారం, బ్లాక్ సండే అన్నారు. 13వ లోక్‌సభలో రాజేష్ పైలెట్ కానీ, మాధవరావు సింధియా కానీ బాలయోగిగారు కానీ ముగ్గురూ కూడా 13వ లోక్‌సభలో సభ్యులై ఉండి, ముగ్గురూ కూడా విషాదభరితమైన పరిస్థితులలో ప్రమాదాలలో ఆదివారమే చనిపోవడం యాధృచ్ఛికమో, లేక 13వ నెంబరుకు గల సంబంధమో నాకు తెలీదు కానీ మొత్తం మీద మనందరం కూడా చాలా బాధాతప్తహృదయంతో ఉన్నాము. చాలా మంది అవకాశాలు వస్తే ఎదుగుతారు. కానీ బాలయోగిగారు ఒక దళిత కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి. అతి సామాన్యమైన కుటుంబానికి చెందిన వ్యక్తి. అన్ని విధాలుగా అందరిలో మంచి పేరు తెచ్చుకుని బాగా పైకి వచ్చిన వ్యక్తి. కేవలం 51 సంవత్సరాలకే భగవంతుడు ఆయనకు నూరేళ్లు నిండాయి అన్నాడు. ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందు మాట్లాడుతూ 1985-87 నుంచీ ఆయన గురించి చెప్పారు. నేనయితే 1982వ సంవత్సరంలోనే ఆయనను చూశానట. నాకయితే గుర్తు లేదు కానీ 1991లో నేను పార్లమెంటులో ఉండగా ఆయన కూడా ఉన్నారు. అప్పుడు నాతో అన్నారు. 1982లో నేను విద్యాశాఖ మంత్రిగా ఉండగా విశాఖపట్నం వెడితే అక్కడ బాలయోగిగారు యూనివర్సిటీ స్కాలర్స్ తరఫున రిప్రజెంట్ చెయ్యడానికి నా వద్దకు వచ్చారట. 1991వ సంవత్సరంలో ఆయన మొదటి సారిగా పార్లమెంట్ సభ్యుడయినారు. నేను రెండవసారి అయ్యాను. అప్పుడు నాతో అన్నారు. ఆయన విద్యార్థి దశలో ఉన్నప్పుడు కూడా చురుకుగా రాజకీయాలలో పాలుపంచుకున్నారు. విద్యాధరరావుగారికి తెలుసు. మా అందరికీ కామన్ ఫ్రెండ్ వట్టి పార్థసారధిగారి కుమారుడు వసంతకుమార్, ఫార్మర్ ఎం.ఎల్.ఎ – విశాఖపట్నంలో ఆయన ప్యానల్‌లో విద్యార్థి యూనియన్‌కు పోటీ చేసిన వ్యక్తి. విద్యార్థి దశ నుంచి రాజకీయాలలో చాలా చురుకుగా ఉన్నారు. పది మందికీ సహాయం చెయ్యాలనే ఆలోచన విద్యార్థి దశ నుంచే కలిగిన వ్యక్తి. తనకంటే ఇబ్బందికరమైన పరిస్థితులలో ఉండే వారికి ఏ ఒక్కరికయినా ఏదో రకంగా మేలు చెయ్యాలనే యావ, తపన ఉన్న వ్యక్తి. ఆయనలోగల మరొక ప్రత్యేకత ఏమంటే knack of not making any enemies. అందరితో కూడా అన్ని సందర్భాలలో చక్కగా ఉంటూ, ఏ ఒక్కరినీ కూడా శత్రువు చేసుకోకుండా ఉండడం ఆయనకు గల ప్రత్యేకత. 1991 నుంచీ 96 వరకూ ఆయనతో కలసి నేను పార్లమెంటులో ఉండే అవకాశం నాకు వచ్చింది. 1996లో ఆయన పార్లమెంటుకు రాలేకపోయారు. అదే సమయంలో అసెంబ్లీ ఉప ఎన్నికలలో ముమ్మిడివరం నుండి గెలిచారు. విద్యాశాఖ మంత్రి అయ్యారు. 1998లో తిరిగి పార్లమెంటుకు వచ్చి, లోక్‌సభ స్పీకర్‌గా స్పాన్సర్ కాబడి ఎన్నికయినారు. ఎన్నికయిన తరువాత తనదైన శైలిలో వారు వ్యవహరించారు. కేవలం అప్పుడు 46,47 సంవత్సరాలు వారికి. మొదటిసారిగా వారు పార్లమెంటుకు వచ్చినప్పుడు ప్రతి విషయంలో వారు పాల్గొన్న అనుభవం లేదు. వారొక ఆర్డినరీ మెంబర్. కానీ రెండవ సారి పార్లమెంటుకు ఎన్నికయిన తరువాత స్పీకర్‌గా ఎన్నికయి, తనదైన శైలిలో చాలా రకాలుగా కష్టపడ్డారు. హిందీ ట్యూషన్స్ తీసుకుని, ప్రత్యేకంగా హిందీ నేర్చుకున్నారు. పార్లమెంట్‌లో ఆయనకు మంచి స్థానం వచ్చింది. తనకు వచ్చిన అవకాశాన్ని మనందరం గర్వించే విధంగా వారు వ్యవహరించారు. చాలా మందికి అప్పట్లో అనుమానంగా ఉండేది. ఈయన గారు పార్లమెంటులో స్పీకర్‌గా ఏ విధంగా వ్యవహరించగలరు అని అనుకున్నారు. కానీ అందరికీ గల అనుమానాలను పటాపంచలు చేశారు. గడచిన నాలుగు సంవత్సరాలలో పార్లమెంటులో ఒక ప్రత్యేకమైన పద్ధతిలో స్పీకర్‌కు ఉండే విశిష్ట స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ప్రతి విషయంలో అందరినీ కలుపుకునే వ్యక్తి బాలయోగి అని అనిపించుకున్నారు. ఆయనకు అంతకు ముందు గల జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా ఉన్న అనుభవం రాష్ట్ర మంత్రిగా, స్పీకర్‌గా రాణించడానికి ఉపయోగించే అవకాశం వచ్చింది. చాలా మందికి అవకాశం రావడానికి వారి కుటుంబానికి గల బ్యాక్‌గ్రౌండ్, వారి ఫైనాన్షియల్ పొజిషన్ సహాయపడుతుంది. కానీ బాలయోగిగారు దళిత కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగా స్వయం కృషితో, పది మందికీ దగ్గరయి, అందరితో సన్నిహితం పెంచుకుని, పైకి వచ్చారు. ఆయన వ్యక్తిగత కృషిని ప్రతి విషయంలోను మనందరం కూడా అభినందించాలి. అహంకారం అనేది ఆయనకు ఆమడ దూరంలో ఉంటుంది. ఏ పార్టీకి సంబంధించిన వారయినా సరే ఆప్యాయంగా పలకరించే గొప్ప సుగుణం

వారికుంది. ఏ ప్రాంతానికి సంబంధించిన వారయినా, వారికి మేలు చెయ్యాలని అనుకునే వారు. దళితుల సమస్యల విషయంలో పోరాడేందుకు ఏ మాత్రం వెనుకాడలేదు. ఆయన ఈ రోజు మనలో లేకపోయినా, ఆయనను శాశ్వతంగా గుర్తు పెట్టుకునేట్లు, మరచిపోకుండా ఉండేట్లుగా, ఆ ప్రాంతానికి సంబంధించిన వారు కానీ, ఈ రాష్ట్రానికి సంబంధించిన వారు కానీ తప్పకుండా ఒక దళిత నాయకుడిగా బాగా చిన్న వయసులో పైకి ఎదిగిన వ్యక్తిగా మనందరి హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయేలా, ఆయన పేరు చిరస్మరణీయంగా ఉండేట్లు చేసుకునే బాధ్యత మనందరి మీదా ఉంది.

ఉ.9.00

ఆయన ఆశయాల్ని ముందుకు తీసుకొని వెళ్లవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా యానాం-ఎదుర్లంక బ్రిడ్జి విషయంలో ఆయన చేసిన కృషి ప్రత్యేకంగా అభినందించతగినది. ఈవేళ యానాం-ఎదుర్లంక బ్రిడ్జి వస్తున్నదంటే, ఆయన కృషి, దాని వెనుక ఆయన కృషి ఉందనే విధంగా ఈ 135 కోట్ల రూపాయాల బ్రిడ్జికి ఆయన పేరు పెట్టడం సముచితంగా ఉంటుందని నేను అనుకొంటున్నాను. అట్లాగే, హైదరాబాదలో ఒక మంచి పార్క్‌ను ఆయన పేరుతో ఏర్పాటు చేసి, ఆ పార్క్ దగ్గరలో ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. తరువాత ముఖ్యమంత్రిగారు, ప్రధాన మంత్రితో మాట్లాడి లోక్‌సభలో ఆయన చిత్రపటాన్ని గాని ఏర్పాటు చేయించగలిగితే, ఆయన్ని మనమందరం శాశ్వతంగా గుర్తు పెట్టుకోవడానికి అవకాశం కల్గుతుంది.

అధ్యక్షా, ఆయన ఈ రోజున మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయాల్ని ముందుకు తీసుకొని వెళ్లడానికి మనమందరం కంకణం కట్టుకోవాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు మా కాంగ్రెస్ శాసనసభ పక్షం తరఫున ప్రగాఢమైన సంతాపం తెలియచేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలుగచేయాలని భగవంతున్ని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):- జి.ఎం.సి. బాలయోగిగారి యొక్క అకాల మరణం పట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బి.జె.పి. లెజిస్లేచర్ పార్టీ తరఫున బలపరుస్తున్నాం .

అధ్యక్షా, 1998 లో మొట్టమొదటిసారిగా లోక్‌సభ స్పీకర్‌గా వారు ఎన్నికయినపుడు ఢిల్లీలోని ఎ.పి. భవన్‌లో వారిని కలవడం జరిగింది. తరువాత రోజు వారు పార్లమెంట్‌కు వెళ్లాలి. పార్లమెంట్‌కు వెళ్లేటప్పుడు డ్రస్ కోడ్ అనేది ఉంటుంది. దాని ప్రకారం ఎ.పి. భవన్ అధికారులు డ్రస్ ఏర్పాటు చేస్తూ ఉండగా, నేను కూడ అప్పుడు అక్కడే ఉన్నాను. వారికి పార్లమెంట్ విషయంలో పెద్దగా అనుభవం లేదు, గతంలో ఉన్న స్పీకర్స్‌గా పనిచేసిన వాళ్లకు లోక్‌సభ సభ్యులుగా కొంత అనుభవం గడించిన వారే ఉన్నారు, అయితే బాలయోగిగారికి ఏ రకమైన అనుభవం లేదు, ఏ రకంగా వారు ముందుకు వెళ్లుతారు, స్పీకర్ స్థానానికి ఉన్న గౌరవాన్ని ఏ రకంగా నిలబెడతారు అని అక్కడి వారందరూ అనుమానం వ్యక్తం చేయడం జరిగింది. కాని తరువాత వారు పార్లమెంట్‌ను నడిపిన పద్ధతి, అందరితో చర్చించి లోక్‌సభ కార్యక్రమాలను నిర్వహించిన పద్ధతి చూసినపుడు మాత్రం ఆ అనుమానాలన్నీ దూరం చేసి, ఒక ప్రత్యేకమైన స్థానాన్ని నిలబెట్టారని నేను మనవి చేస్తున్నాను.

జిల్లా పరిషత్ ఛైర్మన్ స్థాయి నుండి లోక్‌సభ స్పీకర్ స్థాయి వరకు ఎదిగినటువంటి బాలయోగిగారి సీక్రెట్ ఒకటి ఉంది అధ్యక్షా . ఎవరినైనాసరే పేరుతో పిలవడం, వారిని పలకరించడం, ఇంటికి పిలవడం చేసేవారు. ఏ పని అయినా అడిగితే, కాదనకుండా, నేను ప్రయత్నం చేస్తాను, చేసి పెడతాను అని చెప్పే ధోరణి ఏదయితే ఉందో, అదే వారిని ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్లిందని నేను భావిస్తున్నాను. ఎవరయినా ఆయన జిల్లా నుండి కాని, నియోజకవర్గం నుండి కాని ఢిల్లీకి వెళ్లితే, మీరు ఢిల్లీ చూస్తారా, ఏమేమి చూస్తారు అని అడిగి అందుకు తగిన విధంగా వారికి ఏర్పాట్లు చేసి, వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసేవారు. ఆ విధంగా వారికి మంచి పబ్లిక్ రిలేషన్స్ ఉండేవి. అదే విధంగా ఎప్పుడైనా ఫ్లయిట్‌లో కలుసుకున్నా, ఏదైనా

ఫంక్షన్‌లో కలుసుకున్నా, ఢిల్లీకి రండి, మీ సమస్యలేమైనా ఉంటే చెప్పండి, పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాను అని చెప్పే ధోరణి ప్రజలతో వారికి ఉన్న పబ్లిక్ రిలేషన్స్ గురించి తెలుపుతుంది. మన రాష్ట్రానికి సంబంధించినటువంటి పనులన్నీ చేసి పెట్టడానికి వారు ఎంతో సహకరించేవారు.

అతి చిన్న వయస్సులోనే అత్యున్నత స్థానానికి ఎదిగి మంచి పేరు సంపాదించుకున్న బాలయోగిగారికి చాల మంచి ఫ్యూచర్ ఉంది, ఇంకా పెద్ద పెద్ద స్థానాలకు వెళ్లే అవకాశం ఉందని అందరూ భావిస్తున్న సమయంలో హెలికాప్టర్ ప్రమాదంలో అకాల మరణం పొందటం నన్ను చాల దిగ్భ్రాంతికి గురి చేసింది. వారు ఈ రోజున మన మధ్య లేకపోవడం మన రాష్ట్రానికి ఎంతో బాధాకరమైనటువంటి విషయం . వారి మరణం ఒక్క దళిత వర్గాలకే కాకుండా మన రాష్ట్రానికి, దేశానికి కూడ తీరని లోటు. మొన్నటి రిపబ్లిక్ డే పరేడ్ నాడు వారు తమ పిల్లవాడుతో వచ్చారు. అప్పుడు వారిని నేను కలవడం జరిగింది. తరువాత రోజు తన వద్దకు రమ్మనమని చెప్పారు. అయితే నేను వెళ్లలేకపోయాను. ఆనాడు కలిసి ఉంటే బాగుండేది కదా అని నిన్నటి నుండి నాలో బాధగా ఉంది.

అధ్యక్షా, ఎవరయినా సరే, పుట్టినవాళ్లు చావక తప్పదు. కాని ఇంత చిన్న వయస్సులోనే ఇంత మంచి పేరు సంపాదించుకొన్న బాలయోగిగారిని మనం పోగొట్టుకొంటామని చెప్పి ఎవరూ ఊహించలేదు. వారి ఆత్మకు శాంతి కలుగచేయాలని భగవంతుని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని కల్గించి, వారి కుటుంబ సభ్యులు ముందుకు వెళ్లడానికి భగవంతుడు అండగా నిలబడాలని భగవంతుని ప్రార్థిస్తూ, బి.జె.పి. లెజిస్లేటివ్ పార్టీ తరపున వారి ఆత్మకు శాంతి కలుగచేయాలని చెప్పి మరొక్కసారి కోరుకుంటూ, సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

ఉ 9.10

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speaker, we have had an aweful loss in the last six days. When the whole nation was grieving over the loss of innocent lives in Gujarat, the tragic news of Lok Sabha Speaker's death came as a shock to all of us. In fact, it is like a bolt from the blue. Madam Speaker, we have lost an Hon'ble man. First time, I have seen Mr.Balayogi when I was elected to this august House in the year 1994. An All Party Delegation was sent to ONGC Gas Fields when there was a fire accident over there. There, I could see how concerned he was. He personally came and sat in the bus which was taking all party leaders and explained to us about the problems which the local people were facing at that time.

I also had the opportunity of seeing him from very close when he was Minister for Higher Education. We have a degree college in my Constituency. I told him that the degree college requires repairs and new building. He immediately told me that why can't we go and see the degree college in the afternoon? Accordingly, we went to see the degree college. He personally called the District Collector, Hyderabad and asked him to see that the work is taken up immediately. Madam Speaker, right now, this degree college has a beautiful building. We also have a Junior College over there. Again, I met him at Delhi Air Port in the year 1998. He enquired me about the Degree college.

Madam Speaker, this nation has lost an Hon'ble man. His rise was very meteoric. In a span of two decades, from grassroots level as a worker of Telugu Desam Party he adorned the highest post in the Indian political system. This is a tribute to his character and to his political affiliations.

I, on behalf of MIM Party convey my deep sense of sympathy to the members of the bereaved family and also to the ruling party because they have lost their colleague.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్)ః అధ్యక్షా, దేశం అత్యంత కీలక పరిస్థితుల్లో వున్న సందర్భంలో ఒక మంచి ఆలోచనాపరుడు, దళిత వర్గాల నుంచి వచ్చి దళితుల బాధలు, పేదల బాధలు తెలిసిన, అత్యున్నత స్థానాన్ని అలంకరించిన బాలయోగి గారి దుర్మరణం ఆంధ్రప్రదేశ్‌తోబాటు యావత్ దేశ ప్రజలందరికీ కూడా జీర్ణించుకోలేని విధంగా వుంది. ఇంత పెద్ద

విషాదం జరుగుతుందని ఎప్పుడూ, ఎవ్వరూ కూడా వూహించింది కాదు. బాలయోగి గారు 1975-80 సంవత్సరంలో ఆంధ్రయూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ విద్యార్థిగా, ఆ తర్వాత న్యాయశాస్త్రాన్ని అభ్యసించిన సందర్భంలో అభ్యుదయ భావాలు గల వ్యక్తిగా ఆనాడు విశ్వవిద్యాలయానికి సంబంధించిన ఎన్నికలలో పార్టిసిపేట్ చేయడం జరిగిందనే విషయం మనకు తెలుస్తోంది. ఏదైనా సరే మానవత్వానికి, మంచితనానికి మారుపేరు బాలయోగి గారు. బాలయోగి గారితో నాకు ప్రత్యేకించి అంత దగ్గర సంబంధాలు లేకపోయినా ఈ మధ్య కాలంలోనే Decency and Decorum Maintenance కాన్ఫరెన్స్ సందర్భంగా ప్రత్యేకించి ఢిల్లీకి వెళ్లాను. తమరు కూడా వచ్చి ఆ కాన్ఫరెన్స్‌లో పార్టిసిపేట్ చేశారు. మన భారతదేశంలో వున్నటువంటి చట్టసభలలో decency and decorum maintain చేయడానికి కావలసిన సూచనలను అందులో చేయడం జరిగింది. చట్టసభలలో decency and decorum కు విఘాతం కలుగుతోందని చెప్పి అన్ని వైపుల నుంచి సూచనలను స్వీకరించి, నియమావళిని తయారుచేసిన సందర్భంలో వారిని నేను కలుసుకోవడం జరిగింది.

అధ్యక్షా, ఆరోజు డాక్టర్ అంబేద్కర్ లాంటి మహానుభావుడు దళితుల కోసం, దళితులు అనుభవించే బాధలను తాను కూడా స్వయంగా అనుభవించి అటువంటి బాధలుంటాయని, వాటి నివారణ కోసం భారత రాజ్యాంగంలో కొన్ని రిజర్వేషన్స్ వారికి పొందుపరచి, దళితుల బాధలను పరిష్కరించే ఆలోచన చేస్తే, ఆ ఆశయాలకు అనుగుణంగా బాలయోగి గారు నిత్యం దళితులకోసం, దళితుల బాధల గురించి ఆలోచించే వారు. బాలయోగి గారు చనిపోయారని ఫ్లాష్ న్యూస్‌లో ఉదయం చూడగానే నాకు భరించరాని బాధ కలిగింది.

మేము జనవరి 7, 8 తారీఖుల్లో మేము ఢిల్లీకి వెళ్లి, అక్కడి నుంచి పాట్నాకు వెళ్లిన సందర్భంలో బాలయోగి గారు కూడా పాట్నాకు వచ్చారు. అక్కడ స్పీకర్‌గారితో చట్టసభలకు సంబంధించి అనేక విషయాలను చర్చించిన తర్వాత మాతోబాటు లంచ్ పూర్తి చేసుకుని అందరమూ కలిసి ఒకే ఫ్లైట్‌లో ఢిల్లీకి వచ్చాము. అదే రాత్రి మమ్ములను వారి ఇంటికి ఆహ్వానించి సుమారు రెండు గంటలు మాతో గడిపి భోజనాలు చేసేంతవరకు వుండి, మాతో బాటు వారు కూడా భోజనం చేసి అనేక విషయాలు మాట్లాడారు. ప్రత్యేకించి మాతో బాలయోగి గారు మాట్లాడినపుడు, వారు మాట్లాడింది ఎంత ఇదిగా వుందంటే, మీరంతా శాసనసభ్యులు, మీలో చాలామంది విరివిగా నియోజకవర్గాలలో బాగా తిరిగే వారున్నారన్నారు. ఏ రకమైన దాపరికం లేకుండా నాతో మాట్లాడుతూ, నరసింహయ్యగారూ హౌస్‌లో మీ ప్రజెంటేషన్ బాగా వుంటోందని అన్నారు. నేను ఈ సందర్భంగా గుర్తు చేసేదేమంటే వారు ఎన్ని ప్రత్యేక రాజకీయాలకు సంబంధించిన సమస్యలలో వున్నప్పటికీ మన సభకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు ఫాలో అయ్యేవారని నాకు అనిపించింది. ఏదైనా సరే, ఇంత దుర్దినం వస్తుందని ఎవ్వరూ కూడా ఊహించింది కాదు. విధి వక్రీకరించి రావడం జరిగింది. బాలయోగి గారి అకాల మరణం ప్రత్యేకించి దళితులకు తీరని ఒక పెద్ద లోటుగా ఏర్పడింది. ఈలోటు ఏరకంగానూ పూరించలేని విధంగా వుంది. ఏదేమైనప్పటికీ బాలయోగి గారి మరణానికి నేను మా సిపిఐఎం శాసనసభా పక్షం తరపున ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు(సిద్ధిపేట): అధ్యక్షా, బాలయోగి గారి అకాల ఆకస్మిక దుర్మరణాన్ని మనమెవ్వరమూ కూడా జీర్ణించుకోలేకపోతున్నాము . మృత్యువు చాలా క్రూరంగా, అకాలంగా బాలయోగి గారిని కబళించడమన్నది దురదృష్టకరమైనది, విచారకరమైనది. మనమెవ్వరమూ భరించలేని దుర్ఘటన ఇది . వారితో చాలా సన్నిహితంగా పని చేసేటటువంటి అవకాశం నాకు లభించింది. ఎటువంటి విపత్కరమైన పరిస్థితుల్లోనైనా కూడా చిరునవ్వుతో, టెన్షన్‌కు గురి కాకుండా, తోటి వాళ్లను నవ్విస్తూ, ఏదో ఒక విధంగా సమస్యను పరిష్కరించుకోవాలనే దిశలో పని చేసే వారు.
ఉ. 9.20

అట్టడుగు వర్గం నుండి అత్యున్నత స్థానానికి అనతికాలంలోనే ఎదిగి, ఇంకా జీవితంలో ఎన్నో ఉన్నత సోపానాల పైపు ప్రస్థానం చేస్తున్న ఈ తరుణంలో ఈ రకంగా మృత్యువాత పడడం అనేది చాలా బాధాకరమైన విషయం . సడన్‌గా వచ్చిన ఈ న్యూస్ అశనిపాతంలాగా, ఆయనతో కలిసి పని చేసిన వారందరికి తీవ్ర బాధను, దుఃఖాన్ని కలిగించింది. ఈ వార్త తెలియగానే నేను ఏమాత్రం నమ్మలేకపోయాను. బాలయోగిగారి సంతాపప్రతిపాదనపై మాట్లాడవలసి వస్తుందని నేను జీవితంలో ఎప్పుడూ అనుకున్నది లేదు. వారియొక్క మృతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ, సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, వారి ఆత్మకు భగవంతుడు శాంతిని కలిగించాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ శోకాన్ని తట్టుకునే మనోస్థైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, నాకు అత్యంత ఆప్త మిత్రుడైన బాలయోగి గారికి సంతాపం చెప్పాలనే ఆలోచన గాని, నేను ఊహించలేని రీతిలో ఈ సంఘటన జరగడం గాని చాలా బాధాకరంగా వుంది. మొట్టమొదటగా విద్యాధరరావుగారు నాకు ఫోన్ చేసి " ఇంకా కన్‌ఫర్మ్ కాలేదు. ఈ విధమైన పరిస్థితి వుంది" అని చెప్పినప్పుడు నేను వెంటనే డిఐజితో కాంటాక్ట్ చేయడం జరిగింది. డిఐజిగారు ఈ దుర్మరణాన్ని కన్‌ఫర్మ్ చేయగానే నాకు చాలా బాధ అనిపించింది అధ్యక్షా. మేమిద్దరం 1982 సంవత్సరంలో స్నేహితులుగా కలిశాము. కాకినాడ బార్ అసోసియేషన్‌లో ప్రాక్టీస్ చేస్తూ వుండగా మొట్టమొదటగా కలిసినప్పుడు " మంచి ఆశయాలు వున్న వ్యక్తి, చాలా పేద కుటుంబానికి చెందిన వ్యక్తి " అని అనుకున్నాను. ప్రాక్టీస్ చేస్తూ వున్నప్పుడు కూడా అంబేద్కర్ యొక్క ఆశయాలు నెరవేరాలని, పేదరికం పోవాలని, సమసమాజం ఏర్పడాలని, నవ సమాజం గురించి యువకులందరూ కృషి చేయాలనే ధోరణిలో ఆయన వుండే వారు. ఆ విధంగా కాకినాడలో మేము ప్రాక్టీస్ చేస్తూ వుండగా , ఇద్దరం ఎప్పుడూ కలిసే వుండేవారము. మొట్టమొదటగా 1982లో నాకు రాజకీయాల్లోకి వచ్చే అవకాశం కలిగింది. నేను రాజకీయాల్లోకి వచ్చిన తరువాత ఆయనకు కూడా రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన కలిగింది. అయితే నేను " నాకే రాజకీయాల విషయంలో అంత యిష్టం లేదు. నువ్వు కూడా ఎందుకు రావడం " అని అంటే స్టూడెంట్ లీడర్‌గా వున్నప్పటి నుండి ఆయనకు రాజకీయాల పట్ల మక్కువ వున్నందున, అవకాశం వచ్చినప్పుడు రాజకీయాల్లోకి రావడానికి ప్రయత్నిద్దాం అనే దృక్పథంతో ఆయన ప్రయత్నించారు. కానీ 1982 నుండి 1987 వరకు వారికి రాజకీయాల్లోకి ప్రవేశించడానికి అవకాశం రాలేదు. ఇతని ఆలోచనలకు తగినట్లుగానే ఇతని భవిష్యత్తు కూడా ఉజ్వలంగా వుంటుందనే ఆలోచనతో కాకినాడ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వైస్ ఛైర్మన్‌గా ఆరోజు వారిని చేయడం జరిగింది. అదే ఆయన అలంకరించిన మొట్టమొదటి పదవి అధ్యక్షా. 1987లో ఆయన రాజకీయాల్లోకి ప్రవేశించే ముందు మెజిస్ట్రేట్‌గా సెలెక్ట్ కావడం, నా కాన్‌స్టిట్యుయెన్సీలోనే ఆయన రెవిన్యూకి, ఇతర అంంశాలకు సంబంధించి ట్రైనింగ్ తీసుకోవడం జరిగింది. ఆ సమయంలోనే తాను ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వస్తానని నాతో చెప్పడం జరిగింది. " నీ యిష్టం " అని ఆనాడు నేను చెప్పడం జరిగింది. ఒకసారి రిజైన్ చేసిన తరువాత మరలా అవకాకశం వస్తే మరలా ట్రైనింగ్ అయి, తిరిగి రెండవసారి కూడా వారు రిజైన్ చేయడం జరిగింది. 1987లో జిల్లా ప్రజా పరిషత్తుకు యస్‌సి రిజర్వ్డ్ స్థానంలో డైరెక్ట్ ఎలక్షన్సను నిర్వహించే సందర్భంలో, వారిని నేను చంద్రబాబునాయుడు గారి దగ్గరకు తీసుకు వెళ్లి ఒక మంచి ఆశయాలు వున్న వ్యక్తిగా పరిచయం చేయడం జరిగింది. " మన పార్టీకి అన్ని విధాల ఉపయోగంగా వుంటుంది. ఒక మంచి వ్య క్తి మనకు లభించినట్లు అవుతుంది " అని నేను చెప్పిన వెంటనే చంద్రబాబు నాయుడు గారు దాన్ని అంగీకరించి , ఈ విషయం మా పార్టీ నాయకులైన స్వర్గీయ నందమూరి తారకరామారావు గారికి చెప్పి ఒప్పించి, జిల్లా ప్రజా పరిషత్తుకు పోటీ చేయించడం జరిగింది. వారు మంచి మెజారిటీతో గెలిచారు. గెలిచిన నాటి నుండి ప్రజాసేవయే లక్ష్యంగా పనిచేశారు. అంత పెద్ద జిల్లాలో వారు ఊరూరూ తిరగడం జరిగింది అధ్యక్షా. సాధారణంగా జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మెన్ ఎవరో ఒకరు ఏదో ఒక సందర్భంగా పిలుస్తే తప్ప వెళ్లలేని పరిస్థితుల్లో, ఆయన ఆ రకంగా కాకుండా ప్రజాసేవ చేయాలనే దృక్పథంతో ప్రతి గ్రామానికి వెళ్లి, మంచి పేరు ప్రతిష్టలను సంపాదించారు. తదుపరి వారికి పార్లమెంట్‌కు, శాసనసభకు పోటీ చేసే అవకాశం రావడం, వారు ఎన్నిక కావడం, శాసనసభలో వారికి మంత్రిపదవి లభించడం జరిగింది. తదుపరి వారు మరలా రెండవసారి పార్లమెంట్‌కు ఎన్నిక కావడం, మొదటిసారిగా లోక్‌సభకు స్పీకర్‌గా ఎన్నికకావడం జరిగింది. ఇవన్నీ మా జిల్లావాసులకు ఆనందం కలిగించే సంఘటనలు అధ్యక్షా.

వారు ఎంత ఉన్నత స్థాయికి వెళ్లినా క్రింది స్థాయి వారిని మరువని వ్యక్తి. చిన్నస్థాయి వారిని, పేద కుటుంబాల వారిని, దగ్గరకు తీసుకొని ఎంతో మంచి మనసుతో ఆదుకునే స్వభావం కలిగిన వ్యక్తి ఆయన. ఆయన మరువలేని వ్యక్తి. ఎటువంటి ఏగోయిజం లేని వ్యక్తి. అటువంటి మంచి వ్యక్తిని కోల్పోవడం దురదృష్టకరం . దేశానికి, రాష్ట్రానికే కాకుండా మా జిల్లాకు, మాకందరికీ కూడా తీరని లోటు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. తన ప్రాంతానికి సేవ చేయాలని, తాను సమాజంలో గుర్తింపబడాలని, అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లిన వ్యక్తి ఆయన. ఆవిధంగా ఆయనకు కలిసిరావడం కూడా జరిగింది. వారు భారతదేశంలోనే అత్యున్నత స్థానానికి చేరుకోగలిగారు. అటువంటి వ్యక్తి నేడు లేకపోవడం చాలా దురదృష్టకరం . ఆయన చేపట్టిన ప్రధాన కార్యక్రమాలు ' ఎదుర్లంక బ్రిడ్జ్ ' , ' కత్తిపూడి- నర్సాపూర్ నేషనల్ హైవే', ' కాకినాడ - కోటిపల్లి రైల్వేలైన్', ఇవి వస్తాయని మా వెస్ట్ గోదావరి జిల్లా వాసులు ఎవ రూ ఊహించలేదు. ఆయన తనకున్న అవకాశాన్ని వాడుకొని, ప్రధానమంత్రిగారితో, ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, కొందరు సంబంధిత మంత్రులతో కూడా మాట్లాడి ఈ మూడు కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఆయన కోనసీమకు ప్రాతినిధ్యం వహించినా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను రెండింటిని రైల్వే లైన్ ద్వారా కలపాలనుకునేవారు. ఆ రకంగా రెండు జిల్లాలను అనుసంధానం చేసినట్లయితే ఆ ప్రాంతంలో వర్తక వాణిజ్యాలు పెరుగుతాయని, పేదరిక నిర్మూలన జరిగి సమసమాజ నిర్మాణం జరుగుతుందని భావించి, ఆ రకంగా పట్టుదలతో పనిచేసిన వ్యక్తి ఆయన. ఆవిధంగా ఆయన చేసిన కార్యక్రమాలు ఎన్నో వున్నాయి. జిల్లాలో కానివ్వండి, రాష్ట్రంలో కానివ్వండి ఎవరు ఏ కార్యక్రమం అప్పగించినా విసుక్కోకుండా, ఆ కార్యక్రమాలను నెరవేర్చే సత్తా , మంచి హృదయం కలిగిన బాలయోగిగారు మనమధ్య లేకపోవడం దురదృష్టకరం అధ్యక్షా. ఈ సందర్భంగా నేను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక దళిత నాయకుడు, చిన్న వయసులోనే మనలను అందరినీ శాశ్వతంగా వదలి వెళ్లిన వ్యక్తి, ఆయన జ్ఞాపకార్థం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన స్థాయిలో కార్యక్రమాలను ఏర్పాటు చేసి '' బాలయోగి చిరంజీవి'' అనే విధంగా చేయవలసిన అవసరం వుంది.
ఉ.9.30

ఆ విధంగా కేంద్ర (రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని కోరుతూ, బాలయోగిగారి అకాల మరణం పట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, బాలయోగి గారి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, బాలయోగిగారి కుటుంబ సభ్యులకు, పిల్లలకు, బంధువులకు నా హృదయపూర్వకమైనటువంటి సానుభూతి తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు :-అధ్యక్షా, విధి వక్రీకరించినపుడు మానవుడు చేయగల్గింది ఏమీ లేదు. రెండవ తేది ఉదయం 10 గంటలకు హెలికాప్టర్‌లో ఏలూరు వస్తే మేము ఆయన్ని రిసీవ్ చేసుకొని, రాత్రి తొమ్మిదన్నర వరకు ఆయనతో కలిసి ప్రయాణం చేస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించుకొంటూ ఉన్నాం . మూడవ తేది ఉదయం పది గంటలకు నాకు ఫోన్ వస్తే, మనస్సులో అనుమానం ఉన్నప్పటికీ, అది నిజం కాకూడదనే ఆశతో ఉండి, అన్ని విధాలుగా కన్‌ఫర్మ్ చేసుకొనే వరకు బయట పెట్టకూడదని ఎన్ని ప్రయత్నాలు చేసినా, విధిని మనం కాదనలేము . అది తెలిసి నమ్మలేకపోయాను. అంతకు ముందు రోజు మేమందరం అనేక కార్యక్రమాలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొని, తెల్లారికి అంబులెన్స్‌లో ఆయన శవం వెంబడి డ్రైవర్ ప్రక్కన కూర్చోని ఏలూరుకు తీసుకొని రావడం ఎంత బాధాకరమో మీరే ఆలోచించండి అధ్యక్షా .

ఒక బ్లాక్ సండే నాడు ఒక మహనీయుడిని కోల్పోయామని వారి గురించి మనం మాట్లాడుకొంటున్నప్పటికీ, అదే సమయంలో మనం ధైర్యం తెచ్చుకొని, ఆయన ఏ ఆశయాల కోసం కట్టుబడ్డాడో, ఏ సిద్దాంతం కోసం కట్టుబడ్డాడో, వాటన్నింటిని అమల్లోకి తెచ్చి, ప్రజలు ఆయన్ని శాశ్వతంగా గుర్తించుకొనే విధంగా, వారి ఆశయాల్ని నెరవేర్చిన రోజునే వారికి నిజమైన నివాళిని మనం అర్పించిన వారమవుతాం అని మనవి చేసుకొంటున్నాను. Balayogi is a humble soul. Balayogi is a symbol for simplicity. Let us not restrict him to be just a representative of Dalits. He was born in some community as fate decided. But I am sure the whole House will stand united in one word that he represents the upliftment of the weaker sections. Every drop of his blood was for the upliftment of the

weaker sections' development and he stood for them. That was his trademark. He was a connectivity between the State and the Centre. రాజకీయాలు, కుల మతాలు ఏనాడు ఆయన ముందు అడ్డంగా లేవు. మన రాష్ట్రం నుండి ఎవరు ఏ పని మీద వెళ్లినా, ఆ పని గురించి అధికారులతో మాట్లాడటం , సెక్రటేరియేట్ స్టాఫ్‌తో ఫాలో అప్ చేయించడం, తిరిగి ఆ పని ఎంతవరకు జరిగిందో తెలుసుకొని మనకు తెలియపరిచేవారు. ఆ విధంగా వారు వ్యక్తిగత సమస్యలు పరిష్కారానికి ప్రయత్నాలు చేయడంతోపాటు, సమాజాభివృద్ధికి కూడ ఎంతో సహాయపడే వ్యక్తి ఆయన. ఆ విధంగా మంచితనానికి మారు పేరుగా ఎదిగిన మనిషి ఆయన అని మనవి చేస్తున్నాను.

నాకు ఇప్పటికీ గుర్తు ఉంది. నేను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 1001 రైస్‌ను ఫైన్ వెరైటీగా డిక్లేర్ చేసినపుడు నేను వారితో చెప్పడం జరిగింది– మన కోస్తా జిల్లాల్లో ని రైతుల బాధల గురించి మీకు తెలుసు, ఈ విషయంలో మీరు జోక్యం చేసుకోవాలని కోరితే, వెంటనే సెంట్రల్ మినిస్టర్‌ను పిలిపించి, మాట్లాడి, మీకు రివైజ్డ్ ఆర్డర్స్ పంపిస్తానని చెప్పారు. ఆ విధంగానే వారు రివైజ్డ్ ఆర్డర్స్ పంపించడం జరిగింది. ఆ విధంగా వారు రాష్ట్ర సమస్యల గురించి గాని, రైతు సమస్యల గురించి గాని ఎవరు వారి దృష్టికి తీసుకొని వెళ్లినా వెంటనే స్పందించి, తగు నిర్ణయాలు తీసుకొని, సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేసి సహాయపడిన మహానుభావుడు అని ఈ సభాముఖంగా తెలియచేసుకొంటున్నాను. అట్లాగే నిన్నటి రోజున ఏలూరులో రైతు శిక్షణా శిబిరాన్ని ఆయన చేతుల మీదుగా అంబేద్కర్ భవనంలో ప్రారంభించడం జరిగింది. ఎప్పుడో సంవత్సరం క్రితం నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని కూడ ఆయన స్వహస్తాలతో మొన్న ప్రారంభించడం జరిగింది. గతంలో ముఖ్యమంత్రిగారు కూడ చెప్పారు ఇంకా ఎన్నాళ్లు, అంబేద్కర్ భవనాన్ని ఓపెన్ చేయించండి అని చెపితే, బాలయోగిగారి రాక కోసం ఎదురుచూస్తున్నాం అని చెప్పడం జరిగింది. దానిని మొన్న వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడమయింది. ఆ సందర్భంగా బాలయోగిగారు మా ఇద్దరి మధ్య ఉన్న పరిచయం గురించి పదే పదే గుర్తు చేయడమయింది. రైతు శిక్షణకు నిధుల్లో కొంత భాగం వినియోగించాలి. యానాం–ఎదుర్లంక బ్రిడ్జి ఎంత అవసరమో, ఈ శిక్షణా కార్యక్రమం కూడ అంత కంటే అవసరం అని అన్నారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాన్ని మా జిల్లాలో కూడ నిర్వహిస్తే బాగుంటుందనుకొంటున్నాను. దాని వల్ల రైతాంగానికి ఎంతో ఉపయోగపడుతుందని అని పదే పదే చెప్పడం జరిగింది. వారు, నేను ఈ రాష్ట్ర మంత్రివర్గంలో మినిస్టర్స్‌గా ఉన్నప్పుడు మేమిద్దరం అనేక సమస్యలపైన చర్చించుకొని, అనేకమార్లు ఆ సమస్యల మీద ఒక అవగాహనతో ముందుకు వెళ్లిన క్షణాల గురించి కూడ ఆ సభలో ఆయన రికలెక్టు చేసుకొని, మా ఇద్దరి సహవాసం గురించి , మా ఇద్దరికి ఉన్న అటాచ్‌మెంట్ గురించి చెప్పారు. అటువంటి వ్యక్తి మరుసటి రోజుకల్లా హెలికాప్టర్ ప్రమాదంలో మరణిస్తారని ఊహించలేకుండా ఉన్నాం . వారి మరణం కేవలం తూర్పు గోదావరి జిల్లా అమలాపురానికే కాకుండా, ఆంధ్ర రాష్ట్రానికే కాకుండా, భారతదేశం కూడ ఒక మహానుభావుడిని కోల్పోయిందని చెప్పి నేను భావిస్తున్నాను. వారు పార్లమెంట్ స్పీకర్‌గా, అక్కడ అనేక రాజకీయ పార్టీల కోయలేషన్ గవర్నమెంట్ ఉన్నప్పటికీ, అనేక విభేదాలున్నప్పటికీ, పార్లమెంట్ కార్యకలాపాల్లో ఒక కొత్త ఒరవడిని తీసుకొని రావాలనే ఉద్దేశ్యంతో సభ్యుల ప్రవర్తన గురించి ఒక ఎథిక్స్ కమిటీని ఏర్పాటు చేశారు. అటువంటి కమిటీలు దేశంలోని ఇతర రాష్ట్రాల చట్ట సభలు కూడ ఏర్పాటు చేసుకోవాలని కూడ వారు పిలుపునిచ్చారు. ఆ విధంగా ఎథిక్స్ కమిటీని మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టి పార్లమెంటరీ డెమక్రసీకి కొత్త రూపును తీసుకొని వచ్చారు. ఆ విధంగా వారు చేసిన కృషిని ఈనాడు ఎవరూ మరవలేము . మొదట్లో ఆయన పైన వ్యక్తం చేసిన అనుమానాలన్నింటిని తీరుస్తూ, ఒక సమర్థవంతమైన స్పీకర్‌గా అతి చిన్న వయస్సులోనే మంచి పేరును తెచ్చుకొన్నారంటే, కేవలం వారి యొక్క దూరదృష్టి ఆలోచనే అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేసుకొంటున్నాను. అటువంటి మహనీయుడిని మనం పోగొట్టుకొన్నాం . ఇందాకే సభా నాయకులు, ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా, వారి సేవల్ని శాశ్వతంగా ప్రజలు గుర్తించుకొనే విధంగా ఆలోచన చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. నేను ఈ సందర్భంగా ఒక సూచన చేయదలచుకున్నాను. యానాం–ఎదుర్లంక బ్రిడ్జే కాకుండా, అమలాపురం, హైదరాబాద్‌లో పార్కులే కాకుండా, శాశ్వతంగా వారిని గుర్తుంచుకొనే విధంగా రాబోయే నేషనల్ స్పోర్ట్స్ సందర్భంగా నిర్మిస్తున్న స్టేడియంకు ఆయన పేరు పెడితే బాగుంటుందని నా వ్యక్తిగత అభిప్రాయం . దానిని గౌ.ముఖ్యమంత్రిగారు పరిశీలించవలసిందిగా కోరుతూ, ఈ అవకాశం

ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకొంటూ, బాలయోగి గారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి సంతాప తీర్మానాన్ని బలపరస్తున్నాను.

ఉ. 9-40

డా. ఎం.వి. మైసూరారెడ్డి(కమలాపురం):- స్పీకర్ మేడమ్, చాలా దురదృష్టకరమైన సంఘటన జరిగింది. స్పీకర్‌గా వుంటూ దుర్మరణంపాలైన మొట్టమొదటి వ్యక్తి బాలయోగిగారని మనవిచేసుకుంటున్నాను. దళిత కుటుంబంలో జన్మించి, పేద కుటుంబమైనా పట్టుదలతో విద్యాభ్యాసం చేయడమైతేనేమి, అత్యున్నత శిఖరాలకు ఎదిగి కష్టేఫలి అని నిరూంచుకున్న వ్యక్తని మనవిచేసుకుంటున్నాను. శాసన సభా వ్యవహారాల మంత్రిగారు చెప్పినట్లుగా రాజకీయాలలో ఈ దేశంలోనే అంచెలంచెలుగా అత్యున్నత స్థానానికి ఎదిగారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితులలో ఇంకా మరింత వున్నత శిఖరానికి ఎదుగుతాడేమో అని అందరం అనుకుంటు వున్న సమయంలో అలాంటి వ్యక్తి దుర్మరణం పాలుకావడం చాలా దురదృష్టకరం. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితులలో విభిన్న రాజకీయ పార్టీలు, విభిన్న దృక్పదాలు వున్న తరుణంలో స్పీకర్‌గా పార్లమెంటును నిర్వహించడమనేది కత్తి మీద సాము లాంటిదైనా కూడా ఎంతో చాకచక్యంతో పార్లమెంటును సజావుగా నడిపించి మంచి పేరు తెచ్చుకోవడమే గాకుండా ఆ పదవికి వన్నె తెచ్చి మన ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఢిల్లీలో నిలవడమనేది చాలా విశేషం. నాకు ఆయన పరిచయం లేదు కానీ చాలా మంది చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఎవ్వరు వెళ్లినా బాగా అతిథి సత్కారాలు, పనులు చేసి ప్రతి ఒక్కరికి సహాయపడే వారని అంతే గాకుండా మన రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య వున్న సమస్యల పరిష్కారంలో కేంద్ర బిందువుగా నడుచుకునే వారని, చాలా మంచి వ్యక్తని చెప్పడం జరిగింది.

ఢిల్లీలో చట్ట సభలను నిర్వహించాలంటే ప్రముఖంగా హిందీ రావాలి. అందుచేత పట్టుదలతో హిందీ నేర్చుకుని చట్ట సభలను బాగా నిర్వహించుతూ వచ్చారు. చట్ట సభలకే పేరు తేవాలని, చిన్న వయస్సులోనే కలలు కని మంచి స్పీకర్‌గా పేరు తెచ్చుకోవాలని చాలా ఆశయాలతో కృషి చేశారు. దళితుల పట్లనైతేనేమి, పేద వర్గాల అభ్యున్నతి కోసమైతేనేమి, అంబేద్కర్ ఆశించిన ఆశయాల కోసమైతేనేమీ కృషి చేస్తూవచ్చారు. దానితో బాటు స్పీకర్‌గా వుంటూ తనకంటూ ఒక పేరు తెచ్చుకోవాలని చట్ట సభలలో క్రమశిక్షణ వుండాలని, నిబంధనలు పాటించాలని, వాటితో బాటు ఈ దినం వున్న పరిస్థితులను వారు గుర్తించారంటే ఆయన దూరదృష్టికి మనందరం గర్వించాలి. ఎందుకంటే ఈ కాలంలో పెద్ద రాష్ట్రాలలో 100 రోజులు, చిన్న రాష్ట్రాలలో 60 రోజులు శాసనసభ జరగాలన్నప్పుడు, ఈ ప్రజా సమస్యల పరిష్కారానికైతేనేమి, చట్ట సభల హుందాతనానికైతేనేమి , సభకు మంచి ప్రతిష్ట కలిగించే విషయమై ఊహించి దాని కోసం ప్రతి చోట, పత్రికలలో మాట్లాడినప్పుడైతేనేమి ఈ చట్ట సభల గురించి జరిగిన సభలలో అయితేనేమి స్పీకర్ సభలలో అయితేనేమి చాలా మార్లు ఈ విషయాన్ని ప్రస్తావించి ముందుకు తీసుకుపోవాలని కలలుకన్నారు. ఆయన పేరు చిరస్మరణీయంగా వుండేందుకు కొన్ని కార్యక్రమాలు చేయాలని చాలా మంది మిత్రులు చెప్పారు. అలా చేస్తే మంచిదని నా అభిప్రాయం. నేను కూడా ఆయనకు ఘనమైన నివాళులర్పిస్తూ, మన శాసన సభ కాలాన్ని పెంచి ఆయన పేరు చిరస్మరణీయంగా ఈ శాసన సభలో వుండేటట్లు చేయాలని మన శాసన సభ నాయకులను కోరుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- మేడమ్ స్పీకర్, నిన్న ఎంతో విషాదకరమైన దినం. ప్రొద్దున ఎరౌండ్ గం. 8.00 లేదా గం.8.30 ప్రాంతంలో నేను విజిటర్స్‌తో మాట్లాడుతున్న సమయంలో డి.ఐ.జి.గారు మాకు ఫోన్ చేసి ఈ విధంగా హెలికాప్టర్ కూలిపోయింది, అందులో బాలయోగిగారు వున్నట్లు మన వాళ్లు మెసేజ్ ఇచ్చారు. డి .ఐ.జి.గారు దారిలో వున్నారు. ఇంచుమించు బాలయోగిగారే అన్నట్లు చెబుతున్నారని చెప్పగానే మేము నమ్మలేక పోయాము. ఆయన రాత్రి 11 గంటలకు నాతో మాట్లాడారు. వైజాగ్ నుంచి ఢిల్లీ వెడుతున్నాను, కాకపోతే పాల్‌గారు హెలికాప్టర్‌లో వెళ్లమన్నారని అన్నారు. మిగతా హెలికాప్టర్లు కూడా వెళ్లాయి. అది ఏ హెలికాప్టరో కరెక్ట్‌గా కనుక్కోమని చెప్పగానే వారు పర్సనల్‌గా కనుక్కుని 10 నిమిషాలలోనే

ఇమీడియట్‌గా నా దగ్గరకు వచ్చి సారీ సర్, బాలయోగిగారే చనిపోయారని డి.ఐ.జి.గారు కన్ఫర్మ్ చేశారు. సి.ఎం.గారికి చెప్పే ముందు మనం కన్ఫర్మ్ చేసుకుని చెబుదామనుకున్నాము సర్. అందుచేత ఇప్పుడే సార్‌కు కూడా మెసేజ్ పంపించామని చెప్పిన తరువాత ఇద్దరం కలిసి సి.ఎం.గారి దగ్గరకు వెళ్లాము. ఆ విధంగా విషాదమైన సంఘటన, నమ్మశక్యంగాని విషయం . బాలయోగిగారి జీవితంలో వున్న ఒక సందేశాన్ని మనం గమనించాలి. అత్యధిక పేద కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి, పేదరికాన్ని అనుభవించిన వ్యక్తి ప్రజాస్వామ్యంలో అతి వున్నతమైన స్థానానికి ఎదగడానికి ఈ దేశ ప్రజాస్వామ్యం ఎలా చేస్తుందని చెప్పే సందేశం వున్నది. ఈ దేశంలో అట్టడుగు వర్గాల ప్రజానీకం, పేద ప్రజానీకం అవకాశాలు దొరకక ఎంతో ఇబ్బందిపడుతున్నారే తప్ప అవకాశం దొరికితే తప్పనిసరిగా ఎవరికీ తీసిపోని విధంగా రాణించగలుగుతారనే ఇంకొక సందేశం వున్నది. ఈ రెండు సందేశాలు ముఖ్యం. పార్లమెంటరీ డెమాక్రసీలో ఏ కంట్రీ అయినా ఈ డెమాక్రసీని ఏలా చేస్తే ఏ స్థాయికైనా ఎదగడానికి అవకాశం వుంటుంది. కానీ వివిధ కారణాల మూలంగా బడుగు, బలహీన వర్గాలకు అవకాశాలు దొరకలేదు. ఈ ప్రజాస్వామ్యం ఆ అవకాశాన్ని ఇచ్చింది. అవకాశం దొరికినప్పుడు ఎవ్వరికీ తీసిపోని విధంగా రాణించగలుగుతారని అతని జీవితం ఒక మంచి మెసేజ్‌ని ఇచ్చింది.

అతి తక్కువ రాజకీయ జీవితంలో జిల్లా పరిషత్ అధ్యక్షులుగా నేను, వారు వుండే వాళ్లం. ఈ హైదరాబాద్‌లో ఇంకా ముగ్గురు, నలుగురు మెంబర్స్ నారాయణస్వామి, ఇంద్రకరణ్‌రెడ్డి, దేవయ్యగారు, మేము ఆ రోజులలో జిల్లా పరిషత్ ఛైర్మన్లుగా డైరెక్ట్‌గా ఎలక్షన్స్‌లో గెలిచిన వాళ్లం. బాలయోగిగారు ఆ రోజులలో కూడా చాలా చురుగ్గా వుండే వారు. వీళ్లందరు కలిసి అప్పుడు నన్ను కన్వీనర్‌గా పెట్టుకున్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్లకు కొన్ని సమస్యలు వచ్చాయి. గవర్నమెంట్ అప్పట్లో 1989వ సంవత్సరములో మారింది. గవర్నమెంట్ మారగానే ఇమీడియట్‌గా కొన్ని సమస్యలు వచ్చాయి. మేమందరం కూడా ఏక త్రాటి పైన వుండాలని ఆ విధంగా కన్వీనర్‌గా వుండే వాళ్లం. రెగ్యులర్‌గా వచ్చే వారు. చాలా మంది తగాదాపడే వారు. ముఖ్యంగా మాతో ఏదో ఒక రకమైన సమస్య వున్నది. మనందరం వెళ్లి అక్కడ మాట్లాడాలి, గవర్నమెంట్ ఈ విధమైన జి.ఓ.లు ఇస్తున్నది. అప్పుడు, ఇప్పుడు ఏ మాత్రం డిస్టర్బ్ అయ్యే వాళ్లం కాదు. ఒక సమయంలో నాతో అనే వాడు కూడా క్రొత్తగా వాళ్ల గవర్నమెంట్ కూడా వచ్చింది కాబట్టి కొన్ని సమస్యలు వుంటాయి. రాష్ట్ర ప్రభుత్వంలో ఈ విధంగా లోకల్ బాడీస్‌ను ఇబ్బంది పెడుతున్న సాంప్రదాయం మొదటి నుంచీ దేశంలో వస్తున్నది, భరించక తప్పదని ఆ విధంగా కన్సోల్ చేసే వారు. అంత నైతికంగా వుండే వ్యక్తి. ఆ విధంగా రాజకీయ జీవితం ప్రారంభించిన వ్యక్తి పార్లమెంట్‌కు ఎన్నుకోబడడం, మరల శాసన సభకు ఎన్నుకోబడడం మంత్రిగా వుండడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ రోజు పార్లమెంట్ సభ్యుడిగా మీరు వెళ్లాలని చెబితే ఒక్క మాట మాట్లాడకుండా, నేను వున్నాను, ఆయన సంభాషిస్తున్న సందర్భంలో వెళ్లారు. ఎప్పుడూ ముఖ్యమంత్రిగారికి ఎదురుగా మాట్లాడిన సందర్భం లేదు. ఆయన అంటే అంత గౌరవంగా వుండే వారు. ప్రైవేట్‌గా ఎప్పుడు మాట్లాడినా సి.ఎం.గారు ఎలా తిరుగుతూ వుంటారని అడిగే వారు. ఆ విధంగా అంత అటాచ్‌మెంట్‌గా వుండే వారు. ఆ విధంగా అతను మాకు ఎంతో సన్నిహితంగా వున్న వ్యక్తి. ఆయనను లైక్ చేయని వారంటూ లేరు. అజాత శత్రువు. మాకు ఇది చేశారని, రాజకీయాలలో సహజంగా ఏదో ఒక సమస్యలు వుంటూనే వుంటాయి. కానీ అతని నోటితో ఎవ్వరిని కూడా ఏమైనా అనగా వినలేదు.
ఉ.9.50

అంతబాగా అందరితో రిలేషన్సు మెయింటెయిన్ చేసేవారు. సమస్య ఉంటే ఇమీడియెట్‌గా పరిష్కంచేంతవరకూ ఊరుకునేవాడు కాడు. పరిష్కరించి మళ్లీ తనే చెప్పేవాడు. మొన్న రాత్రి 11 గంటలకు ఫోను చేశారు. ఫోను లేపగానే అన్నాను, ఎందుకండీ ఇంత రాత్రివేళ ఫోను, రేపు తెల్లారేక మీరూ పార్లమెంటుకి పోవాలి, నేనూ హౌసుకి పోవాలి. ఎందుకింకా పడుకోలేదు? నేనుకూడా ఇప్పుడిప్పుడే పడుకుంటున్నాను, మళ్లీ నిద్ర కూడా పట్టదు అన్నాను మాటల సందర్భంలో.

ఏంలేదు పాల్ ఫోను చేశాడు. కేంద్రంలో ఇక్కడ డిస్టబెన్సెస్‌గా ఉంది. అక్కడ మీటింగు పెట్టుకుంటే ప్రోబ్లెం ఏమైనా ఉంటుందా, ఎడ్వయిజ్ తీసుకుందామని అన్నారు. సమస్యేం ఉండదు, ఆయన్ని రానివ్వండి. వాళ్ల మీటింగు వాళ్లు పెట్టుకుంటారు, అన్నాను.

ఆ విధంగా ఏదైనా ఒక విషయం తన దృష్టికి వస్తే దాని మీద పూర్తిగా అటెండ్ చేసి, మళ్లీ వారికి చెప్పడం, బాగా పర్స్యూ చేయడం చేసేవారు.

జిల్లాలో అన్ని నియోజక వర్గాలూ తనవిగానే భావించేవారు. ప్రతిసారీ తనే ఫోను చేసి చెప్పేవారు. ఇదేమిటండీ, మీకు స్పీకరుగా నిముషం టైము కూడా ఖాళీ దొరకదు. మీరే ఫోను చేసి అడగటం ఏమిటండీ అనేవాడిని. తాను లోక్‌సభ స్పీకరును అని హోదా ప్రదర్శించే వ్యక్తి కాదు.

హెలికాప్టర్‌లో కూడా ఇవే విషయాలు మాట్లాడేవారు. రిఫారమ్సు వస్తున్నాయి. ట్రాన్సిషన్ పీరియడ్‌లో పేదలు ఇబ్బంది పడే పరిస్థితులుంటాయి. పేదరికం పోతుందని మనం అనుకుంటూ వుంటాం. ఒక పక్క వ్యత్యాసాలు పెరిగిపోతున్నాయి. సంపద కొద్దిమంది చేతులలోకే పోతోంది. సమతౌల్యం దెబ్బ తింటోంది. సమస్యలు వస్తున్నాయి. పేదలలో పర్చేజింగ్ పవర్ పెంచడం గురించి ఆలోచించాలి. ఇలా అనేక విషయాలు చెబుతూ వుండేవారు. ముఖ్యమంత్రి గారు విదేశాలకు వెళ్లే సందర్భంలో మాట్లాడుతూ చైనా వెడదామనుకున్నాం. డెలిగేషనులో మీ పేరు ఇన్‌క్లూడ్ చేయిస్తాను, అసెంబ్లీ కాగానే పోదాము అన్నారు. పేదవారి డెవలప్‌మెంటు గురించి, ఎంతో కన్‌సెర్న్‌తో పర్స్యూ చేసి ఆలోచన చేసే వ్యక్తి.

మాకు ఎంతో ఆదర్శంగా ఉంటూ, అనేక విషయాలు చర్చిస్తూ సన్నిహితుడుగా ఉండేవారు. మా అబ్బాయి అమెరికా వెళ్లినపుడు, చిన్నపిల్లాడు ఎందుకు పంపించావు, పిల్లలు ఏవో అంటూవుంటారు అన్నారు. నేను విద్యాశాఖ మంత్రిగా ఉన్నపుడు, పిల్లలతో ఉన్నపుడు వెంటబడి తీసుకువెళ్లి ఫోటో తీయించి, మినిస్టర్సు ఛాంబర్సు వద్దకు తీసుకువెళ్లారు.

వారి సాన్నిహిత్యాన్ని గురించి చెప్పాలంటే నాకు మాటలు రావడం లేదు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యర్రా నారాయణస్వామి(తాడేపల్లిగూడెం) :- అధ్యక్షా, బాలయోగి గారి మరణం తీవ్రమైన మనస్తాపాన్ని కలగజేస్తోంది. మొన్న మార్చి 2వ తేదీన మా వెస్ట్ గోదావరిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాలు పంచుకుని నిన్న 3వ తేదీన అకస్మాత్తుగా హెలికాప్టర్ యాక్సిడెంట్‌లో చనిపోయారంటే మా పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలందరూ తీవ్రమైన మనస్తాపానికి గురయ్యారు.

బాలయోగి గారు 1987లో తూర్పు గోదావరి జిల్లాకు జిల్లా ప్రజాపరిషత్తు ఛైర్మన్‌గా ఎన్నికైనారు. నేను కూడా హోం మినిస్టరు గారు చెప్పినట్లు వెస్ట్‌గోదావరి నుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్ గా ఎన్నికై నేను, తూర్పు గోదావరి నుంచి బాలయోగి గారు, ఇద్దరం ఉభయగోదావరి జిల్లాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేశాం. బాలయోగి గారు కోనసీమ వాస్తవ్యులైనప్పటికీ తూర్పు గోదావరి జిల్లాలో జడ్‌పిపి ఛైర్మన్ గా ఉండి అన్ని గ్రామాలకు మంచి నీటి సౌకర్యం కల్పించిన మహా వ్యక్తి. ఉభయ గోదావరి జిల్లాలలో ఉన్న న్యాచురల్ గ్యాస్, ఆయిల్‌ను ఓఎన్‌జీసీ ద్వారా ఎక్స్‌పెడిషన్ చేసినట్లయితే తీరప్రాంతాలు ఎక్కువ అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుందని ఓఎన్‌జీసీ ద్వారా కోనసీమ ప్రాంతంలోనూ, మాప్రాంతంలోనూ అనేక రోడ్ల విస్తరణకు గాని, బ్రిడ్జీల నిర్మాణానికి గాని అవకాశం కల్పించిన వ్యక్తి. మొదటిసారి పార్లమెంటు సభ్యుడైనాక కాకినాడ, కోటిపల్లి రైల్వే లైను

పునరుద్ధరణకు కృషి చేసి సాధించారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఉన్న లైనును పునరుద్ధరించాలన్నది వారి మొదటి ఆశయం. నేను రాజ్యసభలో ఉన్నపుడు మీరు కూడా కాకినాడ – కోటిపల్లి రైల్వే లైను కోసం ప్రయత్నించాలని కోరడం జరిగింది. అంతే కాకుండా ఎదుర్లంక బ్రిడ్జి పెద్ద సంకల్పం. కాకినాడ, యానాం కలిపి ఎదుర్లంక బ్రిడ్జి కొరకు గౌ.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని ఒప్పించి, రూ.135 కోట్ల పెద్ద బడ్జెటుతో బ్రిడ్జీని తేవడం చిన్న పని కాదు. ఆ విధంగా చాలా పెద్ద బ్రిడ్జీని చేపట్టడం జరిగింది. అతి త్వరలోనే దానిని పూర్తి చేసి, దానికి '' గంటి మోహన చంద్ర బాలయోగి వారధి'' అని నామకరణం చేయాలని మనవి చేస్తున్నాను.

ఇదే కాకుండా కోటిపల్లి–కాకినాడ నుంచి కోనసీమ మీదుగా రైల్వే లైను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం లోగడ ప్రధానమంత్రి, రైల్వే మంత్రులతో మాట్లాడేక కాకినాడ, కోటిపల్లి, అమలాపురం, రాజోలు, నరసాపురం వరకూ కలిపి రైల్వే లైనుగా చేయడానికి సర్వే జరుగుతోంది.

చించినాడ వద్ద బ్రిడ్జీ నిర్మాణం చేస్తే ఉభయ గోదావరి జిల్లాల మధ్య దూరం తగ్గి, సంపదను తీర ప్రాంతాలకు తరలించడానికి, తద్వారా అక్కడున్న పేద ప్రజలకు ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందని, ఆ విధంగా కృషి చేసిన మహా వ్యక్తి ఆయన.

ప్రజాప్రతినిధులు ఎప్పుడూ ఒకటి గుర్తుంచకోవాలని కోరుతున్నాను. బాలయోగి గారు ఏ పదవిలో ఉన్నప్పటికీ అభివృద్ధి, అభివృద్ధి అంటూ నిరంతరం మంత్రులతో, అధికారులతో మాట్లాడుతూ, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, అభివృద్ధే ధ్యేయంగా కృషి చేసిన మహావ్యక్తి. అటువంటి మహా వ్యక్తి అకాలమరణం చెందడం దురదృష్టకరం.

మార్చి 3వ తేదీ దుర్దినం. ప్రతిపక్షనాయకులు చెప్పినట్లు ఆదివారం కావడం కూడా దేశానికి చేటని అన్నారు. అతి కొద్ది కాలంలోనే పైకి ఎదిగిన వ్యక్తి బాలయోగి గారు. భవిష్యత్తులో రాష్ట్రపతి గా ఉండటానికి కూడా అవకాశం ఉందని చాలామంది భావించారు. అటువంటి వ్యక్తి మరణించడం దేశానికి, వ్యక్తిగతంగా ఒక స్నేహితుడిని కోల్పోయినందుకు నాకు చాలా బాధాకరం. వారి కుటుంబ సభ్యులకు నా యొక్క సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని కలుగజేయాలని కోరుతూ గౌ.ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

ఉ.10.00

బాలయోగి గారి మరణం మన తూర్పుగోదావరి జిల్లా ప్రజానీకాన్ని తీరని శోకసముద్రంలో ముంచివేసింది. ముఖ్యంగా బాలయోగిగారు నాకు 1984 నుండి సన్నిహితులు. నేను తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా 1983 నుండి 1984 వరకూ పని చేసాను. 1985లో మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరిగా ఉన్నప్పుడు ముమ్మిడివరం సీటు కోసం వారిని తీసుకొని వెళ్లాను. తరువాత నేను 1986లో జిల్లాపరిషత్తు ఛైర్మన్ అయిన తరువాత ప్రత్యేక సెలెక్షన్‌లో వారు మా జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా ఎస్.సి రిజర్వేషన్ అయినందున నా తరువాత వారు పని చేశారు. ఈ 15సంవత్సరాల రాజకీయ జీవితంలో అనేక రకాల విశిష్ట లక్షణాలను వారిలొ మేము చూశాము. వారు మమ్ములను ఆదరించారు, అభిమానించారు. ఆత్మీయంగా, మనసులలో హత్తుకునేటట్లు ముద్ర వేశారు. ఈనాడు వారు లేని లోటువల్ల మేమంతా ఏ విధంగా కోలుకుంటామో అనే పరిస్థితిలో ఉన్నాము. దళితుడిగా వారిలో ఉన్న టాలెంట్స్, సద్గుణాలు ముఖ్యమంత్రిగారు చూసి వారిని లోక్‌సభ స్పీకర్‌గాచేసి, అనేక రకాలయిన ఉన్నత స్థానాలను వారు చేరుకోవడానికి అవకాశాలు కల్పించారు. ముఖ్యంగా బాలయోగిగారి నుండి మేము ఎన్నో విషయాలను నేర్చుకున్నాము. వారు మాకొక గైడ్, ఫిలాసఫర్. వారు ఈనాడు లేరన్న విషయాన్ని మేము ఏ విధంగానూ జీర్ణించుకోలేకపోతున్నాము. వారిలో ఎన్నో మంచి గుణాలను మేము చూశాము.

వారు ముఖ్యంగా బాబాసాహెబ్ అంబేద్కర్‌గారి ఆశల కోసం, ఆశయాల కోసం పాటుపడ్డారు. అంబేద్కర్‌గారి ఆశయాలకు కట్టుబడి ఉండేవారు. వాటిని ప్రయత్నం చేసే తీరు మమ్మలను ఆకర్షించింది. పేదవారిపట్ల, దళితుల పట్ల వారికున్న అభిమానం అనేక రంగాలలో ముందుకు రావడానికి అవకాశం కలిగింది. ఈనాడు వారిలో ఉన్న ముఖ్య లక్షణాలను పరిశీలిస్తే, వారు ప్రత్యేకించి ప్రేమతో, తప్పు చేసిన వారిని క్షమించడం అందులో వారి ఉదార గుణం చూపేవారు. అటువంటి వారు ఈనాడు లేరని చెప్పుకోవడానికి చాలా బాధగా ఉంది. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతిని ఈ సంధర్భంగా నేను తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్(నిజామాబాద్): బాలయోగిగారు ఈనాడు లేరంటే నమ్మే పరిస్థితిలో లేము. ఎంతో చక్కని వ్యక్తి. 1990లో నేను తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు వారు జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా ఉండేవారు. అప్పుడే నాకు వారితో మొట్టమొదటి పరిచయం. చాలా సన్నిహితంగా వారు నాకు పరిచయం కావడం జరిగింది. నేను డిడిఆర్‌సి ఛైర్మన్ అయినప్పుడు వారు వచ్చి కలిసి బ్రదర్ చాలా సంతోషం. ఒక బలహీనవర్గానికి సంబంధించిన యువకుడివి, మా జిల్లాకు వచ్చావు. మా సంపూర్ణ సహకారం ఛైర్మన్‌కి ఉంటుంది. ఎందుకంటే మా జిల్లాలో బలహీనవర్గాలకు కావలసినంత న్యాయం జరగడం లేదు. మీరు కాంగ్రెస్ పార్టీవారుఅయినప్పటికీ, పార్టీ బేదాభిప్రాయాలు నేను పెట్టుకోనేవాడిని కాదని చెప్పడమే కాకుండా, ఒకసారి డిడిఆర్‌సి మీటింగ్ అయిన తరువాత నన్ను ఎంతో గౌరవంగా అభినందించారు. యువకుడివి అయినప్పటికీ చాలా చక్కగా చేసావు. మన వయస్సు వారంతా ఎక్కడున్నా ఒక చక్క అవగాహనతో పెరగాలన్నారు. వారు మితభాషి, అవసరానికన్నా ఎక్కువ మాట్లాడేవారు కాదు.

ఇటీవల కాలంలో మా నిజామాబాద్ రైల్వేకి సంబంధించి గేజ్ మార్పు కోసం నేను ఢిల్లీ వెళ్లినప్పుడు, వారికి ఫోన్ చేసి బ్రదర్, నేను ఈ విషయంలో మిమ్మలను కలవదలచానుఅంటే, మరుసటి రోజు ఉదయం వారు నన్ను వారింటికి బ్రేక్‌ఫాస్ట్‌కి పిలిచి, మమతా బెనర్జితో మాట్లాడి ఇలా అన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడు, చాలా పట్టుదల కలవ్యక్తి, వారి రిప్రజెంటేషన్ చేసిన విషయానికి తప్పకుండా సహకరించాలని అన్నారు. సుమారుగా 10 మంది వరకూ అక్కడ బ్రేక్‌ఫాస్ట్ చేస్తున్నారు. ఇదేమి బ్రదర్, చాలా మంది ఉన్నారిని అంటే, ఇది రోజూవారీ నడుస్తూ ఉంటుంది. నేను ఉన్నా, లేకున్నా మన తెలుగువారు నా ఇంటికి వస్తే, భోజనం చేయకుండా వెళ్లనివ్వనని అన్నారు. ఇక్కడ నుండి మేయర్‌గా లోక్‌సభ స్పీకర్ స్థానానికి ఎదిగిన వ్యక్తి. వేరే మిత్రులు మొదట్లో చెప్పారు. వీరు సక్సెస్‌ఫుల్ స్పీకర్ కాగలరా లేదా అనే అనుమానం ఉన్నప్పటికీ, నిజంగా అందరిని చమత్కరించారు. అటువంటి ఉన్నతమయిన స్థానానికి వన్నె తేవడమే కాకుండా, సుమారు 20, 22 పార్టీలతో ఉన్న ప్రభుత్వాన్ని, ఎన్నో ప్రతిపక్ష పార్టీలున్న లోక్‌సభలో ఆక్సెప్టబిలిటి సంపాదించగలిగారంటే, కేవలం ఆయనలో ఉన్న హ్యూమానిటి, హంబుల్‌నెస్ వారిలో ఉన్న వ్యవహారశైలితప్ప ఇంకొటి కాదని సభకు తెలియచేస్తున్నాను. ఒక్కోసారి అనుమానం ఏమోస్తుందంటే, మంచిగా వ్యవహరించి, మంచి పేరు తెచ్చుకొని, చాలా ఉత్తముడు, బ్రహ్మాండంగా పని చేస్తున్నారని పేరు తెచ్చుకుంటే వారు భగవంతునికి త్వరగా ప్రియులవుతారేమోఅనే భావన వస్తుంది.

గత సంవత్సరం ఢిల్లీలో ముగ్గురు యువకులు ఎవరికయితే ఉజ్వల భవిష్యత్తు ఉందని అనుకున్నామో, అటువంటివారే బాలయోగిగారి మాదిరి, మాధవరావ్‌సింధియా, రాజేష్ పైలెట్ ఈ దేశంలో అతి చిన్న వయస్సులో భగవంతుడు తీసుకువెళ్లడం జరిగింది. ఇది చాలా భయంకరమయిన పరిస్థితి. కనీసం మనం ఉన్నవారమయినా, వారు ఏ రకమయిన దీక్షతో, ఒక పాలసీతో వ్యవహరించారో అటువంటి సిద్ధాంతాలను మనం అనుసరించి ఆ విధంగా నడిస్తే బాగుంటుంది. వారు లేని లోటు తీరదు. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన స్పీకర్‌గా ఏ రోజూ తెలుగుదేశం పార్టీ మనిషిగా వ్యవహరించలేదు. ఇంత పెద్ద లోక్‌సభలో అందరి ఆక్సెప్టబిలిటి తెచ్చుకున్నారు అంటే అది ఆంధ్రులయిన మనకే గర్వకారణం. ఇటువంటి వ్యక్తిని విధి త్వరగా

తీసుకువెళ్లడం అనేది చాలా దురదృష్టకరం. వారికి ఆత్మశాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులందరికి ధైర్యాన్ని, స్థైర్యాన్ని ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్ః మాట్లాడవలసిన సభ్యులు చాలా మంది ఉన్నారు. కాబట్టి దయచేసి సమయాన్ని పాటించాలని కోరుతున్నాను.
ఉ.10.10

డా. కోడెల శివప్రసాద రావు ః అధ్యక్షా, వర్ధమాన రాజకీయాలలో అత్యంత విషాదకరం మార్చి 3వ తేది. ఈనాడు రాజకీయాలలో దేదీప్యమానంగా వెలుగుతున్న ఒక ధృవ తార రాలిపోయింది. గౌరవనీయులైన బాలయోగి గారి అత్యంత విషాదకరమైన మరణం అందరినీ కలచివేస్తోంది. ప్రతి ఒక్కరమూ కూడా మా కుటుంబాలలో ఒకరు మరణించారనే బాధను అనుభవిస్తున్న పరిస్థితి. ఒక మంచి వ్యక్తి, ఒక మంచి మిత్రుడు, అట్టడుగు స్థాయి నుంచి కష్టపడి స్వయం కృషితో పైకి వచ్చిన వ్యక్తి బాలయోగి గారు.

బాలయోగి గారు ఎన్నో పదవులను అలంకరించారు. ఆ పదవుల ద్వారా రాణించిన వ్యక్తిగా కాకుండా ఆయన వల్లనే ఆ పదవులకు రాణింపు తీసుకొచ్చిన వ్యక్తి ఆయన. వారు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా వున్నపుడు వారి గురించి విన్నాను, శాసన సభ్యుడు అయిన తరువాత వారి పరిచయ భాగ్యం నాకు కలిగింది. క్యాబినెట్ సహచరుడిగా వారితో సహవాసం, ఆత్మీయత పంచుకున్నాను. అదే విధంగా వారు పార్లమెంట్ సభ్యుడుగా, స్పీకర్‌గా వున్నపుడు వారితో ఎన్నో సమస్యల గురించి విన్నవించడం, వాటిపై వారి నుంచి సహాయాన్ని పొందడం కూడా జరిగింది.

అటువంటి వ్యక్తి మరణించడం అంటే వారిని విధి లాక్కుపోవడమే అనిపిస్తోంది నాకు. వాస్తవంగా బాలయోగి గారు హెలికాప్టర్‌లో ప్రయాణించవలసిన వ్యక్తి కాదు. విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించవలసి వుంది. అది వాయిదా వేసుకుని, హెలికాప్టర్‌లో ప్రయాణించడం, దానికి సాంకేతిక లోపం ఏర్పడినపుడు చెరువు గట్టున దింపాలనుకుంటే అది నీళ్ల వైపు పోతుండగా, దానిని పైకి లేపే ప్రయత్నంలో చెట్టును గుద్దుకుని ప్రమాదానికి గురవడం జరిగింది. విధి చాలా బలీయమైనది.

ఆ విధంగా మరణించిన బాలయోగి గారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. వారు చేసిన పనులు గుర్తు వుండేటట్లుగా రాష్ట్ర స్థాయిలో, దేశ స్థాయిలో ఒక స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేసి వారి పేరు పెట్టవలసిన అవసరం వుంది. అది వారి కోసం, వారి కుటుంబం కోసం కాదు, మన కోసం. వారు చేపట్టిన కార్యక్రమాలను పూర్తి చేయడం ద్వారా వారి ఆత్మకు శాంతిని కలుగజేద్దాం.

ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి తోడుగా భారత దేశ స్థాయిలో కూడా ఏదైనా ఒక మంచి ప్రాజక్ట్‌ను వారి పేరుతో ఏర్పాటు చేయడానికి ఈ శాసన సభ ద్వారా ఒక తీర్మానం చేస్తే బాగుంటుందని మనవి చేసుకుంటూ, వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని కలుగజేయాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.వి.వి.పి. కృష్ణారావు (అంబికా కృష్ణ)(ఏలూరు) ః అధ్యక్షా, బాలయోగిగారు మన మధ్య వున్న చివరి తేది మార్చి 2వ తేదీ, శనివారం. ఆయనతోపాటుగా ఇక్కడ నుంచి నేను కూడా ఏలూరు అదే హెలికాప్టర్‌లో వెళ్లాను. ఏలూరులో మొత్తం రాష్ట్రం మొత్తం మీదనే మొట్టమొదటిసారిగా ఏర్పాటైన రైతు శిక్షణా భవనాన్ని ప్రారంభించారు. చివరి గవర్నమెంట్ ప్రారంభోత్సవమైన అంబేద్కర్ భవనాన్ని కూడా ఆయన ప్రారంభోత్సవం చేసారు. ఆ తరువాత ద్వారకా తిరుమలకు ఎప్పుడూ వెళ్లలేదని ఆయన

చెప్పారు. ఈస్ట్ గోదావరిలో వుండి ఎప్పుడూ ద్వారకా తిరుమల వెళ్లకపోవడమేమిటని నేను సహజంగానే వారిని అడిగాను. సుమారు గంటన్నరపాటు స్వామివారి సన్నిధిలో వుండగా, రాత్రి 8.30 వరకూ ఆయన తోటే మేము వున్నాము.

మరుసటి రోజు ఉదయం, అంటే నిన్న ఉదయం నాకు విషయం తెలిసి షాక్‌కు గురయ్యాను. ఆయన వెళ్లేటపుడు చెప్పారు, కృష్ణా, నువ్వు నాతో వుంటే, మనమిద్దరం భీమవరం వెళదాము,అక్కడ నుంచి నువ్వు విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో వైజాగ్ వెళ్లి నువ్వు మార్నింగ్ ఫ్లయిట్‌లో మద్రాస్ వెళ్లవచ్చునని చెప్పడం జరిగింది. కాని అప్పటి నుంచి వారికి హెలికాప్టర్‌లో వెళ్లే ఉద్దేశ్యమే లేదు, విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో వెళదామనే అనుకున్నారు. కాని ఆ తరువాత ప్రోగ్రామ్ ఎందుకు మార్చుకున్నారో తెలియదు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కలుగజేయాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారితో గడిపిన చివరి నిమిషాలు చాలా బాధగా వున్నాయని తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్ : మేడమ్ స్పీకర్, స్వర్గీయ జి.ఎం.సి. బాలయోగి గారి విషాదకర మరణానికి విచారిస్తూ, వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను. చిన్న వయసులోనే దేశంలో అత్యున్నతమైన పదవులను అలంకరించి, తాను అలంకరించిన పదవులకే వన్నె తెచ్చిన మహా నాయకుడు బాలయోగి గారని నేను మనవి చేస్తున్నాను. ఆయన జీవితాన్ని చూస్తే, అధికారంలో వున్న వ్యక్తులు అణకువతో వుంటే, దీర్ఘకాలం రాజకీయాలలో మనగలగడమే కాకుండా ప్రజల హృదయాలలో శాశ్వత ముద్ర వేస్తారని నిరూపించిన నేత బాలయోగి గారు.

ఎంత ఉన్నతమైన స్థానాన్ని అధిరోహించినా కాని, ప్రజాసాన్నిహిత్యాన్నిఎప్పుడూ విడనాడ లేదు. ఆయన సేవలు దేశ స్థాయిలో కాని, రాష్ట్ర స్థాయిలో కాని, అదే విధంగా తాను ప్రాతినిధ్యం వహించిన కోనసీమ ప్రజలకు చేసిన సేవను ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ మరచిపోరు. ఆయన లోక్‌సభ స్పీకర్‌గా వుండగా, అక్కడ పార్లమెంట్‌లోనే కాదు, రాష్ట్ర శాసన సభలో కూడా శాసన సభ్యులకు కూడా ఒక ప్రవర్తనా నియమావళి వుండాలని 60 సూత్రాలతో ఒక ప్రవర్తనా నియమావళిని రూపొందించగలిగారు కాని, దాని అమలును ఆయన చూడలేకపోయారు. ఆయన స్పీకర్‌గా వుండగా రాజకీయాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించి ఉన్నతమైన సాంప్రదాయాలను ఈ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో నెలకొల్పారనేది మనకందరికీ తెలిసిన సత్యమే.

ఆనాడు వాజ్‌పేయ్ గారి ప్రభుత్వం 'ఓట్ ఆఫ్ కాన్ఫిడెన్స్'ను ఎదుర్కొంటున్న సమయంలో గిరిధర్ గోమాంగో గారు ఒరిస్సా ముఖ్యమంత్రి కావడం జరిగింది. ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తి పార్లమెంట్‌లో ఓటు వేయవచ్చా అనే మీమాంస వచ్చినపుడు ఈ దేశంలో వున్న రాజకీయ పార్టీలే కాకుండా, దేశంలో వుండే న్యాయ కోవిదులతో సహా యావత్ ప్రపంచం కూడా బాలయోగి గారు ఏ డెసిషన్ తీసుకుంటారని ఉత్కంఠభరితంగా చూసిన సమయంలో, బాలయోగిగారు నిష్పక్షపాతంగా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఒక డెసిషన్ తీసుకున్నారు. 'అది ఆ గౌరవ సభ్యుడి విచక్షణకే ఒదిలివేస్తున్నాననే' నిర్ణయం చెప్పినపుడు, రాజకీయంగా ఆయన తప్పుడు నిర్ణయం తీసుకున్నారనే విమర్శలు వచ్చాయి కాని, కాన్‌స్టిట్యూషనల్ వేల్యూస్‌ను, రాజ్యాంగపరముగా వున్న విలువలను బాలయోగి గారు నిలబెట్టారని ఈ దేశంలో వున్న విజ్ఞులైన ప్రజలు, ప్రపంచ వ్యాప్తంగా కూడా ఆయన చర్యను శ్లాఘించిన సందర్భాన్ని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా ఆయన స్పీకర్‌గా తన బాధ్యతలను నిర్వహిస్తూనే ఈ రాష్ట్రానికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం, కేంద్రంలో పెండింగ్‌లో వున్న ప్రాజక్ట్‌ల సాధన కోసం తన కార్యాలయాన్ని ఒక కార్య స్థానంగా చేసుకుని పనిచేసిన సంగతిని గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే ముఖ్యమంత్రిగాయ ఢిల్లీకి వెళ్లినప్పుడల్లా అనేక సమయాల్లో ప్రధాని, ఇతర మంత్రులకు రిప్రజెంటేషన్లు ఇస్తే, ఆ కాపీలను పట్టుకుని ఆ సమస్యలనన్నిటినీ పరిష్కార దిశలో కృషి చేసిన నాయకుడు బాలయోగి గారు.

అదే విధంగా తాను ప్రాతినిధ్యం వహించిన అమలాపురం నియోజక వర్గాన్ని ఆయన ఎప్పుడూ మరచి పోలేదు. ఆయన ఎంత బిజీగా వున్నప్పటికీ కూడా తన నియోజక వర్గంలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి, ఒక ఆదర్శవంతమైన పార్లమెంట్ నియోజక వర్గంగా తీర్చిదిద్దడానికి ఆయన చేసిన సేవ మరపు రానిది.

అటువంటి అత్యున్నతమైన వ్యక్తిత్వం కలిగిన బాలయోగి గారి మరణం వ్యక్తిగతంగా తీరని లోటు. మేమనుకున్నాము, ఆయన భూమి నుంచి ఆకాశమంత ఎత్తుకు ఎదిగాడని. కాని ఆకాశంలో ఆయన కలిసిపోతారని ఎప్పుడూ అనుకోలేదు.
ఉ.10.20

నా ప్రగాఢ సానుభూతిని ఆ కుటుంబానికి తెలియచేస్తూ, అదే విధంగా వారు లోక్‌సభ స్పీకర్‌గా ఈ దేశ ప్రజల యొక్క హృదయాలను అధిరోహించారని చెబుతూ ముగిస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: సభలోని పెద్దలందరూ భావించినట్లుగా వారికి మూడవ తారీఖు పెద్ద దుర్దినం. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో సామాన్యుడిగా ప్రవేశించి ఈభారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో ఒక అత్యున్నత స్థానానికి ఎదిగిన బాలయోగిగారి మరణం నిజంగా దురదృష్టకరం. అందరికి సొంత మనిషిని కోల్పోయినట్లు, ఆత్మీయుడిని, ఆపద్బాంధవుణ్ణి కోల్పోయినట్లుగా అన్ని పార్టీలవారు, ఈ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఉన్న విభిన్న పార్టీ వ్యక్తులు, నాయకులు ఆయా స్థాయిలో బాధపడుతున్నారంటే అతి కొద్ది కాలంలో బాలయోగిగారు ఆ స్థాయికి ఎదగడం మనందరికి గర్వకారణం అయినప్పటికి ఈ అకాల మృత్యువు అందరిని అగాధంలో ముంచింది. అందరిని శోకతప్త హృదయులుగా మార్చడం జరిగిందని మేము అనుకుంటున్నాము. దీనిని ఈ రాష్ట్ర ప్రజలు భరాయించలేని స్థితికి చేరుకున్నారు. వారి జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గా నేనున్నాను. జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, మంత్రివర్గ సహచరుడిగా తరువాత గత రెండు మూడు సంవత్సరాల నుండి వారు లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న కాలంలో ఆ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు ఏది అవసరమున్నా ముఖ్యమంత్రిని ఒప్పించి నిజంగా ఇందాక పెద్దలు చెప్పినటువంటి యానాం ఎదుర్లంక బ్రిడ్జ్ ఎవరికి సాధ్యం కానిది దానిని వీరు సాధించారు. ఆ ప్రాంత ప్రజలు ఎప్పుడూ ఊహించినది కాదు. దాని శంఖుస్థాపన కార్యక్రమానికి సంబంధించి రేపు జూలైనెలకు అది ప్రారంభం అవుతుంది, మనం మళ్లీ వెళ్లి చూడాలని గత 15రోజుల క్రితం మళ్లీ ప్రోగ్రాం పెట్టి ఆ నిర్మాణాన్ని పర్యవేక్షించి జూలై 31కల్లా పూర్తి చేయండని, ఆ రోజు ముఖ్యమంత్రిగారిని, ప్రధాన మంత్రిగారిని పిలిపించి ఈ బ్రిడ్జ్‌ను జాతికి అంకితం చేయాలని చెప్పడం జరిగింది. ఆ సమావేశంలో అందరూ బాలయోగిగారి పేరు పెట్టాలని చెబితే అది మనం నిర్ణయించేది కాదు, ముఖ్యమంత్రిగారు చెప్పాలని అన్నారు. అది ఈ రూపంలో వస్తుందని మేము ఆ రోజు అనుకోలేదు. అదే విధంగా, ముఖ్యమంత్రిగారు మొన్న అమెరికా వెళ్లినప్పుడు, గోదావరి మీద కోటిపల్లి కాకినాడ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ వస్తుంది, నాగేశ్వరరావుగారు దీనిని రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జ్‌గా మార్చి లెటర్ పంపించండి, నేను రైల్వే మినిస్టర్‌తో మాట్లాడతాను అన్నారు. నన్ను ఆ రోజే ఢిల్లీకి తీసుకువెళ్లి, నితీష్‌కుమార్‌గారితో మాట్లాడించి, ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత ఎట్టి పరిస్థితిలో అయినా వారితో మాట్లాడి చెబుతానని అన్నారు. ఇది రు.100 కోట్ల రైల్ బ్రిడ్జ్ అవుతుంది. ఇంకో రు.20 కోట్లు, రు.25 కోట్లు పెడితే రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జ్ అవుతుంది. రామచంద్రాపురం ఆ నియోజకవర్గాలన్నింటికి అది మేలు చేసే అవకాశం ఉంది. వెంటనే ప్రభుత్వ పరంగా లెటర్ తీసుకొని రమ్మన్నారు. నేను ముఖ్యమంత్రిగారు లేరని అంటే, నేను వారితో మాట్లాడతాను మళ్లీ రేపు రైల్వే బడ్జట్‌లో ఇంక్లూడ్ కాకుంటే ఇబ్బంది అవుతుందని అదే విధంగా భద్రాచలం రైల్వే లైన్‌కి ముఖ్యమంత్రి లెటర్ తీసుకొని రండని ఆయన నన్ను తీసుకునివెళ్లి రైల్వే మినిస్టర్‌ని వారి ఛాంబర్‌కి పిలిపించి మాట్లాడించి వెంటనే ఆ కార్యక్రమాన్ని బడ్జట్‌లో ప్రవేశపెట్టాలని సదరు మంత్రిగారికి చెప్పారు. నీటిపారుదలకి సంబంధించి డెల్టాలో అభ్యంతరం వస్తే వెంటనే ఫోన్ చేసి సీలేరునుండి నీరు వదిలించి, ముఖ్యమంత్రి లేరు, గత సంవత్సరం ఏ విధంగా ఏర్పాటు చేశారో, ఆ విధంగా డెల్టాను ఆదుకోండి ఎందుకంటే రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని చెప్పారు. ఆ జిల్లాకు వచ్చిన ప్రతి ప్రాజెక్టువిషయంలో, కత్తిపూడి, పామర్రు నేషనల్ హైవేకి సంబంధించి కూడా మంత్రిగారిని పిలిపించి దానిని ఎట్టి పరిస్థితిలో అయినా ఇంక్లూడ్ చేయమన్నారు. ఆ

విధంగా గ్యాస్ అథారిటి ఆఫ్ ఇండియాకానీ, ఓఎన్‌జిసికాని అనుక్షణం రాష్ట్ర ప్రభుత్వానికి ఏది అవసరమున్నా, మా మంత్రివర్గం నుండి ఎవరు ఏది చెప్పినా వెనువెంటనే అక్కడ కేంద్రప్రభుత్వంతో సంప్రదించి ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాలన్నీ అప్‌డేట్ చేయడం, ఆ విధంగా ఈ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి బాలయోగిగారు. మా జిల్లాలో ఏ సమస్య వచ్చినా, ఫ్లోరైడ్ ప్రాజెక్ట్‌కానీ, ఆఖరుకు కేంద్రంలో వచ్చిన సడక్ యోజనకు చక్కటి అవగాహనకు వచ్చి కేంద్ర ప్రభుత్వం చేత అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో ఈ మంత్రివర్గానికి, ఈ ప్రభుత్వానికి సహాయపడిన వ్యక్తి. ఈనాడు రాష్ట్రానికి, కేంద్రానికి అనుసంధానంగా ఎదిగిన వ్యక్తి. ఈనాడు ఆ వ్యక్తి లేకపోవడం తీరని లోటని మనవిచేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఆయన జ్ఞాపకార్థం అనతి కాలంలో వచ్చిన ఈ ఉన్నతికి , ఆయన స్థాయికి తగ్గట్లుగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తాయనే ఆశను తమ ద్వారా వ్యక్తపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు(రాజోలు): అధ్యక్షా, నిన్నటి రోజు చాలా దుర్దినం. బాలయోగిగారు హెలికాప్టర్ ప్రమాదంలోమరణించారుఅనే వార్త తెలిసి తీవ్రమయిన దిగ్భ్రాంతికి, ఎంతో క్షోభకు గురయ్యాము. ఇంతేకాదు, మా కోనసీమలో మా అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి ఎన్నడూ, ఎవరూ చేయని సేవలు వారు అందచేశారు. ఒక దీవిలాగా ఉండి మాకు బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా చుట్టూ గోదావరి ఉన్న ద్వీపానికి ఎన్నో సౌకర్యాలు చేకూర్చడం ద్వారా ఈనాడు మేమంతా మిగతా ప్రపంచంతో సబంధాలు కలుపుకోవడమే కాకుండా, తీవ్రమయిన మంచినీటి కొరత ఉన్న మా ప్రాంతానికి కోనసీమ వాటర్ ప్రాజెక్ట్ ద్వారా పరిశుభ్రమయిన నీటిని అందింపచేశారు. కోనసీమకు వడ్డాణంగా పిలవబడే యానాం ఎదుర్లంక ప్రాజెక్ట్ నిర్మాణం మొదలైనవన్నీకూడా గొప్ప అభివృద్ధి కార్యక్రమాలు. వారు ఈ విధంగా అభివృద్ధిని సూచించే దిశగా పయనిస్తూ, అభివృద్ధి కాముకుడిగా, ప్రజాప్రతినిధుల అత్యున్నత సభకు అధ్యక్షులుగా వ్యవహరించే అవకాశం పొందారు. ఆ అవకాశం మా ప్రాంతీయుడికి రావడం నిజంగా మేము ఎంతో అదృష్టవందులం అనుకున్న తరుణంలో, ఇంకా ఎదిగి అత్యున్నత స్థానాలను చేరుకునే ఈ తరుణంలో, పిన్న వయస్సులో వారి అకాల మరణం చెందడం పట్ల తీవ్రమైన సంతాపాన్ని వ్యక్తపరుస్తున్నాను. వారు ఉన్నతమయిన వ్యక్తిత్వం కలవారు. అతి సామాన్యులతో కూడా అత్యున్నత మర్యాదతో మెలిగేవారు. ఏ విధమయిన ఇగో లేకుండా తాను పెద్ద పదవిలో ఉన్నాననే భావన వ్యక్తపరచకుండా అందరితో కలసిమెలసి ఒక కుటుంబ సభ్యుడిగా కలుపుకునే మంచి మనసున్న వ్యక్తి మా బాలయోగి, మన బాలయోగి. సాధారణంగా పురాణాలలో జనన మరణాలు నిరంతరం సాగే ఒక మహాక్రతువు. వారు జీవించి ఉన్నప్పుడు తాను చేపట్టిన కార్యక్రమాలు చేపట్టిన పదవులకు తన వ్యక్తిత్వం ద్వారా వన్నె తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి బాలయోగిగారని మనవిచేస్తున్నాను. కోనసీమకి రైలు వస్తుందని కలలో కూడా ఊహించలేదు. ఈనాడు కోనసీమకు రైలుమార్గము రావడం, టెలికమ్యునికేషన్ రంగంలో గణనీయమయిన అభివృద్ధికి శ్రీకారం చుట్టిన మహావ్యక్తి వారు. దళితుల పట్ల, సామాన్యులపట్ల సమాజంలో అన్ని వర్గాలపట్ల ప్రేమాభిమానాలు చూపించే వ్యక్తి బాలయోగిగారని ఈ సంధర్భంగా తెలియచేస్తున్నాను.
ఉ.10.30

ఆయన ఏదుర్లంక లో జన్మించారు. కనుక యానాం – ఏదుర్లంక బ్రిడ్జికి శ్రీ జి.ఎమ్.సి. బాలయోగి గారి బ్రిడ్జిగా నామకరణం చేయాలని కోరుతున్నాను. ఆయన పుట్టిన స్వగ్రామాన్ని ఒక మాన్యుమెంట్‌గా తీర్చిదిదాలని కోరుతున్నాను. ఆయన పేరు రాష్ట్రములో, దేశంలో చిరస్థాయిలో ఉండేట్లు చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, వారి శ్రీమతికి, కుటుంబ సభ్యులకు, బంధువులకు నా హృదయపూర్వకమైన, ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తూ, భగవంతుడు ఆయన ఆత్మకు సదా శాంతి చేకుర్చాలని తెలియజేస్తున్నాను.

శ్రీ డి.శివరామరాజు :– అధ్యక్షా, ఈ ఇన్‌సిడెంట్‌కి రెండు రోజుల ముందు నేను నా ఛేంబరులో లేనప్పుడు బాలయోగి గారు ఫోన్ చేసినట్లు నాకు మా పి.ఎస్. తెలిపారు. నేను రెండు మూడు గంటలసేపు బాలయోగి గారు ఎందుకు ఫోన్‌చేసి

ఉంటారా, ఏ పని నిమిత్తం ఫోన్ చేసి ఉంటరా అని ఆలోచించాను. నాకు విషయం తట్టలేదు. నేను ఆయనకు ఫోన్ చేశాను. కానీ, ఆయన దొరకలేదు. తణుకులో దేవుడమ్మ గారి పేరుతో ఒక కళ్యాణ మండపాన్ని శ్రీ బాలయోగి గారు ఓపెనింగ్ చేస్తారని, నన్ను మండపం ఓపెనింగ్ చేయాలని, అలాగే విద్యాధరరావు గారు, సుబ్బరాయుడు గార్లు కూడా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్నారని రెండు నెలల క్రితం ప్రోగ్రామ్‌ని ఫిక్స్ చేసి మాకు తెలిపారు. మేము తప్పకుండా వస్తామని అప్పుడు చెప్పాము. రెండవ తేదీ శనివారమునాడు కలక్టరుగారు ఫోన్‌చేసి బాలయోగి గారు ఏలురుకి వచ్చి రైతు భవనం, అంబేద్కర్ భవనాలను ఓపెన్ చేస్తున్నారని, అటు పిమ్మట ఆయన ద్వారకాతిరుమల వస్తున్నారని, నన్ను ఏలురుకి రమ్మని చెప్పారు. సహజంగా బాలయోగి గారు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అనేక సార్లు అనేక సందర్భాల్లో దర్శనం చేసుకొన్నారు. ఆయన ద్వారకాతిరుమల మొట్టమొదటిసారిగా వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని, నాకు రెండు రోజుల క్రితం ఫోన్ చేసి ఉంటారని నేను అనుకొన్నాను. నేను ఆయనకు ద్వారకాతిరుమలలో పూర్ణకుంభ కలశంతో స్వాగత సన్నాహాలు చేయడానికి, మూడు గంటల ముందే ద్వారకా తిరుమల చేరుకొని, అధికార్లతోనూ, ట్రస్టీల తోనూ స్వాగత ఏర్పాట్లు చేయించాను. ఈ కార్యక్రమానికి బాలయోగి గారితోబాటు చాలా మంది మంత్రులు, శాసనసభ్యులు వస్తున్నారని తెలిసింది. వీరందరికీ పూర్ణకుంభ కలశంతో స్వాగతం చెప్పకుండా, కేవలం బాలయోగి గార్కే పూర్ణకుంభ కలశంతో అతి వైభవంగా దైవదర్శనం చేయించాలని అధికార్లను, ట్రస్టీలను ఆదేశించాను. అలాగే వచ్చేటటువంటి మంత్రి శ్రీ విద్యాధరరావు గారు, అంబికాకృష్ణ తదితర శాసనసభ్యులకు ఆశీర్వచన సమయంలో కూర్చోపెట్టి ఆశీర్వచనం ఇప్పిద్దామని నిర్ణయించి ఏర్పాట్లు చేశాము. భగవంతుని సంకల్పముతో అందరికీ ఆశీర్వచనం జరిగింది. ఆశీర్వచనం అయిన తరువాత బాలయోగి గారు లేస్తూ, '' శివరామరాజు గారు మొత్తం మీద మీరు డ్రిల్ మాస్టారు అనిపించుకొన్నారు. చాలా మంచిగా, డిసిప్లీన్డ్‌గా దర్శనం చేయించారని'' అన్నారు. తదుపరి తణుకులో కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి వెళుతూ, మధ్యలో ఒక మిత్రుని ఇంట భోజన కార్యక్రమాలు ముగించుకొన్నాము. భీమవరంలో 'పాల్ ' గారు మీటింగ్స్ పెట్టారు. కళ్యాణమండపం ఓపెనింగ్ అయిన తరువాత భీమవరంలో మీటింగ్‌కి వెళ్లాలని నేనూ, ఆయన నిర్ణయించుకొన్నాము. తణుకులో మీటింగ్ పూర్తైన తరువాత, అప్పటికే 8 గంటలు కావస్తోందని, నాకు హైదరాబాద్‌లో ఒక బ్రీఫింగ్ ఉందని, గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్‌కి వెళ్లాలని చెప్పాను. ఆయన కూడా ఆ భీమవరం మీటింగ్‌ని క్యాన్సిల్ చేసుకొని హైదరాబాద్‌కి గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో వస్తానని చెప్పారు. బోళ్ల బుల్లిరామయ్య గారు గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో వస్తారనుకొన్న బాలయోగి గార్కి భోజనం ఏర్పాట్లు కూడా చేశారు. బాలయోగి గారు తన ప్రోగ్రాం మార్చుకొన్నారు. భీమవరంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనాల్సినదిగా పాల్‌గారు చాలాసార్లు ఫోన్ చేశారు. వెళ్లకపోతే మర్యాదగా ఉండదని, అక్కడే భోజనం చేసి భీమవరం వెళతానని బాలయోగి గారు చెప్పారు. ఆ విధంగా ఆయన అక్కడకి వెళ్లడం జరిగింది. ఆయన స్పీకరుగా ఉండి కోనసీమను బంగారం చేస్తున్నారు. నేను ఒకటి రెండు పర్యాయాలు ఢిల్లీ వెళ్లి దేవాదాయ ఆస్తులకు అర్ధరూపాయి చొప్పున బకాయిలు ఇస్తున్నారనీ, అది చాలా తక్కువనీ 1958 టెనెన్సీ యాక్టులో ఇది పెట్టారని, ఇది ఘోరాతి ఘోరం అని భగవంతునికి సంబంధించిన ఆస్తులను మీరే (బాలయోగి) రక్షించాలని , సహాయం చేయాలని కోరాను. మేము సుప్రీమ్ కోర్టులో అప్పీల్ చేశామనీ, ఈ అప్పీల్‌లో గెలిచేందుకు, మీరు పాల్కీవాలా లాంటి పేరున్న న్యాయవాదులతో మాట్లాడి చేయండనీ, నేను ముఖ్యమంత్రి గార్ని బ్రతిమాలైనా కోటి రూపాయల ఫీజైనా అడ్వకేట్‌కి ఇప్పిస్తానని, బాలయోగి గార్ని బ్రతిమాలాను. లీజు, రీ సేల్ పెట్టడానికి పర్మిషన్ ఇప్పించాల్సినదిగా ఆయన యాంటీ రూమ్‌లో కోరాను. చంద్రబాబునాయుడు గారు బాగా ఆలోచించి నన్ను స్పీకరుగా, నిన్ను దేవాదాయ శాఖ మంత్రి గా నియమించారు. తప్పకుండా మంచి అడ్వకేటుతో సుప్రీమ్ కోర్టులో వాదింపజేద్దామని ఎట్లాగైనా టెనెన్సీ యాక్టు వ్యవహారం క్లియర్ చేయిద్దామని ఆయన అన్నారు. దాదాపుగా నేను రెండు పర్యాయాలు ఢిల్లీ వెళ్లి వచ్చిన తరువాత, అదృష్టంగానో, దురదృష్టంగానో భగవంతుడు సెక్షన్ 82 ఆఫ్30/87 యాక్ట్‌లో సెక్షన్ 87 కాన్‌స్టిట్యుషనల్లీ వ్యాలిడని జడ్జిమెంట్ వచ్చింది. ఇక ప్లీడర్‌ని పెట్టుకోవాల్సిన అవసరం లేకుండానే పోయింది. తద్వారా, వారి సలహాతో, దేవాదాయ శాఖకి లాభం చేకూరింది. తద్వారా ఆయన భగవంతునికి సహాయం చేశారు. ఆ సహాయం వల్ల, నేడు టెనెన్సీ యాక్టు పరిధి నుంచి అది తప్పుకొంది. 20 సంవత్సరాల ముందు నేను శాసన మండలిలో సభ్యుని గా ఉండి ఒక ప్రశ్న వేశాను. నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్

కాకినాడ నుండి కోటిపల్లి వరకు ఉండేది. అది వార్‌లో మానుకొన్నారు. అక్కడ నుండి అమలాపురం, రాజోలు నుంచి కలుపుతూ దీనికి కోనసీమ ఎక్స్‌ప్రెస్ అని పెట్టడానికి మీరే సమర్థులు, మీరే చేస్తే బాగుంటుందని చెప్పాను.

మేడమ్ స్పీకర్ :- మాట్లాడాల్సిన సభ్యులు చాలా మంది ఉన్నారు. దయచేసి మీరు సహకరించాల్సినదిగా కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజు :- అది చేయాలన్న ఉద్దేశ్యముతో మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఉ.10.40

కేంద్ర ప్రభుత్వం దయ ఉంచి ఆయన కోరికను మన్నించి ఆ ఏర్పాటు చేస్తే బాలయోగి గారి ఆత్మకు శాంతిని కలగ చేసినట్లు అవుతుందని అభిప్రాయపడుతున్నాను. అలాచేయాలని సభాముఖంగా కోరుకుంటూ, గౌరవ ముఖ్య మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ , వారి ఆత్మకు శాంతికలగాలని హృదయ పూర్వకంగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్) ః- అధ్యక్షా, బాలయోగి గారి అకాల మరణం మన రాష్ట్రానికి, ఈ దేశానికి తీరని లోటు. ఈ విషయం మనందరికీ తెలియనిది కాదు. 1996 నుంచి 1998 వరకు మనతోబాటు ఈ శాసన సభలో వుండి, ఉన్నత విద్యాశాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత , గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ఎగ్జామినేషన్స్ సందర్భంలో పరీక్షా పత్రాలు లీకేజ్ అయ్యాయని, వారు ఆనాడు రాజీనామా పత్రాన్ని పెడితే, ఈ సభలో ఆయనకు వ్యతిరేకంగాగానీ , ఏ విధంగా లీకేజ్ అయ్యాయనిగానీ ఎవరూ ప్రశ్నించలేదు. శాసన సభలో నేను 1996-98 లో వున్నాను. ఆ రోజు ఆయన ప్రవర్తన, ఈ సభలో అందరితో బాటు వారి యాక్టివిటీ స్ , ప్రత్యేకంగా బడ్జెటు సెషన్స్ సందర్భంలో , క్రీడల సందర్భంలో ప్రతిరోజూ ఆయన మాతోబాటు క్రీడలలో పార్టిసిపేట్ చేసేవారు.

భారత రాజకీయంలో అత్యున్నతమైన స్థానానికి ఎదిగి, మన రాష్ట్రానికి, మన దేశానికి ఎంతో పేరు తెచ్చిన వ్యక్తి ఆయన. వారి యొక్క మరణ వార్తను నిన్న విన్నపుడు నేను వెంటనే హోమ్ మినిస్టరుగారి ఆఫీసుకు, వారి ఇంటికి ఫోన్ చేయడం జరిగింది. అప్పుడు అక్కడి వారు అదే విషయాన్ని చెపుతూ, చాలా హడావిడిగా ఉన్నారని చెబితే, నేను సెక్యూరిటీ ఆఫీసరుతో మాట్లాడటం జరిగింది ఢిల్లీలో వున్నటువంటి సిఎల్‌పి నాయకుడు రాజశేఖర రెడ్డిగారు, పిసిసి అధ్యక్షుడు నాకు ఫోన్ చేసి ఈ వార్త నిజమా కాదా అని, తెలుసుకుని తమకు సమాచారం యివ్వమని చెప్పడం జరిగింది. నేను హోమ్ మినిస్టరు గారి సెక్యూరిటీ ఆఫీసరుతో సెల్‌లో మాట్లాడి, వార్త తెలుసుకుని, ఆ వార్త నిజమేనని ఢిల్లీకి మెసేజ్ యివ్వడం జరిగింది. వెంటనే వారు అక్కడి నుంచి కాంగ్రెసుపార్టీ అధక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారితోబాటు వస్తున్నామనీ సమాచారం ఇచ్చారు. బాలయోగి గారు కుందన్ బాగ్ నుంచి ఇంటిని మార్చారు కదా, కనుక వారు ప్రస్తుతం వుంటున్న చోటికి తాము రావడానికి ఏర్పాట్లు చేయమని చెప్పారు. నేను వెంటనే బాలయోగి గారు ఉంటున్న రోడ్ నెంబర్ 12 లోని వారి ఇంటికి వెళ్లాను. సాయంత్రం 4.30 గంటలకు ముఖ్య మంత్రి గారు, ఫైనాన్స్ మినిస్టరుగారు, విద్యాధర రావుగారు అంతా బాలయోగి గారి భౌతిక కాయాన్ని తీసుకుని వచ్చినప్పుడు ,అది చూసిన నాకు చాలా బాధకలిగింది. వారితో మాకు ఉన్న అవినాభావ సంబంధం ఎలాంటిదంటే, బాలయోగి గారు ఎపి భవన్‌లో యాదవ్ అనే పిల్లవాడిని పెట్టుకున్నారు. అతను ఎపి నుండి ఎవరు అక్కడ ఢిల్లీకి వచ్చినా ఆ విషయాన్ని బాలయోగి గారికి చెప్పడం జరుగుతుంది. నేను ఎన్నో సందర్భాలలో యువజన కాంగ్రెస్ కార్యకర్త గా పనులు

చూసుకునేందుకు ఢిల్లీ వెళ్లడం జరిగేది. అయితే బాలయోగి గారు ఒకసారి నన్ను ఎన్నో సార్లు నీవు యిక్కడకు వచ్చినప్పటికి నన్ను ఎందుకు కలవడం లేదని అడగడం జరిగింది. ఇలాంటి విషయాలు గుర్తు వస్తే చాలా బాధకలుగుతోంది.

గౌరవ ముఖ్య మంత్రి గారూ , అలాంటి మంచి వ్యక్తిని మనం కోల్పోవడమూ, ఈ సభ కన్నీటితో వారికి వీడ్కోలు తెలుపుతున్న దురదృష్టకరమైన రోజు వస్తుందని ఎప్పుడూ భావించలేదు. నేను ముఖ్య మంత్రి గారిని కోరేదేమంటే, సిఎల్పి నాయకుడు రాజశేఖర రెడ్డి గారు కొన్ని సందర్భాలు అందరి దృష్టికి తెచ్చారు. ఎదురులంక బ్రిడ్జ్ కి వారి పేరు పెట్టాలి, అదే విధంగా హైదరాబాదులో మంచి సెంటర్లో బాలయోగి గారి విగ్రహాన్ని పెట్టాలని కోరుతున్నాను. అలాగే హైదరాబాదులో ఈ మధ్య కాలంలో ఎన్నో పార్కులు పెట్టాము. అలాగే ఒక పార్కు వారి పేర పెట్టాలి. ప్రత్యేకంగా క్రీడా రంగంలో వారికిచాలా శ్రద్ధ వుంది. శాసన సభ్యుల యొక్క స్పోర్ట్స్ జరిగేప్పుడు వారు కూడా మాతో బాటు పార్టిసిపేట్ చేసే వారు. వారు అప్పుడు ప్రత్యేకంగా శాసన సభ్యుల కొరకు ప్రత్యేకంగా హెల్త్ క్లబ్, అలాగే స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియం వున్నట్లయితే బాగుంటుందనీ,అప్పుడు మనకు ప్రైవసీ వుంటుందని వారనేవారు. కనుక బాలయోగీ మెమోరియల్ క్లబ్ అని పెట్టమని గౌరవ ముఖ్య మంత్రి గారిని కోరుతున్నాను.

హైదరాబాద్‌ను అభివృద్ధి చేసే విషయంలో మెగా సిటీ ప్రాజెక్ట్ తీసుకురావడంలో కూడా వారు ఎంతో ప్రముఖ పాత్ర వహించారు. ఇప్పుడు తుమ్మల నాగేశ్వర రావు గారు చెప్పినట్లు కేంద్ర, రాష్ట్రాలకు ఒక సంధాన కర్తగా వారు ఎంతో ప్రముఖ మైన పాత్ర వహించారు. మళ్లీ బాలయోగి గారి స్థానంలో ఒక దళితుని, బలహీన వర్గానికి చెందిన వారిని తీసుకు వస్తే వారి ఆశయాలకు, వారి మనోభావాలకు అనుగుణంగా నడచే వ్యక్తిని తీసుకు వచ్చినట్లయితే బాగుంటుందని సూచిస్తున్నాను. అలాంటి వారు వచ్చినట్లయితే , వారు కూడా బాలయోగి గారు ఏ విధంగా అయితే ఈ ఆంధ్ర రాష్ట్రాభివృద్ధిని చేయాలని ప్రయత్నం చేశారో , ఆ రకంగా పని చేయగలరనీ, కనుక అలాంటి వ్యక్తిని తీసుకు రావాలని కోరుతున్నాను. ప్రత్యేకంగా ఈ హైదారాబాదులో ఒక మోడల్ రోడ్‌ను , నెక్లెస్ రోడ్ ఏవిధంగా వుందో ఆ విధంగా బాలయోగి గారి పేరిట హైదరాబాద్‌లో ఒక మార్గ్ పెట్టాలని కోరుకుంటూ, ముఖ్య మంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, బాలయోగి గారియొక్క ఆత్మకు భగవంతుడు శాంతి కలుగ జేయాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోస్థైర్యాన్ని యివ్వాలనీ, వారి పిల్లలకు, వారి బాబుకి, వారి సతీమణి గారికి భగవంతుడు ఆయురారోగ్యాలను యివ్వాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

SRI K.R.SURESH REDDY (Balkonda): Madam Speaker, I am fully supporting the Condolence Motion moved by the Hon'ble Chief Minister.

I extend my sympathies to the Telugu Desam Party who has lost its dedicated worker. The State has also lost a great Leader and the Parliament a young Speaker. Most of us here still remember the day when he departed from this House. There was a lot of jubilation inasmuch as he went to become the youngest Speaker of the Lok Sabha. We were all happy though some of us were apprehensive, the reason being that he went to head the 12th and thereafter 13th Lok Sabha which in recent times we have noticed was the most turbulent one. Turbulence was for the reason that these two Lok Sabhas contained many splinter groups and regional parties which were present for discussion on demands.

It is a known fact that Sri Bal Yogi had a limitation of Hindi language. In spite of this limitation, the way he held the post with great distinction is an example for all of us. His limitation did not deter him from discharging his duties. Despite huge turmoil in the House he never lost his cool and he was always composed.

I remember a couple of instances. As a Chairman of the Public Accounts Committee I met him at New Delhi and when I made a suggestion of improving the Public Accounts Committee functioning, he immediately responded by calling the Lok Sabha Public Accounts Committee Chairman. They have

decided to conduct a seminar of all the Chairmen of Public Accounts Committees. While we are purusing the economic reforms aggressively, he has taken an initiative. Because he was very particular that whatever reforms may take place, they have to reflect the aspirations of the people and this reflection can be guarded only through elected Representatives who are to be well-versed in Parliamentary practice for which he had conducted many seminars and the recent one was at Delhi.

ఉ.10.50

He has not only emerged as a great leader of this country, but also as an outstanding Speaker of Lok Sabha. In the Common Wealth Countries also he has played a very pivotal role. We still remember the Presiding Officers Conference and various other conferences held in the City of Hyderabad and as rightly pointed out by the Hon'ble Chief Minister, wherever he went, he had left an indelible impression in the minds of everyone concerned. As a tribute to this great departed leader, many a suggestion have come from different quarters. He was the man who stood for Parliamentary democracy and he was the man who stood for democratic values. He was also one of the most aggressive members of the Common Wealth Forum wherein the Hon'ble Minister for Legislative Affairs, Sri Y. Ramakrishnudu was also appointed as one of the Members of the Asia Pacific Conference. As the Andhra Pradesh Legislative Assembly was one of the focal areas in this country in the matter of Common Wealth affairs and as a mark of tribute to the great departed leader, I request the Hon'ble Chief Minister to construct a Common Wealth Block, which has almost become defunct, in the premises of Legislative Assembly and dedicate it to him because he did a lot to strengthen it, so that it would ensure active participation of the Members of the past and also present. Also, as the great departed leader used to love sports, the national games which will be held in the City of Hyderabad should be dedicated to him. I hope and believe that these two land marks would go a long way in paying tribute to the great departed leader. Thank you, Madam Speaker, for having

శ్రీ జె. వెంకట అప్పారావు(జగ్గయ్యపేట) :అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి సంపూర్ణమైనటువంటి మద్దతు తెలియచేస్తున్నాను. చాలా దురదృష్టం , రాజకీయాలలోకి వచ్చిన దగ్గర నుంచి ఎంతో సన్నిహితంగా మేము మెలుగుతూ ఆయనయొక్క అనుచరులుగా సన్నిహితంగా వుంటూ వచ్చాము. అత్యున్నతమైన స్థానానికి ఎదిగి మనలో లేకపోవడం ఒక అశినిపాతం . ఆయన పోవడం అన్నది మాజిల్లాలో దురదృష్టకరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. వారు లోకసభ స్పీకర్‌గా వుంటూ పార్లమెంటు నియోజకవర్గం నిధులు తెచ్చికొని సమతుల్యాన్ని పాటిస్తూ మా మెట్టప్రాంతానికి నిధులు ఖర్చు పెట్టి ఎన్నో అభివృద్ధి పనులు చేశారు. వారు మా ప్రాంతానికి వేస్టు ల్యాండ్ డెవలప్‌మెంటు స్కీమ్ తెచ్చి వ్యవసాయదారు లకు చాలా ఉపయోగపడ్డారు. అదే రకంగా ఎన్నో రకాలైన అభివృద్ధి పనులను మా జిల్లాకు తీసుకురావడం జరిగింది. కోనసీమ ప్రాంతం ప్రకృతిసిద్ధంగా అందమైన ప్రాంతం అయినా ఎన్నో రకాలుగా వెనుకబడి ఉండి రహదారుల సౌకర్యాలు లేక వర్గవైషమ్యాలతో ఉన్నటువంటి ప్రాంతంగా వుంది. ఇక్కడ వర్గవైషమ్యాలు లేకుండా చేయాలని కున్నట్లయితే అన్నీ ప్రాంతాల నుంచి రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అప్పుడు ఇక్కడ వర్గవైషమ్యాలు రూపుమాపేటటువంటి పరిస్థితులు వుంటాయని ఉద్దేశ్యంతోటి యానం ఎదురులంక వంతెన, కోటిపల్లి కాకినాడ రెల్వేలైన్, వివిధ రకాలైన రహదారుల సౌకర్యాలన్నిటిని ప్రత్యేకంగా ఒక కార్యక్రమంగా తీసుకున్నారు. వర్గవైషమ్యాలు లేకుండా చేయడం కోసం ప్రశాంతమైన వాతావరణంలో ప్రకృతిసిద్ధంగా వచ్చినటువంటి పరిస్థితులకు అనుకూలంగా ఆ ప్రాంతవాసులను తీర్చిదిద్దాలనేటటువంటి తపనతోటి ఆ కార్యక్రమాలు చేయడం జరిగింది. ఆయన ఆశయాలకు అనుకూలంగా నడుచకోగల్గిన రోజనే నిజమైన నివాళులు మనం ఇచ్చినట్లుగా వుంటుంది. ఇక్కడ ఒక విషయం వున్నది దళితవర్గాల నుంచి అతి పేద కుటుంబం నుంచి వచ్చిన బాలయోగిగారు ఈ దేశానికి,ఈ రాష్ట్రానికి, మా జిల్లాకు ప్రత్యేకంగా ఎనలేని సేవలు చేశారు. ఎనలేని అభివృద్ధి చేయడం జరిగింది. తన కుటుంబం గురించి ఒకసారి మనం చూసినట్లయితే ఆ కుటుంబంతో అతి సన్నిహితంగా ఉన్నటువంటి వ్యక్తిగా నాకు తెలుసు. ఆయనకు ఉన్న చిన్న పిల్లలు ఏ రకంగాను సెటిల్‌కాని పరిస్థితి వుంది. ఆ కుటుంబానికి వెనుకా ముందు దిక్కుకూడా లేదు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందివ్వడమే కాకుండా, కుటుంబానికి అన్నీ రకాలుగా సహకారాన్ని

అందించడం  వారి స్థాయి నిలబడే విధంగా చర్యలు తీసుకోవాలని  మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుకుంటూ  వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.స్వామిదాస్(తిరువూరు):అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి సంపూర్ణంగా బలపరుస్తూ అందరికి ఆప్తుడు, అందరి మన్నలను  అందుకున్నటువంటి వాడు ,అజాతశత్రువు, బహుముఖ ప్రజ్ఞాశాలి అతి చిన్నవయస్సులో ఒక దళిత కుటుంబం నుంచి అత్యున్నతశిఖరాలకు ఎదిగినటువంటి బాలయోగిగారు  లేరు అనేది వాస్తవం .   మాలాంటి ఎంతోమంది యువకులకు  ఆదర్శప్రాయంగా  వారు విడిచి వెళ్లిన జ్ఞాపకాలు తల్చుకుంటూ   ఆయన స్ఫూర్తిని తీసుకుని ముందుకు పోవాలనే బాధ్యత  ఉందని చెప్పి  మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను.  గుర్రం జాషువాగారు ఒక సందర్భంలో దళితులు గురించి పంచముల గురించి ఒక పద్యం చెబుతారు.

కనపడలేదు దైవతంబుని పదార్దం,భారతంబునన్
కనపడలేదు వర్ణనముకన్న మహోకల భారతంబునన్
కనపడలేదు సత్కులముకన్న  పిశాచము భారతుంబునన్
కనపడలేదు పంచమునికన్నను నీచపు జంతువేదియ ఎన్

మనిషిని మనిషిగా చూడనటువంటి సమాజంలో నుంచి  మనిషిని ప్రత్యేకంగా జంతువులా  చూసేటటువంటి  సమాజంలో నుంచి ప్రజాస్వామ్యంలో  వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకొని  అత్యున్నతశిఖరాల మీదకి ఎదిగి  ఎందరో యువకులకు ఉత్తేజాన్ని ఇచ్చినటువంటి లేరు అనేది చాలా  విచారించతగినటువంటి విషయం .
ఉ.11.00

బాలయోగిగారితో నాకున్న సంబంధం ఈనాటిది కాదు.  నేను యువకుడిగా రాజకీయాలలోకి వచ్చినప్పుడు, శాసనసభ్యుడు అయినప్పుడు, ఆ తరువాత అనేక సందర్భాలలో కలిసినప్పుడల్లా  పేదల విషయంలో  చర్చించుకోవటం జరిగింది. ఈమధ్య కాలంలో నేను పి.ఎ.సి.తో  ఢిల్లీకి వెళ్లటం జరిగింది.  వారు లోక్‌సభలో మా అందరకు లంచ్ ఇచ్చారు.  చాలాసేపు వారితోనే మేము కలసి ఉన్నాము.  ఆరోజు ఈవెనింగ్  నేను తీవ్రమైన అస్వస్థతకు గురికావటంతో నన్ను రామ్‌మనోహర్ లోహియా హాస్పటల్‌కు తరలించినప్పుడు వారు నా బెడ్‌వద్దకు వచ్చి నాకు మనోధైర్యాన్ని ఇచ్చారు.  నా ఆరోగ్యంపట్ల వారు చూపిన శ్రద్ధ చూస్తే తెల్లవారుజామును 4 గంటలకు కూడా నా ఆరోగ్య పరిస్థితిగురించి తెలుసుకున్నారు.  వారి ఆఫీసుకు సంబంధించిన వ్యక్తిని, వారి సెక్రటరీగారిని కూడా అనేక దఫాలుగా నావద్దకు పంపించి నా ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుని నాపట్ల ప్రత్యేకమైన ప్రేమను వ్యక్తిగతంగా కనపరిచారు.  అనేక సందర్భాలలో వారు సమస్యలను అర్థంచేసుకునే వ్యక్తిగా, గైడ్‌గా, ఫిలాసఫర్‌గా మెలిగారు. అన్నగా, ఆపద్బాంధవుడిగా మెలగిన బాలయోగిగారు లేరనే విషయం నన్ను బాగా కలచివేసింది.  నిన్న ఉదయం 10.00 గంటల ప్రాంతంలో ఏలూరు వెళ్లి ఆయనను నిర్జీవంగా చూసినప్పుడు ఎంతో హృదయవేదన చెందాను.   ఆ వాస్తవాన్ని జీర్ణించుకోలేకపోయాను.    నా హృదయవేదనను ఒక కవితా రూపంలో రూపొందించాను.   అది మీ ద్వారా తెలియచేసుకుంటున్నాను:

అన్నా బాలయోగీ, నిష్కామ కర్మయోగీ,
అతిపెద్ద ప్రజాస్వామ్య రథాన్ని అరచేతితో అదుపుచేసినవాడా,
లోకమంతా వెలివేసిన జాతిని లోక్‌సభ పీఠంపై జెండాగా ఎగరేసినవాడా,
మృత్యువు మనుస్మృతికంటే కఠినమైనదని నిరూపించి వెళ్లిపోయావాI

అన్నా బాలయోగి..

తమ్ముడూ నేనున్నా అన్న వెచ్చని స్పర్శతో కొండంత అభయమిచ్చి నా గుండెకు బలమైన నువ్వే,
ఇవాళ మంచుకొండలా కరిగి నా కళ్లలో గోదావరి మిగిల్చావా I
అన్నా బాలయోగి..

మహామంత్రులూ, మాన్యులూ నీకు చెయ్యెత్తి మొక్కుతుంటే,
గత చరితల అవమానాల బాకీ కొంత చెల్లవుతుందని మురిసామే,
అవకాశాలే శూన్యమైన స్థితినుంచి అత్యున్నతపథం దాకా అంచెలంచలుగా ఎదిగిన నిన్ను
దళితుల సత్తాకు చిరునామాగా ధైర్యంగా చాటామే I
అన్నా బాలయోగి..

తెలుగుదేశపు చంద్ర అస్త్రమై, తెలుగుదేశపు చాపమై నువ్వు ఇంద్రప్రస్థం చేరినవేళ,
అలుగుతెగిన ప్రవాహమైన ఆంధ్రులు సంతోషంలో పూలపడవలై తేలామే I
అన్నా I ఏ అదృశ్యశక్తి నిను మాయంచేసింది?
నీ అమలాపురం ఇవాళ అమ్మలేని బిడ్డై వెక్కిళ్లు పెడుతుంది I
అన్నా బాలయోగి..

అన్నా I ఎక్కడో ఒక పిచ్చి ఆశ I
ఠీవిగా, సురాధిపతులకే అధిపతిలా స్వర్గానికి వచ్చిన నిన్ను చూసి
అగ్రసింహాసనం ఇవ్వాలన్న భయంతో ఆ ఇంద్రుడే వెనక్కు పంపకపోతాడా I

అని ఒక వెర్రి ఆశతో ఆకాశం వంకే చూస్తుంటా,
అందాకా – నీ స్ఫూర్తి, నీ కీర్తి భావితరాలకు ఓనమాలు దిద్దిస్తుంటా I
అన్నా బాలయోగి, అన్నా బాలయోగి, అన్నా బాలయోగి.

నాకు బాలయోగిగారితో ఉన్న అనుబంధం మీతో పంచుకున్నాను. సమయం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జి. సాయన్న(సికింద్రాబాద్-కంటోన్మెంట్) : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. జి.ఎం.సి. బాలయోగిగారు అతి పేద దళిత కుటుంబంలో జన్మించి మినిష్టర్‌గా, ఎమ్.పి.గా, లోక్‌సభ స్పీకర్‌గా అంచలంచెలుగా ఎదిగారు. భారతదేశంలో అతి కీలకమైన స్థానాన్ని చేరుకున్న సమయంలో విధి వక్రించి వారిని మన మధ్యన ఉంచకపోవటం చాలా దురదృష్టకరం. మన రాష్ట్రానికే కాకుండా మన భారతదేశానికి, ముఖ్యంగా బడుగు మరియు దళితవర్గాలకు చాలా తీరనిలోటు. వారి నైపుణ్యతను గ్రహించి ముఖ్యమంత్రిగారు వారిని స్పీకర్‌గా చేసినప్పుడు చాలా తక్కువ సమయంలో అనేక పార్టీలు కలిగి ఉన్న పార్లమెంట్‌ను చాలా చక్కగా కంట్రోల్‌చేసి మంచి స్పీకర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఎప్పుడు కలిసినా ఒక కుటుంబసభ్యునిగా ఎప్పుడూ సోదరభావంతో దగ్గరకు తీసేవారు. ఎటువంటి గర్వం, స్పీకర్‌గా ఉన్నాననే భావంగాని వారిలో నేను చూడలేదు. మంచి భవిష్యత్తు ఉండి చాలా ముందుకువెళ్లవలసిన సమయంలో వారు మనందరకు దూరంకావటం నమ్మలేకుండా ఉన్నాము. వారి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని కలిగించాలని, వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నాను.

వారితోపాటు చనిపోయిన అదనపు కార్యదర్శి, కె.ఎస్. రాజుగారు, నా కాన్‌స్టిట్యుయెన్సీ మల్కాజ్‌గిరి నివాసి. వారితోపాటు పైలెట్ కూడా ఇదే ప్రమాదంలో చనిపోయారు. వారి ఆత్మలకు కూడా శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సుద్దాల దేవయ్య: అధ్యక్షా, బాలయోగిగారు హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారని తెలిసి నేను చాలా షాక్‌కు గురయ్యాను. బాలయోగిగారు ఇంకా ఉన్నత పదవులు పొందుతారనే భావనలో మేము ఉన్నాము. ఆయన మరణాన్ని తట్టుకోలేకపోతున్నాము. భారతదేశ నీలితార రాలిపోయింది. బాలయోగిగారు మనకు ఇక లేరు. 1982లో నేను కూడా జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా ఎన్నికకావటం జరిగింది. దళిత కుటుంబంలో పుట్టి లాయర్‌గా, జడ్.పి. ఛైర్మన్‌గా, ఎమ్.పి.గా, రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. లోక్‌సభ స్పీకర్‌గా ఎదిగి పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలను దేశవిదేశాలలో చాటిన ఘనత బాలయోగిగారిది.

ఉ.11.10

బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల ఆశాజ్యోతిగా వెలుగొందవలసిన తరుణంలో ఇలా ఆకస్మిక మరణం పాలవడం మాలాంటి వారందరికీ తీరని లోటు. వారు లేని లోటు పూడ్చలేనిది. వారి జ్ఞాపకార్థం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా కార్యక్రమాలు చేపట్టవలసిందిగాను, వారి కుటుంబసభ్యులను ఆదుకోవలసిందిగాను కోరుతున్నాను. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వడ్డేశోభనాద్రీశ్వర రావుః అధ్యక్షా, బాలయోగి గారి మరణంతో మన దేశం ఒక విశిష్టమైన వ్యక్తిని కోల్పోయింది. ఐదు సంవత్సరాలు లోక్‌సభ సభ్యునిగా మరొక రెండున్నర సంవత్సరాలు ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా బాలయోగి గారితో సన్నిహితంగా కలిసిపనిచేసే అవకాశం లభించింది. ఆయనఒక గొప్ప మానవతా మూర్తి. మతం, కులం, వర్గం, స్తోమత, అంతస్తులనేవి ఎంతమాత్రం పాటించకుండా అందరినీ సాదరంగా, చిరునవ్వుతో, ఆప్యాయంగా పలకరించే వ్యక్తి. అట్టడుగు వర్గం నుండి స్వయంకృషితో పైకి వచ్చి పీడిత, తాడిత బడుగు, బలహీన వర్గాల ప్రజానీకమే కాకుండా సమాజంలోని అన్నివర్గాల ప్రజలతో పాలల్లో నీళ్లలా కలిసిపోయిన వ్యక్తి. లోక్‌సభ స్పీకర్‌గా తన పదవిని చాల సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించి అందరి మన్ననలను పొందిన వ్యక్తి ఆయన. శతాబ్దాల క్రితం జరిగిన చరిత్రాత్మక తప్పిదాలను ప్రతీకార వాంఛలను, ద్వేషాలను ఏమాత్రం దృష్టిలో పెట్టుకోకుండా అందరినీ కలుపుకుపోవాలనుకునే విశాలమైన దృక్పథం కలిగినటువంటి వ్యక్తిగా లో-ప్రొఫైల్ మెయింటైన్ చేసిన వ్యక్తిగా, నిజమైన ప్రజాస్వామ్యవాదిగా అందరి మన్ననలనందుకున్న వ్యక్తి. జిల్లాపరిషత్ చైర్మన్‌గా ఆయన సంపాదించుకున్న అనుభవం పార్లమెంటేరియన్‌గా, స్పీకర్‌గా అందరి ఆదరాభిమానాలను చూరగొనేలా చేసింది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తొలి దినాలలో పొలిటికల్ స్టెబిలిటీ ఉండేది. అందరు కూడా సభాసాంప్రదాయాలు, నియమాలు తెలిసిన వారే ఉండేవారు. ప్రధానమంత్రి అయినప్పటికీ నెహ్రూ గారిని కూడా అవసరమైతేకొన్ని సందర్భాలలో వ్యతిరేకించేవారు. కాని ఇటీవలి కాలంలో ఏ విధమైన పరిస్థితులున్నాయో అందరికీ తెలిసిన విషయమే. ఎటువంటి క్లిష్ట పరిస్థితులలోనైనా వారు సభను చాల చక్కగా హుందాగా నిర్వహించేవారు. గిరిధర్ గొమాంగో గారు పార్లమెంటు మెంబర్‌గా ఉన్నప్పటికీ ఒరిస్సా ముఖ్యమంత్రిగా ఎన్నికై ఆ పదవికి రాజీనామా చేయని సందర్భంలో ఆయన ఒక్క ఓటు కీలకమైనటువంటి పరిస్థితుల్లో 12వ లోక్‌సభ కాలపరిమితి ఆయన ఓటు మీదనే ఆధారపడివున్న పరిస్థితుల్లో రాజ్యాంగ నిబంధనలననుసరించి ప్రజాస్వామ్య సూత్రాల కనుగుణంగా ఆయన చాకచక్యంగా వ్యవహరించి తీసుకున్నటువంటి అత్యున్నత ప్రజాస్వామ్య సాంప్రదాయాలను నిలబెట్టే నిర్ణయం ప్రజాస్వామ్యవాదులందరి అభిప్రాయాలను గౌరవించేవిధంగా ఉండి అందరి మెప్పును పొందింది. నేను రాష్ట్రప్రభుత్వ ప్రత్యేక ప్రతినిథిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి గారు ఎప్పుడు ఢిల్లీ వచ్చినా మన రాష్ట్ర సమస్యలకు సంబంధించిప్రధానమంత్రితో కాని కేంద్రమంత్రులతో కాని మాట్లాడి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్న సందర్భాలలో వాటిపై ఎప్పటికప్పుడు ఫాలో-అప్ చర్యల గురించి బాలయోగి గారి సహాయం తీసుకునేవాడిని. మన రాష్ట్రానికి సంబంధించిన ఎటువంటి సమస్యలనైనా అటు పొగాకు రైతుల సమస్య కానివ్వండి

ఇటు కాటన్ రైతుల సమస్య కానివ్వండి మరోవైపు మిర్చి రైతుల సమస్య కానివ్వండి ఇంకోవైపు ప్యాడీ రైతుల సమస్య కాని ఈవిధంగా ఎటువంటి సమస్యలనైనా పరిష్కారం కోసం సంబంధిత మంత్రులతో ఆయన చర్చించేవారు. అదేవిధంగా ఆయన ప్రధానమంత్రి మొదలుకొని ఏ మంత్రి దగ్గర సమావేశం జరిగినా యానాం-ఎదుర్లంక, కాకినాడ-కోటిపల్లి గురించే ఎప్పుడూ ప్రస్తావించి వాటిని ఆయన సాధించుకున్నారు. పట్టువదలని విక్రమార్కుడు అని మనం చరిత్రలో చదువుకున్నాము. కాని ఈ విషయంలో మిమ్మల్ని ప్రత్యక్షంగా చూస్తున్నామని ఆయనతో ఎన్నోసార్లు పరిహాసమాడుతూ చెప్పేవాడిని. ఆవిధంగా ఆయన పట్టువదలని విక్రమార్కుడు లాగా యానాం-ఎదుర్లంక, కాకినాడ-కోటిపల్లి మార్గాలను సాధించుకున్నారు. అదేవిధంగా కె.జి.బేసిన్‌లో గ్యాస్ లేదని కేవలం 2.7 ఎమ్.జి.డి. మాత్రమే ఉందని ఒ.ఎన్.జి.సి. అధికారులు చెప్పినప్పుడు దానిని ఒప్పుకోకుండా అందులో అపారమైన గ్యాస్‌నిల్వలున్నట్లు బహిర్గత పరచి అందరినీ ఒప్పించి ఆ గ్యాస్‌ను డొమెస్టిక్ అవసరాల కోసం ఇళ్ల వద్దనే సప్లై చేయించే విధంగా చర్యలు తీసుకోవడంలో ఆయన చేసిన కృషి అపారం. ఆయన మన రాష్ట్రం వారికే కాదు ఏ రాష్ట్రంలోని వారైనా ఏ అవసరం కోసమైనా ఆయన సహాయం కోసం వెళితే కాదనకుండా ఆ సహాయం చేసేటటువంటివారు. అటువంటి విశాల దృక్పథం కలిగిన అభ్యుదయ కాముకుడు ఆయన. మహాత్మా గాంధీ ఒక్కరే. అదేవిధంగా బాలయోగి గారు కూడా ఒక్కరే. అటువంటి వారు ఒక్కరే ఉంటారు. ఈ రోజు ఆయన మరణ వార్త తెలిసిన వారు తమ అన్ననో లేక తమ్ముణ్ణో కోల్పోయినంత బాధతో దుఃఖిస్తున్నారు. మొదట వారి మరణ వార్తను నేను కూడా నమ్మలేకపోయాను. కాని ఈటీవిలో ఫ్లాష్... ఫ్లాష్...అంటూ వేసిన వార్తను చూసి నమ్మకతప్పలేదు. ఏదియేమైనా అటువంటి ఒక మానవతా మూర్తిని మనం కోల్పోవడం మన దురదృష్టకరం. అటువంటి మహనీయుడు లేని లోటు తీర్చలేనిది. వారి ఆత్మకు శాంతిని కలిగించాలని ఆ భగవంతుడిని కోరుకుంటూ సభానాయకుడు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎమ్.మణికుమారిః అధ్యక్షా, బాలయోగి గారి అకాల మరణవార్త విన్న వెంటనే తట్టుకోలేకపోయాను. ముఖ్యంగా వారు 1994 నుండి తెలుసు. అప్పటి నుండి వారితో పాటు పనిచేయడం జరిగింది. నేను మంత్రి అయినప్పుడు అట్టడుగు వర్గాల నుండి వచ్చిన మనలాంటి వాళ్లు ఎల్లప్పుడూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం వారి సంక్షేమం కోసం పాటుపడుతూ వాళ్లను అన్ని రంగాలలోనూ పైకి తీసుకురావడం కోసం కృషి చేయాలని సలహాలు ఇచ్చేవారు.ఆయన ఇచ్చిన సలహాలను నేను తుచ తప్పకుండా పాటిస్తూ వచ్చాను. అటువంటి గొప్పవ్యక్తి ఈనాడు మన మధ్య లేరన్న వాస్తవాన్ని తట్టుకోలేక ఎంతో ఆవేదన కలుగుతున్నది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, అటువంటి ఆత్మీయుడిని కోల్పోయిన ఆయన కుటుంబసభ్యులకు ఆయన మృతిని తట్టుకునే మనోధైర్యాన్ని కలిగించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

ఉ 11.20

శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు(కాకినాడా)ః అధ్యక్షా, బాలయోగి గారి అకాల మరణం మాకు, మా జిల్లా ప్రజలందరికీ ఎంతో తీరని లోటు . మన రాష్ట్రంలో మత్స్యకారులకు ప్రధాన సమస్య ఒకటి వచ్చినపుడు అప్పట్లో స్పీకర్‌గా వున్నటువంటి రామకృష్ణుడి దృష్టికి ఈ విషయం తీసుకొస్తే, వారు మన రాష్ట్రంలో వున్నటువంటి మత్స్యకారులందరి సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను పరిష్కారం చేస్తామని అప్పట్లో మంత్రిగా వున్న బాలయోగి గారి దృష్టికి తీసుకెళ్లారు. అప్పుడే నాకు బాలయోగి గారితో పరిచయం ఏర్పడింది. వారు ముఖ్యమంత్రి గారితో రాష్ట్రంలోని మత్స్యకారుల సమస్యలను చెప్పి వాటిని పరిష్కరించడం జరిగింది. నేను అప్పట్లో రాజకీయాల్లో లేను. వారు రాష్ట్రంలోని మత్స్యకారుల అనేక సమస్యలను పట్టించుకుని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుండేది. మీకున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కారం చేయించుకోవడం కోసం మీలో ఒక్కరు రాజకీయంగా ఎదగాలని వారు చెప్పేవారు. ఆనాడు ఎలక్షన్స్ వచ్చినపుడు నాతో వారేమన్నారంటే, నీవు రాజకీయాల్లోకి రావాలని వారు కోరితే వారు చెప్పిన ప్రకారం నేను రాజకీయాల్లోకి

రావడం జరిగింది. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత, మనం బలహీన వర్గాలకు చెందిన వాళ్లం, మనం అట్టడుగున వున్న వారిని పైకి తీసుకురావడానికి కృషి చేయాలని చెప్పి వారు అనేక సూచనలు ఇచ్చి నన్ను ముందుకు తీసుకురావడం జరిగింది. ఆ రకంగా వారు నాకు ఆదర్శమూర్తిగా, ఎప్పటికపుడు ఏరకంగా నియోజకవర్గంలో సమస్యలను పరిష్కారం చేస్తున్నావు? ప్రజలకు సేవలు సక్రమంగా చేస్తున్నావా, లేదా? అని ఆయన ఢిల్లీలో వున్నప్పటికీ నాకు ఎప్పటికపుడు ఫోన్ చేసి సూచనలు ఇచ్చేవారు. ఆవిధంగా మంచి సూచనలు ఇచ్చే వ్యక్తి ఈనాడు లేకపోవడం మాదురదృష్టంగా భావిస్తున్నాం . ఆనాడు ఎవ్వరూ కూడా మత్స్యకారులను పట్టించుకోలేదు. రాష్ట్రంలో వున్న మత్స్యకారులందరికీ ఆనాడు రెప్రజెంటేటివ్ వుండేవాడు కాదు. నేల కంటె సముద్రం మూడు రెట్లు ఎక్కువగా వుంది, దాన్ని వుపయోగించుకుని ఎవ్వరూ కూడా అభివృద్ధి చెందడం లేదు. వ్యవసాయం చేయాలంటే నేలను దున్ని, విత్తనాలు వేసి, పంటను పండించాల్సి వుంటుంది, ఆవిధంగా కష్టపడి బ్రతుకుతున్నారు. అయితే సముద్రంలో విత్తనాలు వేయనక్కర్లేదు. చేపలు పట్టుకుని బ్రతకవచ్చు, కాని ఆ సముద్రాన్ని సరిగా ఉపయోగించుకోలేకపోతున్నారు, అభివృద్ధి చెందాలంటే బోలెడెన్ని అవకాశాలున్నాయి, మత్స్యకారులు చదువుసంధ్యలు లేక అభివృద్ధి చెందలేకపోతున్నారు, అన్ని ప్రాంతాలు తిరిగి వారికి సూచనలు ఇచ్చి, వారి జీవన స్థితిగతులను మెరుగుపరిచే విధానాన్ని తీసుకరావాలని, అందుకు నా సహకారం పూర్తిగా వుంటుందని బాలయోగి గారు చెప్పేవారు. వారి పార్లమెంటరీ నియోజకవర్గం అమలాపురం అయినప్పటికీ వారి నివాసం కాకినాడలో వుండేది . కాకినాడ పట్ల వారికి పూర్తి అవగాహన వుంది. ఏవిధంగా అభివృద్ధి చెంది ముందుకు వెళ్లాలనే విషయాలకు సంబంధించి మంచి సూచనలు ఇచ్చేవారు, అటువంటి మా మధ్య ఈనాడు లేకపోవడం మా జిల్లా ప్రజలందరి దురదృష్టం . రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడిన వ్యక్తి, మాకందరికీ ఆదర్శమూర్తి అయిన వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులను ఈనాడు ఆ పరిస్థితుల్లో చూస్తుంటే ఎంతో బాధగా వుంది. వారి కుటుంబాన్ని, వారి పిల్లలను ఆదుకోవాలని ముఖ్యమంత్రిగారిని కోరుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించవలసిందిగా ఆ భగవంతున్ని కోరుకుంటూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈతీర్మానాన్ని మనస్పూర్తిగా బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. అనంతలక్ష్మి(సంపర)ః అధ్యక్షా, బాలయోగి గారి మరణం వల్ల మా జిల్లాకు తీరని నష్టం వాటిల్లింది. బాలయోగి గారు మన రాష్ట్రానికి ఎంతో చేశారు. వారు ఎంతోమంది పేదలకు తనవంతు సహకారాన్ని అందించారు. అయితే ఈనాడు వారి కుటుంబం పేదరికాన్ని అధిగమించలేదు. కాబట్టి వారి భార్యా పిల్లలకు చేయూతను, సహకారాన్ని అందించి, ఆ కుటుంబానికి మంచి భవిష్యత్తు వుండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుకుంటూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ . ఇంద్రకరణ్ రెడ్డి(నిర్మల్)ః అధ్యక్షా, జి.ఎం.సి. బాలయోగి గారు నిన్న హెలికాప్టర్ ద్వారా ప్రమాదానికి గురై చనిపోవడం రాష్ట్రానికి ఎంతో తీరని లోటని నేను భావిస్తున్నాను. వారు 1987లో జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా పని చేశారు. అదే విధంగా పార్లమెంటులో మాతోబాటు అయిదు సంవత్సరాలు లోక్‌సభ సభ్యునిగా వారున్నారు. ఎంతో హూందాగా వుంటూ, ఎవరి మనస్సు నొప్పించకుండా అందరితో కలిసి మెలిసి సోదర భావంతో వుంటూ , 12వ లోక్‌సభ స్పీకర్‌గా, అదే విధంగా 13వ లోక్‌సభ స్పీకర్‌గా కూడా ఎన్నికైన తర్వాత ఎన్నోసార్లు నాకు ఫోన్ చేసి మాట్లాడడం, ఢిల్లీ వెళ్లినపుడు ఎ.పి. భవన్‌లో వుంటే ఫోన్ చేసి పిలిపించుకుని మరిమరీ మాట్లాడి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల గురించి వారు అడిగేవారు. ఒక దళితుడిగా ఎంతో ఉన్నత శిఖరాలను అధిరోహించి స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన వ్యక్తి బాలయోగి గారు. అందరితో కలిసిపోతూ, అంత పెద్ద సభను కూడా ఎంతో హూందాగా నడిపించిన వ్యక్తిగా వారు పేరు తెచ్చుకోవడం జరిగింది. లోక్‌సభలో వారు, మేము ప్రక్కప్రక్కన కూర్చున్నపుడు ఎన్నో సందర్భాలలో మేము హిందీ మాట్లాడినపుడు, తెలంగాణా ప్రాంతం వారు హిందీ బాగా మాట్లాడతారు, హిందీ రాకపోవడం వల్ల ఇబ్బందిగా వుందని వారు ప్రస్తావించడం జరిగింది. దాదాపు పది సంవత్సరాల కాలంలో వారితో ఎన్నో సందర్భాలలో కలిసి వుండడం జరిగింది. కాని ఈనాడు ఆయన మన మధ్యలో లేకపోవడంతో మన రాష్ట్రానికి, దేశానికి చాలా నష్టం

జరిగింది. దీనికి నేను ఎంతో విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుతూ ముగిస్తున్నాను.
ఉ. 11.30

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగామ)ః అధ్యక్షా, మరణం సాధారణంగా విచారం కలిగిస్తుంది. అందులో తెలిసిన వారయితే ఇంకా ఎక్కువ విచారం కలిగిస్తుంది. కానీ మనమందరం విశ్వసించేది, నమ్మేది ఆచరణలో నూటికి నూరు పాళ్లు కావాలని కోరేది ప్రజాస్వామ్య వ్యవస్థ, ప్రజాస్వామ్య పద్ధతులు. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థకు పెద్ద పీట మన లోక్‌సభ. చిన్న వయసులోనే లోక్‌సభ అధ్యక్ష స్థానం వరకూ అంచెలంచెలుగా ఎదిగి వచ్చి, ఈ రకంగా అకాల మరణానికి గురి కావడం అత్యంత విషాదకరమైన విషయం. అందులో ఆ కుటుంబానికి అత్యంత విషాద భరితం. ప్రత్యక్షంగా నాకు బాలయోగి గారితో ఎక్కువగా సాన్నిహిత్యం లేదు. కలుసకుని చర్చించే అవకాశాలు రాలేదు, కేవలం ఒక్కసారి తప్ప. గత సంవత్సరం డా. టి.వి. నారాయణగారి 75వ జన్మదిన వేడుకల సందర్భంలో వారి మంచితనం, స్వభావం, వారి సరళి అర్థం చేసుకునే అవకాశం దొరికింది. ఎందుకు చెబుతున్నాను అంటే ప్రత్యక్షంగా నాకు ఎక్కువ సమయం వారితో గడిపే అవకాశం లేకపోయినా, వీడ్కోలు సందర్భంలో అప్యాయంగా పలకరిస్తూ, '' బ్రదర్ ఢిల్లీ వస్తూ ఉంటారా, వస్తే తప్పకుండా రండి, కలుసుకుందాము'' అంటూ అత్యంత ప్రేమతో చెప్పిన విషయం మరచిపోలేనిది. ఇక్కడ ఒక విషయం మీద మన దృష్టి సారించాలి. బడుగు వర్గాల వారికి అవకాశాలు ఇస్తే అత్యున్నత స్థానానికి ఎదుగుతారు అని, ఆ స్థానాలలో ఎవరికీ తీసిపోని విధంగా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహిస్తారనే దానికి బాలయోగిగారి రాజకీయ జీవితం నిదర్శనం. ఇది మనందరికీ స్ఫూర్తిదాయకం కావాలి. ఆచరణలో పునాదులు వేసే కార్యక్రమం కావాలని కోరుతూ, వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలుగచేయాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తపరుస్తున్నాను.

శ్రీ ఎన్. శివప్రసాద్(సత్యవేడు)ః మేడమ్ స్పీకర్, స్వతంత్ర్య భారత దేశ పార్లమెంటరీ చరిత్రలోనే తొలిసారిగా జరిగిన అద్భుతం, ఒక దళితుడు స్పీకర్ కావడం. అనతి కాలంలోనే అందరినీ ఆశ్చర్యపరచి, ప్రపంచ మేధావిగా ఆయన గుర్తించబడ్డారు. ముఖంలో ఎప్పుడూ చిరునవ్వు నిండి ఉండి, ఆప్యాయత, అనురాగం పలకరింపులో మూర్తీభవించిన మంచితనం, ఇవన్నీ కలబోసిన సమగ్ర రూపమే బాలయోగిగారు. ఒక దళిత శిఖరం కూలిపోయింది. '' అన్నా, ఎప్పుడూ కష్టపడుతూ, తిరుగుతూ ఉంటారు, మీకు విశ్రాంతి ఎప్పుడు'' అని అడిగితే ''తమ్ముడూ నాకు ప్రయాణంలోనే విశ్రాంతి'' అని చెప్పిన వ్యక్తి. ఆయన నిర్యాణం కూడా ప్రయాణంలోనే, కష్టపడుతూ జరిగిందని తెలిసిన రోజు ఈ జాతి ఎంతో ఉద్వేగానికి గురి అయిందని మననం చేసుకున్నాము. బాలయోగి అని ఎందుకు పేరు పెట్టారో తెలియదు కానీ చిన్న వయసులోనే యోగస్థానానికి చేరుకుంటారని తల్లిదండ్రులకు తెలిసే పెట్టారో, తెలియక పెట్టారో తెలియదు. ఎందుకంటే ఆయన జీవితంలో అనేక శుభాలు ముందుగానే జరిగిపోయాయి. ఆఖరికి ఈ నిష్క్రమణ, దుర్మరణం కూడా అనుకోకుండా అకస్మాత్తుగా ముందుగానే జరిగిపోయింది. ఇది విషాదభరితమైన సంఘటన. ప్రతి నెలా ఆయన తిరుమలకు వెళ్లేవారు. తమిళనాడులో మేల్‌మర్వత్తూర్ అమ్మ వద్ద కొలువుతీరేవారు. శిరిడీ బాబా గారి ఫొటో ఎప్పుడూ జేబులో పెట్టుకునేవారు. ఏ దేవుడూ, ఏ దేవతా కూడా కరుణించి కాపాడలేకపోయారు. ఉన్నట్టుండి నేను రాజకీయాలలోకి రావడానికి టికెట్ తీసుకున్న తరువాత ఉద్యోగానికి రాజీనామా చేసి, డెఫినెట్‌గా గెలుస్తాను అనుకున్న సీటులో, అతి తక్కువ తేడాతో ఓడిపోయాను. ఏమీ పాలుపోని పరిస్థితులలో ఉంటే ఆయన ఒకటే మాట చెప్పారు. '' నాయకుడిని నమ్ముకో, చెప్పింది చెయ్యి, జరగవలసింది అదే జరుగుతుంది'' అని నన్ను ముందుకు నడిపించిన వ్యక్తి. లేకపోతే రాజకీయాలకు భయపడి పారిపోయి ఉండేవాడినేమో నాకు తెలియదు. నా వంటి వ్యక్తులకు ఆదర్శప్రాయమైన వ్యక్తి ఆయన లేకపోవడం బాధాకరంగా ఉంది. ఈ అత్యున్నత వేదిక మీద వారి సంతాప తీర్మానాన్ని బలపరిచే దురదృష్టం కలగడం, ప్రత్యేకంగా దీనావస్థలో దళిత జాతి కూరుకుపోయి ఉన్న సందర్భంలో తీర్మానాన్ని బలపరచవలసి రావడం దురదృష్టకరం. వారి

ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, దళిత జాతిని కాపాడే దిశగా అందరూ ఆలోచిస్తారని ఆశిస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. నర్సింహులు(ఆలేరు)ః అధ్యక్షా, చాలా బాధా కరం. నిన్న ఆదివారం ఉదయం గం. 9, 9.15 గంటల మధ్యన మా ఇంటి నుంచి భువనగిరికి పోతుండగా ఇంటి నుంచి సెల్‌ఫోన్‌లో చెప్పారు, బాలయోగిగారు మరణించినట్లు టీ.వీలో వస్తోందని చెప్పారు. వెంటనే కారును వెనక్కి మళ్లించి, ఇంటికి వచ్చాను. ఎన్నో కష్టాలు, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని, ప్రజలకు, దళితులకు సేవ చెయ్యాలని, అట్టడుగు వర్గాల పక్షాన నిలబడి, వారి వాయిస్‌ను అసెంబ్లీలో, పార్లమెంట్‌లో వినిపించడానికి పని చెయ్యాలని తపనతో పైకి వచ్చిన సోదరులలో బాలయోగి గారు. వీరు గత 20 సంవత్సరాలుగా ఒక దళిత వ్యక్తిగా, ఈ మధ్య కాలంలో గల రాజకీయ సంబంధాలు కలిగిన ఒక టీమ్ ఆఫ్ ది పీపుల్ – బడుగు వర్గాలకు సంబంధించిన వారిలో బాలయోగిగారు ముందుకు సాగుతూ ఉన్నారు. నేనూ, వారు అప్పట్లో జిల్లా పరిషత్ ఛైర్మన్లుగా ఉండగా, ఆయన హైదరాబాద్‌కు వచ్చినప్పుడల్లా నాతో మాట్లాడి వెళ్లేవారు. అంతే కాదు. ఆయన స్పీకర్ అయిన తరువాత నేను ఫోన్ చేసి ఒకటే చెప్పాను. ఇద్దరం సోదరా, సోదరా అని మాట్లాడుకునే సాంప్రదాయం మాది. నేను వారితో అన్నాను. '' ముఖ్యమంత్రిగారు ఎంతో దయతో మీకు ఈ స్థానం ఇచ్చారు. ఈ పదవులు అందరికీ రావు, మీకు వచ్చింది, ఈ గౌరవం మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు, దళితులకు సంబంధించినది, మన యొక్క శక్తియుక్తులను నిరూపించుకోవలసిన అవసరం ఉంది'' అని అంటే, ''తప్పకుండా నిలబెట్టుకుని తీరుతాను'' అని చెప్పారు. నేను ఈ సభలో ఎప్పుడు మాట్లాడినా నాకు ఫోన్ వచ్చేది. '' నువ్వు గట్టిగా నిలబడ్డావు, అయిదు సార్లు గెలిచి వచ్చావంటే నీవు చేస్తున్న కృషే అందుకు నిదర్శనం, మేము నీ పక్షాన ఉన్నాము'' అని చెప్పిన సోదరుడు ఇప్పుడు లేకపోవడం బాధాకరం. ప్రజాస్వామ్యానికి మూలస్థంభమైన పార్లమెంటులో మహా నాయకులు ఎందరో ఆ సభలో ఉన్నారు. వారందరినీ మెప్పించి, దేశ ప్రజలకు, దళితులకు ఆదర్శప్రాయంగా నిలచి, కులం కంటే గుణం గొప్పది అనిపించుకున్న వ్యక్తి బాలయోగి. ఎన్నో త్యాగాలు చేస్తే తప్ప ఏ పనీ సాధించలేము కనుక స్వంత విషయాలను కూడా మరచి, ప్రజా సేవలోనే ముందుకు సాగాలి అని ముందుకు సాగిన వ్యక్తి బాలయోగి.

ఉ 11.40

వాస్తవంగా అటువంటి వ్యక్తి, ఇంత పైకి వచ్చిన వ్యక్తి ఈనాడు లేకపోవడం తో ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు భారతదేశ దళితులంతా ఎంతో బాధపడుతున్నారు అని మీకు తెలియజేస్తున్నాను. నేను నిన్న ఉదయం నుంచి అక్కడే ఉన్నాను. ఎంతోమంది ఈ రాష్ట్రానికి సంబంధించిన దళిత నేతలు వచ్చి ప్రతి ఒక్కరు కన్నీళ్లు కార్చి వెళ్లారు తప్ప మరొకటి కాదు. అదే రకంగా ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ ఎంతో బాధతో దుఃఖిస్తూ కనిపించారు. అదే విధంగా ఈ సభలో స్పీకర్‌గా మీరు లోకసభలో స్పీకర్‌గా వారు ఉన్నారు. నిజంగా మా జాతికి ఇంతకంటే కావలసింది ఏముంది అని సంతోషంగా ఉన్న తరుణంలో ఈ దురదృష్టకరమైన పరిణామం రావడం భరించలేని బాధ గా ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వారం రోజుల క్రితం బాలయోగి గారి ఇంటికి వెళ్లినప్పుడు ఏమి సోదరా మన వాళ్లు ఏమంటున్నారు అంటే – అక్కడ ప్రైమ్ మినిస్టర్ గారి ఫోటో, రాష్ట్రపతి గారి ఫోటో పక్కన బాలయోగి గారి ఫోటో ఉంది. బాలయోగి గారు ముందుకు సాగుతుంటే ఆ ఫోటోస్ చూపించి ఇంతకంటే గర్వకారణం ఈ భారత దేశంలో ఏమీ లేదు. ఆ ఫోటోలే నిదర్శనం ఇది చాలు అని ఆంధ్రదేశ దళితులు అనుకుంటున్నారని చెప్పినప్పుడు సోదరా అని కౌగిలించుకున్న విషయం కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈనాడు జాతి గర్వించే విధంగా, సోదరుడు తన జీవితాన్ని గడిపారు. ఒక నమ్మకంతో అంతటి స్థానాన్ని వారికి కల్పించారు. ఇవ్వాళ అందరమూ చేయగలిగే పరిస్థితిలో ఉన్నా పదవులు ఇవ్వగలిగే వారు కావాలి. ఒక స్థానం కల్పించి ముందుకు నడిపించ గలిగే నాయకుడు కావాలి. ఆ స్థాయి వరకు ఎదగడానికి అవకాశాలు ఉన్నా ఇవ్వగలిగిన మనస్తత్వం కల ముఖ్యమంత్రి గారు వారికి ఉన్నత స్థాయిని కల్పించడం జరిగింది. వారికి అంత చక్కటి అవకాశం కలిగించినప్పుడు వారు దానికి న్యాయం

చేసినందున ఈనాడు ఇంతమంది కన్నీరు కార్చి వారికి నివాళులర్పిస్తున్నారు. ఇంతకంటే గర్వకారణం మరొకటి లేదు. అందరము చనిపోతాము. పుట్టిన ప్రతి వారు చనిపోక తప్పదు. కాని ఇక్కడ దేవుడు కూడా ఈర్ష్య పడ్డాడా అనుకుంటున్నాను. ఏ పాపం చేశామో కాని ఏదో విధంగా విధి మమ్ములను బలి తీసుకుంటున్నది అని చెప్పడానికి ఇది ఒక నిదర్శనం. వారి కుటుంబం ఎంతో బాధలో ఉంది. ముగ్గురు ఆడపిల్లలు. ఒక అబ్బాయి. వారు ఎంతో పేదరికం నుంచి వచ్చిన వ్యక్తి. వారికి ఏ విధంగా సహాయం చేయాలో ఎంతవరకు చేయాలో జాలి కలిగిన ముఖ్యమంత్రి గారికి చెప్పనక్కర్లేదు. ఇవ్వాళ ఒక మాట చెప్పాలంటే ఎంతో దురదృష్టకరమైన సంఘటన. ఈ రాష్ట్రానికి ఎంతో పేరు తెచ్చిన, దళిత కులంలో పుట్టిన వ్యక్తి. ఈ భారత దేశానికే వన్నె తెచ్చారు. కాబట్టి నేను ప్రతి పక్షాల వారినందరినీ కోరుతున్నాను. రేపు వారి భార్య గారు పోటీ చేస్తే పోటీ పెట్టకుండా యునానిమస్‌గా ఎలక్టు చేసుకునే విధంగా ఉంటే మంచిదని మరొకసారి ఈ సందర్భంగా నేను కోరుతున్నాను. ఇది కేవలం రిక్వెస్టు. దళిత శాసన సభ్యునిగా కోరుతున్నాను. మొన్న రాగ్యానాయక్ గారు చనిపోయినప్పుడు సభలో ఒక మంచి సాంప్రదాయాన్ని నెలకొల్పారు. నిజంగా ఆనందపడ్డాను. నాలాటి వాడికి ఏమీ లేకపోయినా ఇది సంతోషకరమైన వాతావరణం. నేను ఒక్కడినే కాదు. దళిత వర్గం, గిరిజన వర్గం సంతోషించే విషయం. బాలయోగి గారి భార్య రేపు ఎమ్‌పిగా నిలబడితే ప్రతిపక్షాల వారు పోటీ నిలబెట్ట కుండా యునానిమస్‌గా చేయగలిగితే ఈ అసెంబ్లీకి, భారతదేశానికి ఒక మంచి సంప్రదాయాన్ని ఇచ్చినట్లు అవుతుంది. అటువంటి సంప్రదాయం నెలకొల్పడానికి ప్రతిపక్ష నేత రాజశేఖర రెడ్డి గారు, సభలో ఉన్నటువంటి
వ్యక్తులు ముందుకు వస్తారనే ఆశ నాకు ఉంది. పదవులు ఎల్లకాలం ఉండవు. కానీ మనం నిలబెట్టిన సంప్రదాయం ఎల్లకాలం ఉంటుంది. చరిత్రలో నిలుస్తుంది. ఈ సభను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి. భావి తరాల వారికి మార్గదర్శకంగా ముందుకు సాగాలి అని మరొకసారి కోరుకుంటున్నాను. ఇంతకు ముందు ఎంతో మంది చెప్పారు. వారి పేరు మీద ఒక పార్క్ గాని లేదంటే అందరూ సంతోషపడే విధంగా ఎప్పుడూ జ్ఞాపకం ఉంచుకునే విధంగా ఏదైనా చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి గారికి అన్నీ తెలుసు. వేరే చెప్పాలని కాదు. ఇటువంటి కార్యక్రమాలు చేసి దళిత సోదరులందరికీ – ఈ రాష్ట్రంలో ఎంతోమంది బాధపడుతున్నారు వారికి సంతోషం కలిగించాలని, వారు ఏదైతే కోల్పోయామని చెబుతున్నారో వారి పేరు అందరికీ జ్ఞాపకం ఉండే పద్ధతిలో చర్యలు ఉండాలని మరొకసారికోరుకుంటున్నాను. మరీ మరీ కోరేది రేపు రాబోయే కాలంలో దళిత జాతులలో పేద వర్గాలకు అవకాశాలు ఇచ్చి ముందుకు సాగేట్లు ముఖ్యమంత్రి, ఇతర వ్యక్తులు అందరూ సహకరించాలని మరొకసారి ఈ సందర్భంగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. మారప్ప (ఆలూరు):– అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. గౌరవనీయులైన బాలయోగి గారు మరణించారన్న వార్తను జీర్ణించుకోలేకపోయాను. దళిత వర్గ ఆశాజ్యోతి. అతి తక్కువ సమయంలో బడుగు బలహీన వర్గాలకు ఆశాకిరణంగా ఉంటున్న తరుణంలో ఇలాంటి సంఘటన జరగడం, అకాల మరణం రావడం చాలా బాధాకరం. దళిత వర్గానికి ప్రతిరూపంగా నేను ఉన్నాను అని మనో ధైర్యం కల్పిస్తున్న తరుణంలో ఇలా జరిగింది. ఒకనాడు బాబా సాహెబ్ అంబేడ్కర్ చేసినటువంటి ఆశయాలకు, నిర్ణయాలకు భావాలకు ఒక చట్టబద్ధత కల్పిస్తూ పేద, బలహీన, బడుగు వర్గాలకు చట్టసభలలో న్యాయం జరగాలని అంబేడ్కర్ ఐడియాలజీని స్ఫూర్తిగా తీసుకున్న వ్యక్తి. మా ప్రతిపక్ష సిఎల్‌పి నాయకులు మాట్లాడిన విధంగా జీవితం అంకెల గారడీనో మరేమో గాని అక్టోబర్‌లో చనిపోయిన వ్యక్తులు చాలా విలువైన వ్యక్తులు. బాలయోగి గాని, కర్మయోగి గాని, మర్మయోగి కాని ఇలాంటి మహానుభావుల పేర్లు పెడుతూనే అకాల మరణం వస్తుందనే బాధ ఉంది. ఒక అకౌంటబిలిటీగా, బాధ్యతగా, వారు అంకిత భావంతో పేద ప్రజలకు పని చేయాలనే ఉద్దేశ్యంతో పోతున్న తరుణంలో ఇలా జరగడం దురదృష్టకరం. ఇలాంటి వ్యక్తులు మహానుభావులు, మేధా సంపత్తి కలిగిన వ్యక్తులు దశదిశలు నిర్ణయించే వ్యక్తులు పుట్టడమే అరుదు. వారు అకాల మరణంతో పోవడం చాలా దురదృష్టకరం. పదవులు తాత్కాలికం, మనం చేసే పనులు శాశ్వతం అని గ్రహించిన బాధ్యత గల వ్యక్తి. లౌకికం గల వ్యక్తి. యోగ్యుడుగా, యోగిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. ఆయన గురించి చెప్పాలంటే " మహానుభావులు ఎక్కడ పుట్టినా చరిత్ర చెబుతుంది. నీచుడు ఎక్కడ పుట్టినా ఆ ప్రాంతం చెబుతుంది. మల్లెపూవు ఎక్కడున్నా దాని పరిమళం చెబుతుంది. ఆ పరిమళమే ప్రియతమ బాలయోగి". నేను గతంలో ఒకసారి

అసెంబ్లీ నుంచి ఎస్సి వెల్ఫేర్ కమిటీ తరఫున ఢిల్లీకి వెళ్లినప్పుడు సాదా సీదా జనానికికూడా స్వాగతం పలికి మమ్ములను ఎంతో ఆప్యాయంగా మా కమిటీని రిసీవ్ చేసుకున్నారు. మళ్లీ మీరు భోజనం చేసి వెళ్లాలి అని ఎంతో అభిమానంతో చూశారు. ఆ స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన వ్యక్తి. ఒక శక్తిగా, ఒక యుక్తితో, భక్తితో, ముక్తితో పని చేయగలిగే సామర్థ్యం కలిగిన వ్యక్తి నిజంగా ఉండడం చాలా అదృష్టం.

'' ఆయన బాలయోగి, కాలేదు ఎన్నడూ భోగి.
నిలిచాడు ప్రజలలో బాలయోగిగా,
ఉంటాడు చిరస్థాయిగా ప్రజల హృదయాలలో బాధ్యతగల వ్యక్తిగా,
లౌకికం కలిగిన వ్యక్తిగా, యోగ్యుడుగా భారత చరిత్ర ఉన్నంతవరకు,
సూర్య చంద్రులు ఉన్నంత వరకు చిరస్థాయిగా ఉంటాడు బాలయోగిగా ''

అని ఆరోజున ఆశు కవిత్వం టైపులో నేను చెబితే అక్కడి మెంబర్స్ చాలా సంతోషపడ్డారు. ఆయన చేసిన పనులు శాశ్వతంగా ఉండాలనే భావంతో ఆయన పేరు మీద మా నాయకుడు సూచించిన సూచనలు పాటించాలి. ఆయన కుటుంబ సభ్యులు ఎవరూ కూడా పైకి రాలేదు. ముగ్గురు ఆడపిల్లలు. ఒక చిన్న అబ్బాయి. వారి బాధ చూస్తుంటే ఏ ఒక్కరికీ ఇది జరగకూడదు. దళితులు ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న తరుణంలో గతంలో రాగ్యానాయక్ గారు, ఈ రోజున బాలయోగి గారు. వారి పిల్లల బాధ్యత ఏమిటి? దళిత వర్గాలలో మేధా సంపత్తి కలిగిన వ్యక్తులు పుట్టడమే అరుదు. ఒకనాడు అంబేద్కర్, దామోదరం సంజీవయ్య, బాబూ జగ్‌జీవన్‌రామ్. ఈరోజు ఆ కోవకు చెందిన అత్యున్నత పదవిని పొందిన వ్యక్తి బాలయోగి. వారు చనిపోవడం మా దళితులకే తీరని లోటు. మాకు ఇంకెవరున్నారు? మాకు ఎవరు గాడ్‌ఫాదర్. మా లైఫ్ ఏమిటి? అని అన్ని పేద వర్గాలు ఆంధ్ర రాష్ట్రంలో ఆ దిశగా ఆలోచించే పరిస్థితి ఏర్పడింది. ఆ స్థానాన్ని భర్తీ చేయాలంటే దళితులకు మీరు భయపడవద్దు, మేము ఉన్నాము స్ఫూర్తిగా మేము ఉంటాము అని చెప్పడానికి అదే స్థానంలో ఒక దళితుడిని స్పీకర్‌గా నియమించే ఒక మంచి సంప్రదాయాన్ని నిలబెట్టాలని కోరుతున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తున్నాను.

ఉ. 11-50

'బా' అంటే బాధ్యత, 'ల' అంటే లౌకికం, 'యో' అంటే యోగ్యుడుగా, యోగిగా జీవించిన వ్యక్తిని బాలయోగిగా ప్రతి హృదయాలలో చిరస్థాయిగా నిలిచే ఆయన ఆశయాలు సూచనలు రాజ్యాంగ రీతిగా పేద, బడుగు, బలహీన వర్గాలకు 15 శాతం నిధులైతేనేమి, బ్యాక్‌లాగ్ పోస్టులైతేనేమి, ఆయన సూచించిన సూత్రాలను తూచా తప్పకుండా పాటించి పేద వర్గాలు ఆయన నామము స్మరించుకునే విధంగా ఆయన రూపాన్ని ప్రతి రూపంగా చూసుకునే విధంగా చేయిలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డి:- అధ్యక్షా, అందరికి ఆత్మీయుడు, ప్రతి ఒక్కరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి బాలయెగిగారు ఇక లేరని అంటే అందరం బాధపడ్డాము. ముఖ్యంగా నాకు ఆయనతో సన్నిహిత సంబంధం వున్నది. 1990వ సంవత్సరములోనే రాయచోటి బై ఎలక్షన్స్ సందర్భంలో అందరితో బాటు బాలయోగిగారు, మేము, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలం కడప జిల్లా రాజకీయాలు చూసి ఆ రోజు ఎంతో ఆవేదన చెందిన పరిస్థితులు వున్నాయి. మరల 11 సంవత్సరాల తరువాత ఆ సిందుపల్లి గ్రామంలోని రవీంద్రారెడ్డిగారు, ఆదినారాయణరెడ్డిగారు ఎలా వున్నారని వారిని గుర్తు పెట్టుకుని అడిగిన సంఘటనలు వున్నాయి. ఈనాడు యానాం-ఎదుర్లంక బ్రిడ్జ్ ఫౌండేషన్ వేసి మరల తిరిగి ఆ బ్రిడ్జ్ పని చేయకుంటే ఎన్నికలలో నేను పోటీ చేయనని చెప్పారు. ఇది 135కోట్ల రూపాయల బ్రిడ్జ్. ఒక నియోజక వర్గంలో ఒకే దానికి ఇంత ఖర్చు పెట్టడం కష్టమనే ఆలోచనతో వున్నప్పుడు నేను ఆర్ అండ్ బి మినిస్టర్‌గా ఎక్కడ వున్నా వెస్ట్ గోదావరి ఇన్‌ఛార్జ్ నియోజకవర్గంలో వున్నా, హైదరాబాద్‌లో వున్నా

ఎక్కడున్నా తెల్లవారితే 7 గంటలకంతా ఫోను వచ్చిందంటే అది బాలయోగిగారి ఫోను. ఆ బ్రిడ్జ్ కావాలి, ఎలా చేద్దాము, మనం ఒకసారి మాట్లాడుకుని దానిని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాలని వారు హైదరాబాద్‌కు వచ్చినప్పుడంతా వారి ఇంటిలోనే ఇంజనీరింగ్ శాఖ సెక్రటరీలందరితో సమావేశం ఏర్పాటు చేసి దాని మీద చర్చ చేసే వారు. చివరకు మన ప్రభుత్వ పరంగా ఇవ్వలేక పోయినా బి.ఒ.టి. ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రెండు, మూడు సార్లు టెండర్లు పిలిచి దానిని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు వెళ్లారు. ఢిల్లీలో గెయిల్, అదే విధంగా ఒ.ఎన్.జి.సి. పాండిచ్చేరి గవర్నమెంట్ అందరిని ఒప్పించి అనేక పర్యాయాలు మేమంతా ఢిల్లీలో ఆయన ఛేంబర్‌ల్లో కూర్చుని వాళ్లందరిని రమ్మని చెప్పి అదే విధంగా ముఖ్యమంత్రిగారి ఇంటి దగ్గర అనేక పర్యాయాలు అందరితో? సమావేశాలు ఏర్పాటు చేసి ఆ బ్రిడ్జీని ఎంతో ప్రతిష్టాకరంగా తీసుకున్నారు ఆయన . అందులో మేమందరమూ సహాయం చేశామనే భావనతో అనేక పర్యాయాలు వారి జిల్లాకు రమ్మని చెప్పారు. గతంలో పదిహేను రోజుల క్రితం నన్ను పిలిచారు. అప్పుడు నేను ఆర్ అండ్ బి మినిస్టర్‌ను కాదు కాబట్టి, ఆర్ అండ్ బి మినిస్టర్ మీ జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్ తుమ్మల నాగేశ్వరరావు గారున్నారంటే, లేదు నీవు రావాల్సిందే, నీవు వస్తున్నావని చెప్పి బలవంతంగా తీసుకుని ఆ బ్రిడ్జీ దగ్గరకు పోయి గ్రడ్డర్స్ ప్రతి కణం దగ్గర పైకి చూపించి, కన్‌స్ట్రక్షన్ అయిపోయిన తర్వాత చూస్తే మీకు ఏమి తెలుస్తుంది, ఇప్పుడే వచ్చి చూడాలన్నారు. అధికారులందరినీ సమావేశపరిచి ఆ మీటింగులో కూడా ఇది ఎవరు కాదన్నా, ఎవరు అవునన్నా దీన్ని బాలయోగి బ్రిడ్జి అని మేము చెబితే, లేదు ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిగారు వస్తారు, ఆ పేరును ముఖ్యమంత్రిగారే నిర్ణయిస్తారని ఆరోజు చెప్పడం జరిగింది. ఇప్పుడు గౌరవ ప్రతిపక్షనాయకులు ఆ పేరు పెట్టమని అనడం, రేపు ముఖ్యమంత్రిగారు ప్రారంభోత్సవ సమయంలో ఆ పేరు పెట్టవలసిన పరిస్థితి రావడం, ఆరోజు ఆయన ఆవిధంగా చెప్పడం అందరికీ చాలా బాధాకరమైన విషయం . వారి కుటుంబ సభ్యులకు, భారతదేశానికి, రాష్ట్రానికి ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి ఇది తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. బాబూమోహన్(అందోల్)ః అధ్యక్షా, గంటి మోహన చంద్ర బాలయోగి గారి ఆకస్మిక మృతి పట్ల నేను తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నాను. వారి ఆకస్మిక మరణం దళిత జాతికే కాదు, యావత్ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు, భారతదేశానికి తీరని లోటని మనవి చేస్తున్నాను. గౌరవనీయులు, పూజ్యులు యన్.టి. రామారావుగారు తెలుగుదేశం పార్టీ పెట్టినపుడు బాగా చదువుకున్న ఎందరో యువకులు లాయర్లు, డాక్టర్లు, ఇంజినీర్లు తదితర విద్యావంతులందరూ తెలుగుదేశం పార్టీలో చేరుతున్న రోజుల్లో బాలయోగి గారు లాయర్‌గా ప్రాక్టీసు చేస్తూ తెలుగుదేశం పార్టీలో ఒక కార్యకర్తగా చేరి, యన్‌టిఆర్ గారి మన్ననలు పొంది కోఆపరేటివ్ బ్యాంక్ వైస్ ఛైర్మన్‌గా , అలాగే జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా ఆ తర్వాత ఎంఎల్ఏ గా ఎన్నికై చంద్రబాబు నాయుడి గారి ఆశీర్వాదంతో మంత్రివర్యులుగా ఆ తర్వాత ఎం .పి. గా మరి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటి దళిత వ్యక్తిగా లోక్‌సభ స్పీకర్ స్థానాన్ని అలంకరించిన మహోన్నత వ్యక్తిగా బాలయోగి గారు ఉన్నత శిఖరాలు అందుకోగలిగారు. వారి నియోజకవర్గం చుట్టూ మత్స్యకారుల పల్లెలు చాలా వుంటాయి. ఎటు చూసినా రోడ్లు, దారులుండవు . కనీసం త్రాగడానికి మంచి నీరు కూడా వుండదు, అలాంటి వారికి అన్ని వసతులు ఏర్పరిచారు. వంతెనలు కట్టారు. కొన్నికొన్ని గ్రామాలకు నీళ్లలోనో, బురదలోనో నడిచి వెళ్లాలి. అలాంటి వాటికి కూడా వారు దార్లు వేయించారు, బ్రిడ్జీలు కట్టారు. కాని వారు మొట్టమొదటి సారి ఎంపి అయిన దగ్గర నుంచీ కూడా, అసలు రాజకీయాలలోకి వచ్చినప్పటి నుంచీ కూడా వారికి తీరని కోరిక ఎదుర్లంక – యానాం బ్రిడ్జి . దానిని ఎట్టకేలకు వారు సాధించారు. వారు ఎన్నోసార్లు చెబుతూ వుండేవారు. బాబూమోహన్‌గారూ, మీరు ఒకసారి బ్రిడ్జీ చూడండి ఎలా పనులు జరుగుతున్నాయో చూడమని చాలాసార్లు చెప్పారు. నేను చాలాసార్లు వారితో మాట్లాడాను. నేను వెళ్లి చూసి చాలా ఆనందించాను. ఎందుకంటే యానాం నుంచి బ్రిడ్జీ దాటగానే ఎదుర్లంక వుంటుంది. అది వారి స్వగ్రామం . అక్కడే పుట్టి, పెరిగి మొదటి తరగతి నుంచీ చదువుకుని ఉన్నత విద్యావంతులై, ఉన్నత స్థానాలను అధిరోహించారు. కనుక వారి చిరకాల వాంఛ అది. తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేసేదేమంటే, త్వరగా ఆ బ్రిడ్జీ చేయించి, దానికి తప్పనిసరిగా బాలయోగి గారి పెడితే వారి ఆత్మ శాంతిస్తుంది. వారు చాలా ఆనందిస్తారు. వారి కోరిక తీరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. బాలయోగి గారు తెలుగుదేశం పార్టీలో చేరిన దగ్గర నుంచి కూడా వారు ఏ పదవిలో వున్నా కూడా ఎల్‌కెజీ బాయ్ లాగా ఎవ్వరు

కన్పించినా నవ్వుతూ, ఎంతో ఆప్యాయంగా పలకరించే వారు. వారు లోక్‌సభ స్పీకర్‌గా వున్నా, ఈ ప్రాంతం నుంచి ఎవరు ఏ పని మీద ఢిల్లీ వెళ్లినా, వారిని తన సొంత వారిలాగా, వారి కుటుంబ సభ్యుల్లో ఒకరిగా ఆదరిస్తూ వారు భోంచేసి వెళ్లారా, లేదా, వారికి వసతులు సక్రమంగా వున్నాయా లేదా, వారికి అన్ని సౌకర్యాలు జరుగుతున్నాయా లేదా? అని వారి తిరుగు ప్రయాణం వరకు కూడా పట్టించుకునే వారని ప్రతి ఒక్కరూ చెబుతుంటే చాలా ఆనందం కలిగింది. వారు అంత ఉన్నత స్థానంలో వుండి కూడా ప్రతి ఒక్కరినీ నవ్వుతూ పలకరించే వారు. అలాంటి బాలయోగి గారు ఈరోజు మన మధ్యలో లేకపోవడం, మన దగ్గర నుంచి ఇంత త్వరగా వెళ్లిపోవడం దురదృష్టకరం . వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ. 12. 00

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి(రాపూరు): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. బాలయోగి గారితో నాకు యించుమించు 1977– 80 ప్రాంతం నుండి పరిచయం వుంది. మేమందరం ఆంధ్ర యూనివర్సిటీలో విద్యార్థి దశలో కలిసి వున్నాము. వారు మేమందరం లా కాలేజ్ విద్యార్థులుగా వున్నాము. అప్పట్లో వారు విద్యార్థి నాయకుడిగా ఎంతో మంచి పేరు తెచ్చుకొని, తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి విద్యార్థి సంఘాల ఎన్నికల్లో మేము కలిసి పని చేశాము. తరువాత 1987 సంవత్సరంలో బాలయోగి గారు జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ అయినాక, యిప్పటి ఆర్థికమంత్రి అప్పటి సహకార శాఖ మంత్రి అయిన రామకృష్ణుడు గారి బంగ్లాలో మొట్టమొదటిసారిగా బాలయోగిగారిని కలవడం జరిగింది. విద్యార్థి జ్ఞాపకాలను మరొకసారి ఆ సందర్భంగా గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ మధ్యకాలంలోనే ఆంధ్రా యూనివర్సిటీ స్టూడెంట్స్ అసోసియేషన్ వారు నాకు ఫోన్ చేసి '' బాలయోగి గారికి ఈ సమావేశాల తరువాత పాత విద్యార్థి అసోసియేషన్ తరఫున సన్మానం చేద్దాము '' అని కోరినప్పుడు '' మనందరం కలిసి వెళ్లి బాలయోగి గారిని ఆహ్వానిద్దాము'' అని చెప్పడం జరిగింది. వారిని సన్మానించాలని ఒక ఆలోచన చేసిన సందర్భంలో, వారి సంతాపసభలో మాట్లాడవలసి రావడం చాలా బాధాకరమైన విషయం . వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా,ఉరవళ్లు, పరవళ్లు త్రొక్కుతూ గలగల పారే గోదావరి కానీయండి, ఉగ్రరూపంతో ఉవ్వెత్తున అలలతో, కెరటాలతో గర్జించే సముద్రం కానీయండి స్థంభించిన సమయం మార్చ్ 3 ఆదివారం ఉదయం, అదే స్వర్గీయ బాలయోగి గారి మరణ సమయం అని ఈ సందర్భంగా నేను తెలియబరుస్తున్నాను అధ్యక్షా. కోస్తా ప్రాంత ప్రజల హృదయాలన్నీ ఎంత కల్లోలితమయ్యాయో, ఏవిధంగా నిర్వీర్యమై నిశ్చేష్టితులయినారో, ప్రకృతి సైతం ఎలా విలపించిందో ఈ సందర్భంగా తమ ద్వారా తెలియజేస్తున్నాను. బాలయోగిగారిలో వున్నటువంటి కొన్ని విశేష గుణాలను గురించి తలచుకున్నప్పుడు మనసు పులకరిస్తుంది. దైవ సన్నిధికి వెళ్లినప్పుడు సజ్జనులు కానీయండి, దుర్జనులు కానీయండి ఏవిధంగా పవిత్రభావంతో వుంటారో, అదే విధంగా బాలయోగిగారిని కలిసినప్పుడు, వారు పలకరించినప్పుడు వారి ఆప్యాయతకు, అభిమానానికి మనసు పులకరిస్తుంది. దేశంలోనే అత్యున్నత స్థానమైన స్థానం ప్రధానమంత్రి స్థానం . అటువంటి ప్రధానమంత్రిని సైతం నియంత్రించగలిగిన స్థానం లోక్‌సభ స్పీకర్ స్థానం . గడచిన కాలంలో లోక్‌సభ స్పీకర్‌ను ఎన్నిక చేయాలంటే కాకలుతీరిన వయోవృద్ధులను ఎన్నిక చేసేవారు. బాలయోగి గారికి సంబంధించి వారిలో వున్నటువంటి సేవానిరతి, చక్కటి ఆలోచనా విధానం, సమర్థతలను గుర్తించి మన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు ఆయనకు ఆ స్థానంలో అవకాశం కల్పించడం జరిగింది. స్పీకర్ స్థానం వల్ల వీరికి గౌరవం రావడం కాకుండా, బాలయోగి గారివల్లనే లోక్‌సభ స్పీకర్ స్థానానికి గౌరవం అబ్బే విధంగా వారు ప్రవర్తించిన విధానాన్ని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. స్వర్గీయ బాలయోగి గారు భౌతికంగా ఈనాడు మన మధ్య లేకపోయినా, ఒక సమ్మోహిత శక్తిగా, అభివృద్ధి అనే పదానికి మారుపేరుగా వారిని నేను అభివర్ణిస్తున్నాను. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి): అధ్యక్షా, బాలయోగి గారి అకాల మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నాము. ఈనాడు బాలయోగిగారు మన మధ్య లేకపోయినా, ఆయన తలపెట్టిన మంచిపనులు, అభివృద్ధి పనులు, వారి ఆశయాలు, వారి మంచితనం వీటన్నింటి గురించి చెప్పుకోవలసింది ఎంతో వుంది. నేను వారి పార్టీలో సభ్యురాలిని కాకపోయినా, వారితో వున్న కుటుంబ పరిచయం, వ్యక్తిగత పరిచయం వల్ల వారిని గురించి రెండు మాటలు చెప్పాలనుకుంటున్నాను. నాకు తెలిసినంతవరకు వారు తమ పార్టీలో అతి తక్కువ కాలంలో స్వయంకృషితో ఎంతో ఎత్తుకు ఎదిగారు. అయినప్పటికీ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వుంటూ, సమస్యల పరిష్కారానికి వారికి చేతనయిన రీతిలో స్పందిస్తూ, చేయూతనందిస్తూ వుండేవారు. వారి మరణం చాలా విషాదకరం . పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, అందరితో మంచి వ్యక్తి అనిపించుకున్న బాలయోగి గారు ఆ పేరును సంపాదించడానికి ఎంత కృషి చేసివుంటారనేది మనమందరం ఆలోచించవలసిన విషయం అధ్యక్షా. తన మాట మంచితనంతో, చిన్న, పెద్ద అనే బేధభావం లేకుండా తన పార్టీ అవునా, కాదా అనే ఆలోచన లేకుండా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించేవారు. అనతికాలంలో మంచి వ్యక్తిగా, మంచి స్పీకర్‌గా దేశమంతటా మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తి శ్రీ బాలయోగి గారు. వారు అకస్మాత్తుగా మన మధ్య నుండి వెళ్లిపోవడం బాధాకరమైన విషయం . అదృష్టం ఎలా వెన్నంటి వుంటుందో, దురదృ ష్టంకూడా మనకు తెలియకుండానే మన వెన్నంటి వుంటుంది. వారు దానికి గురి అయినారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ, మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ రోజు హౌస్ లో అందరం కూడా ఎంతో బాధతో, మూగవోయిన గొంతులతో మాట్లాడే పరిస్థితికి వచ్చాము. నిన్నటి ఈ సంఘటనను ఇప్పటికీ జీర్ణించుకోలేక పోతున్నాము. హోంశాఖా మంత్రి దేవేందర్ గౌడ్ గారు చెప్పినట్లు డెమోక్రసీలో బడుగు, బలహీనవర్గాలు కూడా ఉన్నత శిఖరాలను అధిష్టించగలుగుతారు అన్న దానికి ఉదాహరణగా బాలయోగిగారు నిలిచిపోతారు. 1987 లో జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్‌గా ప్రారంభమైన వారి రాజకీయ జీవితం లోక్‌సభ స్పీకర్‌గా ఒక ఉన్నతమైన స్థానానికి ఎదిగింది. చాలామందికి చాలా అపోహలు వున్నాయి. దళితులు, బలహీనవర్గాల వారు కొన్ని ఉన్నత పదవులకు న్యాయం చేయలేరు అనే అపోహలు వున్న కాలంలో సమర్థవంతంగా తన పదవులు నిర్వహించిన వ్యక్తి స్వర్గీయ బాలయోగి గారు అని తెలియజేసుకుంటున్నాను. జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్‌గా, మంత్రిగా, లోక్‌సభ మెంబర్‌గా, తదుపరి లోక్‌సభ స్పీకర్‌గా సమర్థవంతంగా తన పదవులను వారు నిర్వహించారు. అనేక కాంప్లికేషన్స్ వుండే స్పీకర్ పదవిని చాలా సమర్థవంతంగా వారు నిర్వహించారు. హోం శాఖ మంత్రిగారు చెప్పినట్లుగా బాలయోగిగారు లేకపోవడం ఈ దేశానికే తీరని లోటు. రాష్ట్ర ప్రజానీకం అంతా ఎంతో బాధపడుతున్నాము. ఒక కుటుంబ సభ్యుని పోగొట్టుకున్నప్పుడు ప్రతి ఒక్కరు ఎంత తపన పడతారో, ఎంత బాధపడతారో, ఆవిధంగా మనమందరం బాధపడుతున్నాము. మీ అందరికంటే కూడా నాకు వారితో చాలా సన్నిహిత సంబంధాలు వున్నాయి. 1987 నుండి యిప్పటివరకు అన్ని కార్యక్రమాలలో నా మనసును తెలుసుకొని ఎప్పటికప్పుడు ఎట్లా ముందుకుపోవాలో ఆ విధంగా పోయిన వ్యక్తి అని తెలియజేసుకుంటున్నాను. ఆ రకంగా ఎన్నో కార్యక్రమాల్లో వారు చేయూతనిచ్చారు. ఆయన నామినేషన్ వేసి యునానిమస్‌గా స్పీకర్‌గా ఎన్నుకోబడ్డారు. నేను వారు స్పీకర్ అయిన మొదటిరోజు వారిని పిలిపించి" బాలయోగిగారూ, చాలామందికి అనుమానాలు వున్నాయి. స్పీకర్ పదవి భారతదేశంలోనే అత్యున్నత పదవి. అందులోను ఒక రీజినల్ పార్టీ వారికి యిస్తారని ఎవరూ ఊహించలేరు. కానీ రీజినల్ పార్టీ నుండి మీకు స్పీకర్ పదవి వచ్చింది. దీన్ని కాపాడుకోవడం మీ బాధ్యత " అని చెప్పాను. " నేను ఏమీ చెప్పను. ఏవిధంగా చేస్తానో మీరే చూడండి " అని వారన్నారు.
మ.12.10

నాకు ఎంతో ఆనందం కలిగింది. అది నిరూపించుకున్న వ్యక్తి బాలయోగి గారు అని చెప్పి మీకు తెలియ జేసుకుంటున్నాను. అలాంటి వ్యక్తి మనకు లేకుండా పోయారు. ఇంతకు ముందు స్వామిదాసు గారు కవిత చదివినప్పుడు ఎవరైనా సరే మన అందరి మనసులను కదిలించే పరిస్థితి. నిన్నటి నుంచి చూస్తున్నాను. ఎవరు కూడా ఎక్కడ మాట్లాడినా ప్రతి

ఒక్కరూ ఎంతో బాధపడుతున్నారు. ఇవన్నీ చూస్తుంటే విధి ఏ విధంగా మన పట్ల ప్రవర్తిస్తుందో, ఎంత నిర్దాక్షిణ్యంగా ఉంటుందో దీనిని బట్టి మనకు అర్థం అవుతుందని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా శివప్రసాద్ గారు మాట్లాడుతూ ఫస్ట్ టైమ్ ఒక ఎస్సి స్పీకర్ అయినందుకు అనందపడ్డాము అన్నారు. ఫస్ట్ టైమ్ దళిత జాతికి చెందిన వారు స్పీకర్‌గా ఉంటూ చనిపోయిన వ్యక్తి కూడా వారేనని మీకు తెలియజేసుకుంటున్నాను. ఒక పక్క ఆనందపడుతున్న తరుణంలో ఈ విధంగా మధ్యలోనే చనిపోవడం జరిగింది. దానికి ఎంతో బాధ పడుతున్నాము. కొంతమంది చాలా విషయాలు మాట్లాడినప్పుడు వారి కుటుంబం గురించి చాలా మంది రిఫర్ చేశారు. చాలా బాధాకరమైన పరిస్థితి. ముగ్గురు ఆడపిల్లలు, ఒక అబ్బాయి. వారు కూడా ఇంకా చదువుకుంటున్న సందర్భం. వారికి పెద్ద దిక్కు ఆయన భార్య తప్ప పెద్ద వారు లేని పరిస్థితి. ఆ విధంగా చాలా బాధాకరమైన పరిస్థితి అని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. నేను ఇక్కడ ఆ విషయం చెప్పడం లేదు కాని ప్రభుత్వం తప్పకుండా ఆలోచించి వారి కుటుంబాన్ని ఏ విధంగా ఆదుకోవాలో ఆ విధంగా ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేసుకుంటున్నాను. అయితే ఈ రోజు ఏ స్ఫూర్తినైతే మన మధ్య వదిలిపెట్టారో దానిని మనం ఆచరించాలి. బడుగు, బలహీన వర్గాల వారిని ఏ విధంగా ఆదుకోవాలో, పేదరికాన్ని ఏ విధంగా నిర్మూలించాలో, విలువలతో కూడిన సమాజం కోసం ఏ విధంగా ముందుకు పోవాలో – అంబేద్కర్ ఏదైతే ఆశించారో దానిని తుచ తప్పకుండా వారు పాటిస్తూ ఒక స్ఫూర్తిని మనకు ఇవ్వడం జరిగింది. మమూలుగా మనం అందరమూ ఆలోచిస్తే, పదవులు వస్తూనే మనుషులు మారిపోతారు. ఆ విధంగా పదవి రాగానే మారిపోకుండా రాను రాను ఏ పదవి వచ్చినా ఇంకా సిన్సియారిటీ తప్పకుండా, క్రమశిక్షణ పెంచుకుని ఒక నిజమైన స్ఫూర్తితో ముందుకు పోవడం జరిగింది. అది మన అందరికీ ఈ రోజున మంచి స్ఫూర్తిదాయకం కావాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఇక్కడ మాట్లాడిన సభ్యులను చూశాము. వారి అనుభవాలను వారితో లింక్ చేసినప్పుడు ఆయన ప్రత్యేకించి ఏ విధంగా సమస్యల పట్ల చొరవ చూపించేవారో వివరించారు. ప్రతిపక్ష పార్టీల వారు ఢిల్లీకి వచ్చినప్పుడు ఒకసారి కనపడకపోతే ఎందుకు కనపడకుండా వెళ్లారు? ఒకసారి ఇంటికి రావచ్చు కదా, కలవవచ్చు కదా అని అనేవారంటే అంత మంచి పేరు వారు తెచ్చుకున్నారంటే వింటుంటే నాకు సంతోషం వేసిందని మీకు తెలియజేసుకుంటున్నాను. అందుకే భగవంతుడు మంచి వారిని త్వరగా తీసుకుపోతాడు అన్న దానికి ఇది ఒక నిదర్శనం. రాజేష్ పైలట్ గారు ఒక మంచి రాజకీయ డైనమిక్ లీడర్‌గా ఉంటూ యాక్టివ్‌గా ఉండేవారు. మాధవరావ్ సింధియా గారు అదే విధంగా రాజకీయాలలో ముందుకు పోతున్న పరిస్థితుల్లో వారి పైన విధి వక్రించింది. ఈరోజున ఆ స్థాయిలో బాలయోగి గారు భారత దేశమే కాకుండా, ప్రపంచం మొత్తం అప్రీషియేట్ చేసే సమయంలో ఆయన కూడా చనిపోవడం ఇవన్నీ కూడా చాలా బాధాకరమని తెలియజేసుకుంటున్నాను. ఏది ఏమైనప్పటికీ ఆ స్ఫూర్తిని మరొకసారి మనం నెమరువేసుకుని ఈ పేద ప్రజల కోసం, సమాజం కోసం ఏ విధంగా ముందుకు పోవాలో ఆ విధంగా ముందుకు పోవాలనే భావంతో మనం అందరము అంకితం కావలసిందిగా కోరుకుంటున్నాను. వారిని శాశ్వతంగా మనం గుర్తు పెట్టుకోవాలి. అంటే చనిపోయిన వ్యక్తిని తేలేము కాని ఒక్కటి మాత్రం చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఇంత చిన్న వయసులోనే ఇంత మంచి పేరు తెచ్చుకోవడం అరుదైన సంఘటన. అలాంటి స్ఫూర్తి పెంచుకోవడం కోసం, గుర్తు పెట్టుకోవడం కోసం ఈ రోజు అపోజిషన్ లీడర్స్ అందరూ చెప్పారు. యానాం ఎదుర్లంక వంతెనకు వారు ఎంతో కృషి చేశారు. దానికి బాలయోగి వారధిగా నామకరణం చేస్తామని మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను.

అదే మాదిరిగా చాలామంది చెప్పారు. ఆయన స్పోర్ట్స్‌లో చాలా యాక్టివ్‌గా ఉండేవారని. మంత్రిగా ఉంటూ చాలా ఉత్సాహం చూపించారని. అలాంటి వ్యక్తి పేరుతో – గచ్చిబౌలిలో గేమ్స్ విలేజ్ కడుతున్నాము. దానికి వీరి పేరు పెడితే బాగుంటుంది. ఈ సంవత్సరం నేషనల్ గేమ్స్ జరుపుకుంటున్నాము. ఈ నేషనల్ గేమ్స్ జరుగుతున్నప్పుడు ప్రతి ఒక్కరు మరొకసారి ఈ పేరుతో స్ఫూర్తి తెచ్చుకునే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఆ విధంగా గచ్చిబౌలి లో గేమ్స్ విలేజ్‌కు వారి పేరు పెడతాము అని మీకు తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా సెక్రటేరియట్ పక్కన పర్యాటక భవనం కడుతున్నాము. ఆ పర్యాటక భవనం పక్కన మనం స్టాట్యూ పెట్టుకునే అవకాశం ఉంటుంది. ఆ విధంగా పర్యాటక భవనం పక్కన, సెక్రటేరియట్‌కు ఎదురుగా

వస్తుంది కాబట్టి అక్కడ ఆ స్టాట్యూ పెడితే ఆ పర్యాటక భవనం బాలయోగి పర్యాటక భవనం పేరుతో ఆల్ ఇండియా లెవల్ లో అన్ని రాష్ట్రాల నుంచి సంబంధించిన ఆఫీసర్స్ వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి అది కూడా మంచి పేరు వస్తుంది.

అదే కాకుండా ఈరోజు అమలాపురంలో బాలయోగి గారు ఆ నియోజక వర్గంలో బాగా పనులు చేసి ప్రజల హృదయాలలో నిలిచారు. అలాంటి ప్లేస్‌ను బాలయోగి మెమోరియల్ క్రింద బాలయోగి పార్క్‌గా అక్కడ కూడా చేయదలచుకున్నాము. అక్కడి ప్రజలు రాజకీయాలలో ఉండే వ్యక్తులు ఏ విధంగా ప్రజాసేవ చేస్తే ప్రజలలో శాశ్వతంగా గుర్తు పెట్టుకోవచ్చో ఆ విధంగా వారికి ఒక స్ఫూర్తిని ఇవ్వాలనే ఉద్దేశ్యంతో అక్కడ ఇది తయారు చేస్తున్నాము. అదే విధంగా గవర్నమెంటాఫ్ ఇండియాతో కూడా మాట్లాడతాము. చాలా మంది శాసన సభ్యులు నాకు కొన్ని సూచనలు ఇచ్చారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో నేను మాట్లాడిన తరువాత – ఎందుకంటే ఒక సిట్టింగ్ స్పీకర్ చనిపోవడం ఫస్ట్ టైమ్. వారితో కూడా మాట్లాడి నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. తప్పకుండా నేను మాట్లాడతానని తెలియజేసుకుంటున్నాను. అదే కాకుండా బుధవారం క్రిమేషన్ ఉంది. చాలామంది అక్కడికి వెళుతున్నారు. కాబట్టి ఈరోజు, రేపు, ఎల్లుండి హాలిడే ఇవ్వాలని కోరారు. మొత్తం జనరల్ పబ్లిక్ హాలిడే ఇస్తే బాగుంటుంది అన్నారు. బుధవారం ఆఫీసులకు జనరల్ పబ్లిక్ హాలిడేగా డిక్లేర్ చేసి దానికి బదులు సెకండ్ సాటర్‌డే వర్కింగ్ డే గా ఉంటుందని తెలియజేస్తున్నాను. మరొకసారి మిమ్ములను కోరేది మనం అందరమూ వారు చేసిన పనులను స్ఫూర్తిగా తీసుకుని వాటిని శాశ్వతంగా గుర్తు పెట్టుకుని ముందుకు పోదాము. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నాను. వారి కుటుంబ సభ్యులకు మామూలు జీవన విధానం గడపడానికి భగవంతుడు వారికి శక్తిని ఇవ్వాలని, మనో ధైర్యాన్ని ఇవ్వాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్:–

''గౌరవనీయ లోకసభ సభాపతి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గంటి మోహన చంద్రబాలయోగి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

గౌరవనీయ శ్రీ గంటి మోహన చంద్ర బాలయోగి గారు 1951 అక్టోబరు 1 వ తేదీన ఎదురులంక, ఐ. పోలవరం మండలం, తూర్పు గోదావరి జిల్లాలో జన్మించారు. వీరు ఎమ్.ఎ, బి.ఎల్ పూర్తి చేసి న్యాయవాద వృత్తి ప్రారంభించి జిల్లా మేజిస్ట్రేట్‌గా పని చేశారు. వారు 1982 వ సంవత్సరం రాజకీయాలలో ప్రవేశించి, 1987-91 లో తూర్పు గోదావరి జిల్లా ప్రజాపరిషత్తు అధ్యక్షులుగా పని చేశారు. మొట్టమొదటి సారిగా వీరు 1991 వ సంవత్సరంలో అమలాపురం నియోజక వర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

1996-98 లో శాసన సభకు జరిగిన ఉప ఎన్నికలో ముమ్మిడివరం నియోజకవర్గం నుంచి ఎన్నికై ఉన్నత విద్యా శాఖా మాత్యులుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1998 లో తిరిగి అమలాపురం నియోజక వర్గం నుండి లోక్‌సభకు ఎన్నికై మార్చి 24వ తేదీన అత్యున్నతమైన సభాపతి పదవినలంకరించారు. 1999 సంవత్సరంలో అక్టోబరు 22 వ తేదీన లోక్‌సభ సభాపతిగా తిరిగి ఎన్నికయ్యారు. లోక్ సభ సభాపతిగా 1999 లో ఎన్నికైన తరువాత ఎన్నో పార్టీలు ఉత్పన్నమైన తరుణంలో వారినందరిని ఒకే

తాటి మీద నడిపించి ఎన్నో సంస్కరణలు ప్రతిపాదించి అన్ని రాష్ట్ర శాసన సభలలో నైతిక విలవలను పాటించాలని అనేక స్థాయి సంఘాలను నియమించి సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.

ఇటీవల 2001 సం. నవంబరు 25 వ తేదీన మొట్టమొదటిసారిగ అన్ని రాష్ట్ర సభాపతులతో పాటు ముఖ్యమంత్రులను ప్రతిపక్ష నాయకులను, వివిధ పార్టీల సభా అధినేతలను, విప్స్ మొదలైన వారితో జాతీయ సమావేశము నిర్వహించి పార్లమెంటులోను, శాసన సభలలోను సభ్యులు పాటించవలసిన నిబంధనలు, ప్రమాణాలను ఒక నిర్దిష్ట రూపకల్పన చేయించి అన్ని శాసన సభలలోను పాటించవలసిందిగా తీర్మానం ఆమోదించారు.

మ.12.20

వీరు పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించి, ఇరాక్, మొరాకో, రష్యా, బెల్జియం, థాయిలాండ్, మారిషస్, న్యూయార్క్, ఫ్రాన్స్, నమీబియా, కెనడా, ఇండోనీషియా, జెనివా, టాంజానియా, జెకోస్లవేకియా, జోర్డాన్ వంటి అనేక వర్థమాన దేశాలను సందర్శించారు.

వీరు కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా బ్రాంచ్ ప్రెసిడెంట్‌గా న్యూజిల్యాండ్, ట్రినిడాడ్, టొబాగో, లండన్, ఆస్ట్రేలియా దేశాలలో సిపిఎ అధ్యక్షులుగా మరియు ఏషియా రీజియన్ ఛైర్మన్‌గా మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ రిప్రజెంటేటివ్‌గా బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు తదితర దేశాలను సందర్శించి పలు అంతర్జాతీయ సమావేశాలలో పాల్గొన్నారు.

భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను, కన్న కలలను వాస్తవ రూపంలోకి తేవడానికి జీవితాంతం అంకితభావంతో పాటుపడ్డారు.

నిన్నటిరోజున ఉదయం హెలికాప్టర్ దుర్ఘటనలో అకస్మాత్తుగా మృతి చెందుట చాలా విషాదకరం.

వీరి వయస్సు 50 సంవత్సరాలు. వీరి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మనందరం రెండు నిముషాలు మౌనం పాటిద్దాము.

( సభ్యులందరూ లేచి, రెండు నిముషాల పాటు మౌనం పాటించారు.)

Now, the House is adjourned to meet again at 8-30 AM on Thursday, 7th March, 2002.

( THE HOUSE THEN ADJOURNED AT 12-23 PM TO MEET AGAIN AT 8-30 AM ON THURSDAY, THE 07TH OF MARCH 2002.)

– – – –